సప్తగిరి రియల్ ఎస్టేట్

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
news9telengana@gmail.com www.news9-india.com

సప్తగిరి శ్రీనిలయ
చిట్ ఫండ్ ప్రైవేట్ లిమిటెడ్

సంపుటి : 19 | సంచిక : 8 | వెల : 4 | శుక్రవారం 20 డిసెంబర్ 2024 | www.news9-india.com | హైదరాబాద్ | విశాఖపట్నం | పేజీలు : 12

## పార్లమెంట్ వద్ద గందరగోళ
# వాతావరణం

- పరస్పర ఆందోళనలకు దిగిన కాంగ్రెస్, బిజెపి పక్షాలు
- తోపులాటలో ఇద్దరు బిజెపి ఎంపిలకు గాయాలు
- తమను కావాలనే అడ్డుకున్నారని రాహుల్ ఎదురుదాడి



**న్యూఢిల్లీ,డిసెంబర్19 :**పార్లమెంట్ ప్రాం గణంలో గురువారం గందరగోళ వాతావరణం నెలకొం ది. పరస్పర తోపులాటల్లో బిజెపి ఎంపిలు ఇద్దరికి గాయాలయ్యాయి. ఆయనను హుటాహుటిని ఆస్పత్రికి తరలించారు. రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌పై అమిత్ షా వ్యాఖ్యలకు నిరసనగా ప్రతిపక్ష ఎంపీలు ఆందోళన చేపట్టారు. అటు అంబేద్కర్‌ను కాంగ్రెస్ అవమానించి ందని ఆరోపిస్తూ అధికార పక్షం కూడా నిరసన చేప ట్టారు. ఇరువర్గాల ఆందోళనలతో పార్లమెంట్ ప్రాంగ ణంలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఇందులో భాజ పాకు చెందిన ఇద్దరు ఎంపీలు తీవ్రంగా గాయపడ్డారు. కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ తోయడం వల్లే వీరు గాయపడ్డారని భాజపా ఆరోపిస్తోంది. పార్లమెంట్‌లోని మకరద్వారం వద్ద ఉన్న గోడ ఎక్కి ప్రతిపక్ష ఇండియా కూటమి ఎంపీలు ప్లకార్డులు చూపిస్తూ ఆందోళన చేప ట్టారు. అదే సమయంలో అక్కడకు ఎన్డీయే కూటమి ఎంపీలు వచ్చారు. వీరిని లోపలికి వెళ్లకుండా విపక్ష నేతలు అడ్డుకున్నారని భాజపా ఆరోపించింది. ఈ క్రమ ంలోనే కొంత గందరగోళం చోటుచేసుకుని భాజపా ఎంపీలు ముకేశ్ రాజ్‌పుత్, ప్రతాప్ చంద్ర సారంగి కిందపడి గాయపడ్డారు. వీరిని హుటాహు టిన ఆసు పత్రికి తరలించారు.ప్రస్తుతం ఎంపీ ముకేశ్ రాజ్‌పు త్‌కు ఐసీయూలో చికిత్స అందించారు. మరో ఎంపీ ప్రతాప్ చంద్ర సారంగి తలకు గాయమైంది. వీరి ఆరో గ్య పరిస్థితిపై వైద్యులు స్పందించారు. 'ఇద్దరు ఎంపీల తలలకు దెబ్బలు తగిలాయి. సారంగి తలకు లోతైన గాయం కావడంతో తీవ్ర రక్తస్రావం జరిగింది. తలకు కుట్లు వేశాం. ముకేశ్ రాజ్‌పుత్ స్పృహ కోల్పోయిన స్థితిలో వచ్చారు. వైద్యం అందించాక ఆయన కోలుకుని స్పృహలోకి వచ్చారు' అని వైద్యులు వెల్లడించారు. వీరి ని పలువురు కేంద్రమంత్రులు, తెదేపా ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు తదితరులు ఆసుపత్రికి వెళ్లి పరా మర్శించారు. ప్రధాని మోదీ ఫోన్లో పరామర్శించారు. వారి ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు. ఆసు పత్రికి తీసుకెళ్లే సమయంలో ఎంపీ ప్రతాప్ సారంగి మీడియాతో మాట్లాడుతూ.. 'నేను మెట్ల వద్ద నిల్చొని ఉండగా.. రాహుల్ గాంధీ ఓ ఎంపీని నెట్టేశారు. ఆయన వచ్చి నాపై పడటంతో నేను కిందపడ్డాను' అని ఆరో పించారు. ఈ ఘటన నేపథ్యంలో రాహుల్ గాంధీపై పోలీసులకు ఫిర్యాదు చేయాలని భాజపా యోచిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ ఘటనపై కాంగ్రెస్ ఎంపీ, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ స్పందించారు. 'జరిగిందంతా మీ కెమెరాల్లో కనబడి ఉండొచ్చు. నేను పార్లమెంట్ లోపలికి వెళ్తుండగా భాజపా ఎంపీలు నన్ను అడ్డుకొనే ప్రయత్నం చేశారు. తోసేశారు. బెదిరించారు.

## ఆకుపచ్చ కండువాలతో అసెంబ్లీకి
# బీఆర్ఎస్ నేతలు



**హైదరాబాద్, డిసెంబర్ 19 :** నిన్న ఆటో డ్రైవర్లకు మద్దతుగా ఖాళీ చొక్కాలతో అసెంబ్లీకి వెళ్లిన బీఆర్ఎస్ నేతలు గురువారం బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఆకుపచ్చ కం డువాలతో అసెంబ్లీకి హాజరయ్యారు. రైతు సమస్యలపై మం డలి, శాసన సభలో చర్చించాలంటూ బీఆర్ఎస్ పార్టీ వాయి దా తీర్మానం ఇచ్చింది. రాష్ట్రంలో రైతులకు పంట పెట్టుబడి సహాయం అందక, రుణమాఫీ కాక, అన్ని పంటలకు బోనస్ రాక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అందువల్ల ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు రైతులకు ఈ యాసంగికి వానా కాలంతో కలిపి ఎకరాకు రూ.15 వేల చొప్పున పెట్టుబడి సహాయం అందించాలి. రూ.2 లక్షల వరకు రైతులందరికి రుణమాఫీ చేయాలని, అన్ని పంటలకు వెంటనే బోనస్ చెల్లిం చాలని కోరింది. ఈ నేపథ్యంలో రైతులకు మద్దతుగా శాసన మండలి సభ్యులు, ఎమ్మెల్యేలు ఆకుపచ్చ కండువాలతో సమా వేశాలకు హాజరయ్యారు. కాగా, బీఆర్ఎస్ నేతలు రోజుకో సమస్యతో శాసనసభకు వస్తున్నారు.

## కాంగ్రెస్ వల్ల క్వశ్చన్ అవర్ అర్థమే
# మారిపోయింది



మంత్రులే ప్రశ్నలు అడిగి ప్రశ్నోత్తరాల అర్థాన్ని మార్చుతున్నారు
కొత్త సంస్కృతిని తీసుకరావొద్దు : హరీశ్‌రావు

**హైదరాబాద్, డిసెంబర్ 19 :** కేబినెట్ నిర్ణయం అంటే సమిష్టి నిర్ణయమని, క్వశ్చన్ అవర్‌లో ఒక మంత్రి మరొక మంత్రిని ప్రశ్న అడగడం ఏంటని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు ప్రశ్నించారు. మంత్రులే ప్రశ్నలు అడిగితే ప్రశ్నోత్తరా లకు అర్థమే మారిపోతుందన్నారు. ప్రశ్నోత్తరాల్లో భాగంగా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి నల్లగొండ జిల్లాలోని నీటి సమస్యలను గురించి సంబంధిత మంత్రిని ప్రశ్నించారు. దీనిపట్ల హరీశ్‌రావు అభ్యంతరం వ్యక్తం చేశారు. ప్రశ్నోత్త రాల్లో మంత్రి కోమటిరెడ్డి మాట్లాడటం ఏంటని, ఒక మంత్రి మరో మంత్రిని ప్రశ్నించడం ఏంటన్నారు. కొత్త సంస్కృతిని సభలో తీసుకురావద్దని స్పీకర్‌ను కోరారు. గత కాంగ్రెస్ ప్రభుత్వంలో కోమటిరెడ్డి మంత్రిగా ఉన్నారని, వారి హయాంలోనే మూసీ మురికి కూపంగా మారిందన్నారు. అప్పుడు వారు సరిగ్గా చేసిఉంటే ఈ పరిస్థితి వచ్చేది కాదని చెప్పారు. అయితే ఏ హోదాలో అడుగుతున్నారని హరీశ్‌రా వును మంత్రి కోమటిరెడ్డి ప్రశ్నించారు.

## బిఆర్ఎస్ అప్పలకు
# వడ్డీలు కట్టలేక చస్తున్నాం

- తాము చేసిన అప్పల్లో వడ్డీలకే ఎక్కువ చెల్లింపులు
- ఆర్థికస్థితిపై స్వల్పకాలిక చర్చలో డిప్యూటి సిఎం భట్టి



**హైదరాబాద్,డిసెంబర్19 :** తెలంగాణ అసెంబ్లీలో అప్పులు, వాటి చెల్లింపులపై స్వల్పకాలిక చర్చ జరిగింది. ఈ చర్చలో భాగంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ..తాము అధికారంలోకి వచ్చినప్పుడు ఆర్థిక పరిస్థితిపై శ్వేత పత్రం విడుదల చేశామని తెలిపారు. మొత్తం అప్పు 6 లక్షల 71 వేల కోట్లు ఉంది.. చేసిన అప్పులు సరిగా చెప్పలేదు.. సభ ను తప్పుదోవ పట్టించారని ప్రతిపక్షం తప్పు పట్టిందని అన్నారు. అంతేగాకుండా తాము చేసిన అప్పులకన్నా, వడ్డీలు కట్టడానికే ఎక్కువ మొత్తం వెచ్చించాల్సి వస్తో ందని అన్నారు. ఏడాదిలో మీరు అప్పులు చేశారంటూ సభ్యులు ప్రశ్నించారు.. అప్పులపై హరీష్‌రావు అనేక ఆరోపణలు చేశారన్నారు. తాను చెప్పే వివరాలు తప్ప ని ఆర్బీఐ పేరుతో కొన్ని పత్రాలు చూపిస్తున్నారు.. ఉన్న వి లేనట్టు.. లేనివి ఉన్నట్లు చెప్పడం హరీష్ రావుకు వెన్నతో పెట్టిన విద్య అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క విమర్శించారు. బీఆర్ఎస్ నేతలు పెండింగ్ బిల్లులే రూ.40వేల 150 కోట్లు పెట్టారు.. అప్పులు, పెండింగ్ బిల్లులు కలిపితే రూ.7లక్షల 19వేల కోట్లు అని భట్టి విక్రమార్క తెలిపారు. తాము అధికారంలోకి వచ్చాక లక్ష కోట్లు అప్పు చేశామని.. తాము ఏం చేయలేదని ఆరోపిస్తున్నారని డిప్యూటీ సీఎం అన్నారు. ఏడాదిలో తాము చేసిన అప్పుల వివరాలను సభ దృష్టికి తీసుకొస్తున్నాం.. రూ.52 వేల 118 కోట్లు అప్పు చేశాం.. రూ. 26 వేల కోట్లు వడ్డీ చెల్లించామని తెలిపారు. రూ. 8855 కోట్లు అదనంగా ఆదాయం నుండి వచ్చింది కట్టామని డిప్యూటీ సీఎం తెలిపారు. దుబారా ఎవరు ఖర్చు చేయలేదు.. 1 లక్ష 18 వేల 364 కోట్లు అప్పులకు చెల్లించాం.. తెచ్చిన అప్పుల కంటే? కట్టిన చెల్లింపులే ఎక్కువ అని అన్నారు. రూ. 40 వేల కోట్లు పెండింగ్ బిల్లులు పెడితే.. రూ. 12 వేల కోట్ల బిల్లులు క్లియర్ చేశామని డిప్యూటీ సీఎం పేర్కొన్నారు. పదేళ్లు భోజనం సప్లై చేసే కాంట్రాక్టర్లకు కూడా బిల్లులు ఇవ్వలేదు.. దీంతో పిల్లలకి ముక్కిపోయిన బియ్యం సరఫరా చేస్తున్నారన్నారు. బిడ్డల భవిష్యత్తు రాష్ట్ర భవిష్యత్తు అని భావించే తాము.. మెస్ ఛార్జీలను పెంచామని, కాస్మొటిక్ చార్జీలు పెంచామని తెలిపారు. ఇది తమ కమిట్‌మెంట్ అని భట్టి విక్రమార్క అన్నారు. ఆర్బీఐ రిపోర్ట్ అంటూ హరీష్ చెప్తున్నారు.. 2024లో 3లక్షల 88 వేల కోట్లు హరీష్ పెట్టిన బడ్జెట్ వివరాలే ఆర్బీఐ పేరుతో చెప్తున్నారన్నారు. బడ్జెట్‌లో పెట్టిన అంశాలే ఆర్బీఐ చెప్తుంది.. ఆర్బీఐ కొత్తగా అడిట్ చేయదని డిప్యూటీ సీఎం తెలిపారు. రాష్ట్ర బ్జడెట్ వివరాలతోనే ఆర్బీఐ వివరాలు చెప్తుంది..

## మార్చి 21 నుంచి పదో తరగతి పరీక్షలు



**హైదరాబాద్,డిసెంబర్ 19 :** తెలంగాణ పదో తరగతి వార్షిక పరీక్షలకు సంబంధించి కీలక ప్రకటన వెలువడింది. 2025, మార్చి 21 నుంచి ఏప్రిల్ 4వ తేదీ వరకు పదో తరగతి పరీ క్షలను నిర్వహించనున్నట్లు ఎస్సెస్సీ బోర్డు ప్రకటించింది. పదో తరగతి పరీక్షలు ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు జరగనున్నాయి. ఇక ఫిజికల్ సైన్స్, బయోలాజికల్ సైన్స్ పరీక్షలను ఉదయం 9.30 గంటల నుంచి 11 గంటల వరకు నిర్వహించనున్నారు. పది పరీక్షల టైం టేబుల్ ఇదే..మార్చి 21(శుక్రవారం) ఫస్ట్ లాంగ్వేజ్
మార్చి 22(శనివారం) సెకండ్ లాంగ్వేజ్
మార్చి 24(సోమవారం) థర్డ్ లాంగ్వేజ్(ఇంగ్లీష్)
మార్చి 26(బుధవారం) గణితం
మార్చి 28(శుక్రవారం) సైన్స్(ఫిజికల్ సైన్స్)
మార్చి 29(శనివారం) సైన్స్(బయోలాజికల్ సైన్స్)
ఏప్రిల్ 2(బుధవారం) సోషల్ స్టడీస్
ఏప్రిల్ 3(గురువారం) ఓఎస్ఎస్సీ మెయిన్ లాంగ్వేజ్ పేపర్ -1
ఏప్రిల్ 4(శుక్రవారం) ఓఎస్ఎస్సీ మెయిన్ లాంగ్వేజ్ పేపర్ -2

## అమిత్ షా వ్యాఖ్యలపై దేశవ్యాప్త ఉద్యమం

**న్యూఢిల్లీ,డిసెంబర్19 :**భారత రాజ్యా ంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్‌ను కేంద్ర హోం మంత్రి అమిత్ షా అవమానించారని, అందు కు క్షమాపణ చెప్పి రాజీనామా చేయాలని కాంగ్రెస్ డిమాండ్ చేసింది. కేంద్ర హోంమ ంత్రి అమిత్ షా వ్యాఖ్యల్ని ఖండిస్తున్నట్లు కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే పునరుద్ఘాటించారు. ఈ వ్యవహారంపై దేశ వ్యాప్తంగా ఉద్యమం చేపడతామన్నారు. దిల్లీలో ని కాంగ్రెస్ ప్రధాన కార్యాలయంలో ఖర్గే, రాహుల్ సంయుక్తంగా మీడియా సమావేశం నిర్వహించారు.'అమిత్ షాను బర్తరఫ్ చేయా లని డిమాండ్ చేశాం. అది జరగదని మాకు తెలుసు. అందుకే నిరసనలు చేపట్టాం. అంబే ద్కర్‌పై అమిత్ షా వ్యాఖ్యల అంశం నుంచి ప్రజల దృష్టి మరల్చేందుకు భాజపా ఇతర అంశాలను లేవనెత్తుతోంది. భాజపా ఎంపీలు మమ్మల్ని పార్లమెంటులోకి రానీయకుండా అడ్డుకున్నారు. నన్ను నెట్టారు. నేను బ్యాలెన్స్ తప్పి కింద పడ్డాను' అని ఖర్గే అన్నారు.

# కెటిఆర్ మెడకు ఈ - కార్ రేసింగ్

- 55 కోట్ల అవినీతిపై ఎసిబి కేసు నమోదు
- ఎ1గా కెటిఆర్, ఎ2గా అర్వింద్ కుమార్ పేర్లు



**హైదరాబాద్,డిసెంబర్19 :** ఎట్టకేలకు కెటిఆర్ మెడకు ఈ కార్ రేసింగ్ అవినీతి ఉచ్చు బిగుసుకుం టోంది. దీనిపై అసెంబ్లీలో చర్చించాలని డిమాండ్ చేసిన కెటిఆర్‌పై కేసు నమోదు అయ్యింది. ఫార్ములా-ఈ కార్ రేసింగ్ వ్యవహారంలో మాజీ మంత్రి, భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్‌పై కేసు నమోదైంది. ఏ1గా కేటీఆర్, ఏ2గా ఐఏఎస్ అర్వింద్‌కుమార్, ఏ3గా హెచ్‌ఎండీఏ చీఫ్ ఇంజినీర్ బీఎల్ఎన్ రెడ్డిపై తెలంగాణ ఏసీబీ కేసు నమోదు చేసింది. ఫార్ములా-ఈ కార్ రేసు వ్యవహారంలో పురపాలక శాఖ మాజీ మంత్రి కేటీఆర్‌పై విచారణ జరిపేందుకు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అనుమతి ఇవ్వడంతో తదుపరి చర్యలకు ప్రభుత్వం ఉపక్రమించింది. అందులో భాగంగా ఈ వ్యవహారంపై విచారణ చేపట్టాల్సిందిగా అవినీతి నిరోధక శాఖ(అనిశా)కు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి(సీఎస్) శాంతికుమారి మంగళవారం లేఖ రాశారు. ఫార్ములా రేసు పూర్వాపరాలు, అనుమతి లేకుండానే హెచ్‌ఎండీఏ ఒప్పందం చేసుకోవడం, ఆర్‌బీఐ అనుమతి లేకుండా రూ.46 కోట్ల మేర విదేశీ కరెన్సీ చెల్లించడం వంటి వ్యవహారాలపై పురపాలకశాఖ ముఖ్యకార్యదర్శి ఫిర్యాదు మేరకు ఏసీబీ ఇప్పటికే కేసు నమో దు చేసిన విషయం తెలిసిందే. ఇందులో కేటీఆర్‌తోపాటు పురపాలకశాఖ అప్పటి ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అర్వింద్ కుమార్‌ను, చీఫ్ ఇంజినీర్‌ను బాధ్యులుగా పేర్కొన్నారు. అధికారులపై విచారణకు ప్రభుత్వం ఇంతకుముందే అనుమతి ఇచ్చింది. కేటీఆర్‌పై కేసు నమోదుకు గవర్నర్ నుంచి అను మతి కోరగా, సుమారు నెల రోజుల తర్వాత ఇటీవల అనుమ తి లభించింది. దీంతో ఏసీబీ విచారణ వేగవంతం చేసింది. ఫార్ములా-ఈ ఆపరేషన్స్, ఎస్ నెక్స్ట్ జెన్, పురపాలకశాఖల మధ్య 9, 10, 11, 12వ సీజన్ల కార్ రేస్‌లు నిర్వహించేలా ఒప్పందం కుదిరింది. 2023 ఫిబ్రవరి 10, 11 తేదీల్లో నె÷-లకెస్‌రోడ్డులో తొమ్మిదో సీజన్ రేసింగ్ నిర్వహించారు. 'అప్పటి మంత్రి కేటీఆర్ ఆమోదంతోనే ఒప్పందం కుదిరింది. శాఖాధిపతిగా ఎంవోయూ చేశా' అని ఒప్పందంపై ఐఏఎస్ అర్వింద్ కుమార్ సీఎస్‌కు సమాధానమిచ్చారు. ఈ రేసు నిర్వహించిన విదేశీ సంస్థకు హెచ్‌ఎండీఏ బోర్డు, ఆర్థిక శాఖ, ఆర్బీఐల అనుమతి తీసుకోకుండానే నేరుగా రూ.55 కోట్లు చెల్లించడం వివాదాస్పదంగా మారింది. ముఖ్యంగా రూ.46 కోట్ల వరకు డాలర్ల రూపంలో చెల్లించారనేది ప్రధాన అభియోగం. వీటన్నింటిపైనా అనిశా దర్యాప్తు చేయనుంది.

## కాంగ్రెస్ పార్టీవి ద్వంద్వ ప్రమాణాలు

- తెలంగాణ ప్రజల తరపున రాహుల్‌కు కేటీఆర్ లేఖ

**హైదరాబాద్,డిసెంబర్ 19 :** కాంగ్రెస్ పార్టీ ద్వంద్వ ప్రమాణాలు పాటిస్తోందని దీనిపై తెలంగాణ ప్రజలకు సమాధానం చెప్పాలని రాహుల్ గాంధీకి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ లేఖ రాశారు. లేఖలో ఏం చెప్పారంటే..." కాంగ్రెస్ ప్రదర్శిస్తున్న వైరుధ్య, ద్వంద్వ ప్రమాణాలకు సమాధానాలు కోరాలని తెలంగాణ ప్రజల తరపున నేను లేఖ రాస్తున్నారు. గౌతమ్ అదానీకి, ప్రధాని నరేంద్ర మోదీకి వ్యతిరేకంగా మీరు, మీ పార్టీ నేతలు దేశ వ్యాప్తంగా పోరాడుతున్నామని గొప్పలు చెప్పుకుంటున్నారు. తెలంగాణలో మీ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చర్యలు అందుకు పూర్తి భిన్నంగా ఉన్నట్టు కథనాలు వస్తున్నాయి. గౌతమ్ అదానీ, కేంద్రప్రభుత్వ అవినీతికి వ్యతిరేకంగా ఏఐసీసీ పిలుపు మేరకు డిసెంబర్ 18న తెలంగాణ పీసీసీ 'చలో రాజ్ భవన్' కార్యక్రమం చేపట్టింది.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# ఆన్‌లైన్ ద్వారా భక్తులకు టీటీడీ డైరీలు, క్యాలెండర్లు.. ఇలా బుక్ చేసుకోండి

**హైదరాబాద్ :** భక్తుల సౌకర్యార్థం టీటీడీ కీలక నిర్ణయం తీసుకుంది. 2025 సంవత్సరానికి సంబంధించిన క్యాలెండర్లు, డైరీలను ఆన్‌లైన్‌లో విక్రయిస్తోంది. ఎంపిక చేసిన ప్రాంతాలలో ఆఫ్‌లైన్‌లోనూ అందుబాటులో ఉండనున్నాయి. టీటీడీ వెబ్ సైట్ ద్వారా భక్తులు బుక్ చేసుకోవచ్చు.ఆన్‌లైన్ ద్వారా భక్తులకు టీటీడీ డైరీలు, క్యాలెండర్లుఆన్‌లైన్ ద్వారా భక్తులకు టీటీడీ డైరీలు, క్యాలెండర్లుతిరుమల తిరుపతి దేవస్థానం భక్తుల సౌకర్యం కోసం కీలక నిర్ణయం తీసుకుంది. 2025 సంవత్సరానికి సంబంధించి 12 పేజీలు, 6 పేజీలు, టేబుల్, టాప్, క్యాలెండర్‌లు, డైరీలు, చిన్న డైరీలను అందుబాటులోకి తీసుకొచ్చింది. శ్రీవేంకటేశ్వర స్వామి, శ్రీపద్మావతి అమ్మవారి పెద్ద సైజు, శ్రీవారి, శ్రీపద్మావతి అమ్మవారు ఇరువురు ఉన్న కేలండర్లను టీటీడీ అందుబాటులో ఉంచింది.ముఖ్యంగా ఎంపిక చేసిన ప్రాంతాలైన తిరుమల, తిరుపతి, తిరుచానూరులో ఉన్న టీటీడీ పబ్లికేషన్ స్టాల్స్‌తో పాటు.. హైదరాబాద్, చెన్నై, బెంగళూరు, విజయవాడ, విశాఖపట్నం, ఢిల్లీ, ముంబయి, వేలూరు, ఇతర ప్రధాన నగరాల్లోని కళ్యాణ మండపాల్లో 2025 సంవత్సరం క్యాలెండర్‌లు, డైరీలను భక్తులకు అందుబాటులో ఉంచింది.టీటీడీ వెబ్ సైట్ ద్వారా ఆన్ లైన్‌లో బుకింగ్ చేసుకున్న వారికి.. తపాలా శాఖ ద్వారా ఇంటికే పంపించే ఏర్పాట్లు చేసింది. టీటీడీ క్యాలెండర్‌లు, డైరీలు కావాల్సిన వారు వెబ్ సైట్ ద్వారా ఆన్ లైన్‌లో బుక్ చేసుకోవచ్చు. నిర్ణయించిన ధరలకే విటిని విక్రయి స్తున్నారు. ఈ సౌకర్యాన్ని భక్తులు వినియోగించుకోవాలని టీటీడీ అధికారులు విజ్ఞప్తి చేశారు.లక్కీడిప్‌లో టికెట్లు.. తిరుమల శ్రీవారి ఆర్జిత సేవా టికెట్లకు సంబంధించిన సుప్రభాతం, తోమల, అర్చన, అష్టదళ పాదపద్మారాధన సేవల 2025 మార్చి నెల కోటాను డిసెంబరు 18న ఉదయం 10 గంటలకు టీటీడీ ఆన్‌లైన్‌లో విడుదల చేసింది. ఆర్జిత సేవాటికెట్ల రిజిస్ట్రేషన్ కోసం 20వ తేదీ ఉదయం 10 గంటల వరకు భక్తులు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవచ్చు. ఈ టికెట్లు పొందిన వారు డిసెంబరు 20 నుంచి 22వ తేదీ మధ్యాహ్నం 12 గంటల లోపు సొమ్ము చెల్లిస్తే.. వారికి లక్కీడిప్‌లో టికెట్లు మంజూరవుతాయి.ఆర్జిత సేవా టికెట్లు..కల్యాణోత్సవం, ఊంజల్ సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవా టికెట్లను డిసెంబరు 21న ఉదయం 10 గంటలకు విడుదల చేస్తారు.వర్చువల్ సేవల కోటా..వర్చువల్ సేవలు, వాటి దర్శన స్లాట్లకు సంబంధించిన 2025 మార్చి నెల కోటాను డిసెంబరు 21న మధ్యాహ్నం 3 గంటలకు టీటీడీ ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది.అంగప్రదక్షిణం టోకెన్లు.. మార్చి నెలకు సంబంధించిన అంగప్రదక్షిణం టోకెన్ల కోటాను డిసెంబరు 23న ఉదయం 10 గంటలకు టీటీడీ ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది.శ్రీవాణి టికెట్ల..శ్రీవాణి ట్రస్టు టికెట్లకు సంబంధించిన మార్చి నెల ఆన్ లైన్ కోటాను చేయనుంది.

# కరీంనగర్ కాంగ్రెస్‌లో అసమ్మతి సెగలు, మంత్రి పొన్నం టార్గెట్‌గా అసెంబ్లీ ఇన్‌ఛార్జి విమర్శలు

**హైదరాబాద్ :** కరీంనగర్ కాంగ్రెస్‌లో విభేదాలు బయటపడ్డాయి. అసెంబ్లీ నియోజక వర్గ ఇన్‌ఛార్జి పురుమళ్ల శ్రీనివాస్ మంత్రి పొన్నం ప్రభాకర్ తీరుపై పరోక్షంగా విమర్శలు గుప్పించారు. పనిలో పనిగా పార్లమెంట్ ఇన్ చార్జి వెలిచాల రాజేందర్ రావుపై కూడా విమర్శలు చేశారు. డీసీసీ కార్యాలయంలో కార్యకర్తలతో రహస్యంగా సమావేశమై పార్టీ నాయకత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు, ఆరోపణలు చేయడం కాంగ్రెస్ లో కలకలం సృష్టిస్తుంది.అసెంబ్లీ ఎన్నికల ముంగిట బీఆర్ఎస్ ను వీడి కాంగ్రెస్ పార్టీలో చేరి చివరి నిముషంలో టికెట్టు దక్కించుకున్న పురుమల్ల శ్రీనివాస్ మూడో స్థానంలో నిలిచారు. ఆ తర్వాత జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో ప్రచారానికి కూడా దూరంగా ఉండిపోయారన్నది బహిరంగ సత్యం. అయితే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత క్రమంలో కాంగ్రెస్ పార్టీ రాజకీయాల్లో పురుమల్ల ప్రాధాన్యత రోజురోజుకు తగ్గిపోయిన సంగతి అనేక సందర్భాల్లో తేటతెల్లమైంది.రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖమంత్రి పొన్నం ప్రభాకర్ కు సన్నిహితంగా ఉంటూ వచ్చిన పురుమల్ల శ్రీనివాస్



తనకు తన నియోజకవర్గంలో, పార్టీలో గాని ఎటువంటి ప్రాధాన్యత దక్కడం లేదంటూ తీవ్ర అసంతృప్తితో రగిలిపోతున్నారు. సీనియర్ మంత్రి శ్రీధర్ బాబు నగరానికి వచ్చిన సందర్భంగా సమాచారం అందజేసేలా చూస్తున్నానని.. మంత్రి పొన్నం ప్రభాకర్ సహా ఇతర మంత్రులు, ముఖ్య నేతలెవరు వచ్చినా కూడా నియోజకవర్గ ఇన్ చార్జిగా తనకు మాటమాత్రంగా కూడా ఇవ్వడం లేదంటూ మదనపడుతూ వస్తున్నారు.పురుమల్ల శ్రీనివాస్ ను నమ్మి ఆయన వెంట కాంగ్రెస్ పార్టీలో చేరిన వారందరూ కూడా ఇప్పుడు ఆయనతో కలిసి నడిచేందుకు కూడా ఆసక్తి చూపకపోవడాన్ని పురుమల్ల జీర్ణించుకోలేక పోయారు. ఇటీవల జరిగిన ప్రజాపాలన సంబరాల సందర్భంగా కూడా పురుమల్ల శ్రీనివాస్ కు సమాచారం లేకపోవడంతో ఇన్ చార్జి, మాజీ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి సూచన మేరకు చివరి నిముషంలో నగర అధ్యక్షుడు, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి తానే చొరవ తీసుకొని సమావేశం నిర్వహించాల్సి వచ్చింది. దీంతో అసలు ఏం జరుగుతుందో. తెలియక తీవ్ర అసంతృప్తితో రగిలిపోతున్న పురుమల్ల ఎట్టకేలకు తన మనసులో మాట కార్యకర్తల ముందు పెట్టాలనే నిర్ణయంతో డీసీసీ కార్యాలయంలో లంచ్ మీటింగు ఏర్పాటు చేశారు.అన్యాయం.. అక్రమాలను ఇక సహించం.కాంగ్రెస్ పార్టీలో ఏం జరుగుతోంది అసలు.. ఉజ్వల పార్కు టెండర్ ఎవరికి దక్కింది... చేగుర్తి ఇసుక క్వారీ ఎవరికి దక్కింది... ఊటూరు ఇసుక క్వారీలో ఏం జరుగుతోంది.. మినరల్ ఫండ్ కింద మూడు కోట్ల రూపాయలను కేవలం ఒక చోటనే ఎందుకు పెట్టాల్సి వచ్చింది... ఇంకా చాలా ఉన్నాయి. బయటకు తీయాలంటే.... అంగబలం, అర్థబలం ఉందని విచ్చలవిడిగా వ్యవహరిస్తే చూస్తూ ఊరుకునేది లేదు... ఈ అన్యాయాలను.. అక్రమాలను ఇకపై సహించబోం... అంటూ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్ చార్జి పురుమల్ల శ్రీనివాస్ నిప్పులు చెరిగారు.అధికార పార్టీలో కీలక నేతగా ఉన్న పురుమల్ల శ్రీనివాస్ చేసిన వివాదాస్పద వ్యాఖ్యలు మంత్రి పొన్నం ప్రభాకర్ ను ఉద్దేశించినవేనని కార్యకర్తలు చెబుతున్నారు. నియోజకవర్గ ఇన్ చార్జిగా తనకు కనీస గౌరవం కూడా ఇవ్వడం లేదని.. ప్రొటోకాల్ కూడా పాటించడం లేదని, కార్యకర్తలకు కూడా పనులు జరగడం లేదని, తాము ఎక్కడకు పోవాలి.. ఎవరిని కలువాలన్నది కూడా అర్థం కాకుండా పోయిందంటూ పురుమల్ల వాపోయారు.ఎవరు వస్తారో తెలియదు.. ఎవరు పోతారో తెలియదని, నేతలు వచ్చినప్పుడు సమాచారం ఇస్తే పది మంది కార్యకర్తలు వచ్చి నాయకుల వెన్నంటి ఉంటేనే కదా పార్టీలో ఉత్సాహం కనబడేది, ఎవరికి వారే యమునా తీరేలా ఉంటే మరోసారి నగరంలో పార్టీ ఎలా బలపడుతుందని అంటున్నారు.. ఇక్కడ పార్టీని పట్టించుకోరని, పని చేస్తానంటే తనకు సహకరించరని కార్యకర్తలు దయనీయ స్థితిలో ఉన్నా ఎవరూ పట్టించుకోరని పురుమల్ల శ్రీనివాస్ తన ఆవేదన వెళ్ళగక్కారు.నామినేటెడ్ పదవులేవీ...?అన్నీ ఉన్నా అల్లుని నోట్లో శని అన్నట్టుగా కరీంనగర్ కార్యకర్తల పరిస్థితి ఉందని పురుమల్ల వాపోయారు. నామినేటెడ్ పదవులు ఎవరికి వస్తున్నాయో కూడా తెలియదన్నారు. ఏడాది క్రింద సుడా చైర్మన్ ఇచ్చారు.. గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఇచ్చారు.. డైరెక్టర్ పదవులను కూడా భర్తీ చేస్తే పది మందికి లాభం జరిగేది.. మార్కెట్ కమిటీ ఇప్పటికీ పెండింగ్ పెట్టారు.. అదీ కూడా నియమిస్తే మరో పది మందికి అవకాశం లభించేది కదా...గిద్దె పెరుమాళ్ళ గుడి, సాయి బాబా, బ్రహ్మంగారి గుడి, వెంకటేశ్వర దేవస్థానం సహా అనేక చోట్ల నామినేటెడ్ పదవులను భర్తీ చేస్తే ఈ రోజు నగరంలో కార్యకర్తలు ఎంతో ఉత్సాహంగా ఉండేవారంటూ పురుమల్ల గుర్తు చేశారు. తన పొరపాట్లు ఉంటే చెప్పాలని.. సరిదిద్దుకోవడానికి తాను సిద్ధంగా ఉన్నానంటూ సంకేతాలు ఇచ్చారు.ఒక్క చోటనే 3 కోట్లా...నగరానికి మంజూరైన 3 కోట్ల రూపాయలలో తలా పది లక్షలు కేటాయిస్తే కార్యకర్తలు సంతోషించే వారని.. అలా కాకుండా మల్కాపూర్ వద్ద కేవలం ఒక ప్రైవేటు నిర్మాణం అవసరాల కోసం 2.70 కోట్ల రూపాయలు కేటాయించడం ఎంత వరకు సమంజసమని పురుమల్ల సూటిగా ప్రశ్నించారు. బాలాజీ ఫంక్షన్ వద్ద పనులు పెట్టారని.. కార్యకర్తలకు సమాచారం ఇవ్వకుండా ఎవరికీ తెలియకుండా ఇలా చేయడం సమంజసం కాదని పురుమల్ల ఎత్తిచూపారు.ప్రొటోకాల్ ఎందుకు వర్తించదు...మంత్రి పొన్నం ప్రభాకర్ రెండుసార్లు పార్లమెంట్, రెండుసార్లు అసెంబ్లీకి చేశారని.. ఆ సమయంలో నియోజకవర్గ సమావేశాలకే మంత్రి పొన్నమే సభాధ్యక్షత వహించారని పురుమల్ల శ్రీనివాస్ గుర్తు చేశారు. మరి ఏడాదికాలంగా ఇక్కడ జరుగుతున్న సమావేశాల్లో తనకు ఎందుకు ఆ బాధ్యత అప్పగించడం లేదని ఆయన పార్టీ నాయకత్వాన్ని నిలదీశారు. పొన్నం ఇన్ చార్జిగా ఉన్న సమయంలో వేరే వాళ్ళు అధ్యక్షత వహించలేదు కదా అని ప్రశ్నించారు. ఇటీవల జరిగిన ప్రజాపాలన సంబరాల సమావేశంలోనూ తానే అధ్యక్షత వహించాల్సి ఉండేనని వాపోయారు.ఓడిపోలేదు.. ఓడించారు...కరీంనగర్ అసెంబ్లీ స్థానానికి తాను పోటీ చేస్తే పార్టీ నేతలెవరూ తనకు సహకరించలేదని పురుమల్ల సంచలన ఆరోపణలు చేశారు. గంగుల కమలాకర్ కోసం కేసీఆర్, కేటీఆర్.. బండి సంజయ్ కుమార్ గెలుపు కోసం మోడి ప్రచారం చేస్తే తనకు రేవంత్ రెడ్డి కాకుండా చత్తీస్ ఘడ్ ముఖ్యమంత్రిని పంపించారని పురుమల్ల వాపోయారు. ఆ సమయంలో ఆయన ప్రచారానికి రావల్సిన అవసరమే లేదని.. రేవంత్ రెడ్డి వస్తే పరిస్థితి వేరేగా ఉండేదని.. వేరే కారణాల వల్ల రాలేకపోయారన్నారు.పార్టీ కోసం పని చేసిన వారికే పదవులు ...పార్టీ కోసం దశాబ్దాలుగా శ్రమిస్తూ వస్తున్న వారిని గుర్తించి పదవులు కట్టబెట్టాలంటూ పురుమల్ల శ్రీనివాస్ సూచించారు.
డీసీసీ అధ్యక్ష పదవిని వెలిచాల రాజేందర్ రావుకు కాకుండా పార్టీ కోసం కష్టప దుతున్న వారిలో ఎవరో ఒకరికి ఆ పదవిని ఇవ్వాలంటూ పురు మల్ల సూచించారని తెలుస్తోంది. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో కూడా కొత్తగా వచ్చిన వారికి కాకుండా పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తలను గుర్తించి టికెట్లు ఇచ్చి అందరం కలిసి గెలిపించుకుందామంటూ కొత్త ట్విస్టు సంధించారు. పార్టీలో ఇటీవల చేరిన చేశారు.

# కొడంగల్‌లో మెడికల్ కాలేజీ.. వచ్చే ఏడాది నుంచి అడ్మిషన్లు ప్రారంభం

**హైదరాబాద్ :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రాతినిథ్యం వహిస్తున్న కొడంగల్‌లో మెడికల్ కాలేజీ ఏర్పాటు చేస్తున్నామని.. ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ వెల్లడించారు. వచ్చే అకడమిక్ ఇయర్ నుంచి కొడంగల్ కాలేజీలో అడ్మిషన్లు ప్రారంభిస్తామని చెప్పారు. మెడికల్ కాలేజీకి అనుబంధంగా నర్సింగ్, పారామె డికల్ కాలేజీలు కూడా ప్రారంభిస్తున్నామని వివరించారు. ఆరో గ్య రంగానికి సంబంధించి శాసన మండలిలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానమిచ్చారు.ఈ ఏడాది 8 కొత్త మెడికల్ కాలేజీలను ప్రారంభించామని మంత్రి దామోదర గుర్తు చేశారు. ఒక్కో కాలేజీలో 50 సీట్లు అందుబాటులోకి వచ్చాయన్నారు. అన్ని కాలేజీల్లో ఎన్ఎంసీ నిబంధనలకు అను గుణంగా ఫాకల్టీని నియమించామని స్పష్టం చేశారు. కొత్తగా ఏర్పాటు చేసే మెడికల్ కాలేజీతో తెలంగాణలో ప్రభుత్వ వైద్య కళాశాలల సంఖ్య 35కు చేరుకోనుంది. కొడంగల్ ప్రభుత్వ వైద్య కళాశాలలో 50 ఎంబీబీఎస్ సీట్లతో పాటు 60 బీఎస్సీ నర్సింగ్, 50 ఫిజియోథెరపీ, 30 పారామెడికల్ సీట్లు అందుబాటులోకి రానున్నాయి.మెడికల్ కాలేజీ , నర్సింగ్ కాలేజీ, ఫిజియోథెరపీ కళాశాలలతో పాటు 220 పడకల టీచింగ్ హాస్పటల్ నిర్మాణం కోసం రూ.224.50 కోట్లు మంజూరు చేస్తూ.. రాష్ట్ర వైద్య,



ఆరోగ్యశాఖ కార్యదర్శి ఇటీవల ఉత్తర్వులు జారీ చేశారు. వైద్య కళాశాల భవనాలను రూ.124.5 కోట్లతో నిర్మిస్తారు. నర్సింగ్ కాలేజీ భవనాలను రూ.46 కోట్లతో, ఫిజియోథెరపీ కళాశాల భవనాలను రూ.27 కోట్లతో ఆర్ అండ్ బి శాఖ ఆధ్వర్యంలో నిర్మించనున్నారు. కొడంగల్ నియో జకవర్గంలో 220 పడకల ఆసుపత్రిని రూ.27 కోట్లతో టీఎ స్ఎం ఎస్ఐడీసీ నిర్మిస్తుంది.విద్యార్థుల కోసం పూర్తిస్థాయిలో హాస్టళ్లను కూడా నిర్మిస్తారు. కొత్త కళాశాలల ఏర్పాటుకు అవస రమైన చర్యలు తీసుకోవాలని డీఎంఈ, ఇతర విభాగా ధిపతులను వైద్య, ఆరోగ్యశాఖ ఆదేశించింది. ప్రతి ప్రభుత్వ వైద్య కళాశాలకు అనుబంధంగా నర్సింగ్, ఫిజియోథెరపీ, పారామెడికల్ కాలేజీలు ఏర్పాటు చేయాలని సర్కారు నిర్ణయించిన.. నేపథ్యంలో కొడంగల్‌లో నాలుగు కళాశాలలు ఏర్పాటు కానున్నాయి.వైద్య సౌకర్యాలు..రాష్ట్రంలోని అన్ని హాస్పిటల్స్‌లో కలిపి 2500 కు పైగా డయాగ్నస్టిక్స్ యంత్రాలు ఉన్నాయని.. ఈ యంత్రాల మెయింటనన్స్, రిపేర్లకు స్పెషల్ సెల్స్ ఏర్పాటు చేశామని మంత్రి దామెదర రాజనర్సింహ వెల్లడించారు. అవసరాన్ని బట్టి అవసరమైన చోట ఎంఆర్ఐ స్కానింగ్ సర్వీసులు అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. యంత్రాలు నడిపేందుకు అవసరమైన హెచ్ఆర్‌ను రిక్రూట్ చేస్తామన్నారు.కేన్సర్ స్క్రీనింగ్ కోసం మొబైల్ స్క్రీనింగ్ సర్వీసులు అందుబాటులోకి తీసుకొస్తామని మంత్రి వెల్లడించారు. రీజనల్ కేన్సర్ సెంటర్లను ఏర్పాటు చేయబోతున్నామని చెప్పారు. ప్రభుత్వ హాస్పిటళ్లకు ప్రజలే యజమానులని వ్యాఖ్యానించారు. హైదరాబాద్‌తో పాటు, జిల్లాల్లోనూ సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందించడానికి ప్రయత్నిస్తున్నట్టు చెప్పారు. ఆ ప్రయత్నంలో భాగంగానే హైదరాబాద్‌లో సుదీర్ఘ కాలం గా పనిచేస్తున్న కొంతమంది సీనియర్ డాక్టర్లను జిల్లాలకు ట్రాన్స్‌ఫర్ చేశామన్నారు.

## ఫెడ్ చైర్ నర్మగర్భ వ్యాఖ్యలు.. నష్టాలతో ముగిసిన సూచీలు.. బ్యాంక్, ఐటీ షేర్ల పతనం..!

**హైదరాబాద్ :** యూఎస్ ఫెడ్ రిజర్వ్ చైర్మన్ పావెల్ జెరోమ్ నర్మగర్భ వ్యాఖ్యల ఫలితంగా అంతర్జాతీయ, జాతీయ స్టాక్ మార్కెట్లు గురువారం నష్టాలతో ముగిశాయి. కేవలం రెండు సార్లు మాత్రమే వడ్డీరేట్ల కోత ఉంటుందని ఫెడ్ రిజర్వ్ పేర్కొన్నది. దీంతో బీఎస్ఈ ఇండెక్స్ సెన్సెక్స్, ఎన్ఎస్ఈ సూచీ నిఫ్టీల్లో షార్ప్ కరెక్షన్ చోటు చేసుకుంది. ఫలితంగా రెండు సూచీలు ఒక శాతానికి పైగా నష్టపోయాయి. యూఎస్ ఫెడ్ రిజర్వ్ కీలక వడ్డీరేట్లు 25 బేసిక్ పాయింట్లు తగ్గించినా, భవిష్యత్‌లో ఏమైనా జరుగొచ్చునన్న సంకేతాల మధ్య ఇన్వెస్టర్లు అమ్మకాలకు దిగారు. ఫలితంగా బీఎస్ఆ-30 ఇండెక్స్ సెన్సెక్స్ ట్రేడింగ్ ముగిసే సమయానికి 965.15 (1.20 శాతం) పాయింట్లు కోల్పోయి, 79,218.07పాయింట్ల వద్ద నిలిచింది. అంతర్గత ట్రేడింగలో 79,516.70 పాయింట్ల నుంచి 79,21 8.05 పాయింట్ల కనిష్ట స్థాయి మధ్య తచ్చా డింది.మరోవైపు, ఎస్ఎస్ఈ సూచీ నిఫ్టీ-50.. 247.15 పాయింట్లు నష్టంతో 23,951.70 పాయింట్ల వద్ద ముగిసింది. ఇంట్రాడే ట్రేడింగ్ లో 24,004.90 పా యింట్ల నుంచి 23,870 .30 పాయింట్ల మధ్య తచ్చాడింది. ఎన్ఎ స్ఈలో 36 స్టాక్స్ నష్టాలతో ముగిశాయి.



బజాజ్ ఫైనాన్స్, బజాజ్ ఫిన్ సర్వ్, ఏషియన్ పెయింట్స్, జేఎస్ డబ్ల్యూ స్టీల్, గ్రాసిమ్ తదితర స్టాక్స్ 2.33 శాతం వరకూ నష్టపోయాయి. మరోవైపు డాక్టర్ రెడ్డీస్, సిప్లా, బీపీసీఎల్, సన్ ఫార్మా, అపోలో హాస్పిటల్ తదితర 14 స్టాక్స్ 4.04 శాతం వరకూ లబ్ధి పొందాయి. నిఫ్టీ మిడ్ క్యాప్-100 0.28, నిఫ్టీ స్మాల్ క్యాప్-100 0.51 శాతం నష్టాలతో ముగిశాయి. నిఫ్టీ ఫార్మా, హెల్త్ కేర్ లాభాలతో స్థిర పడ్డాయి. మరోవైపు బ్యాంక్ స్టాక్స్, ఐటీ, ఫైనాన్షియల్ సర్వీసెస్, కన్జూమర్ డ్యూరబుల్స్, మెటల్ తదితర ఇండెక్సులు ఒక శాతం చొప్పున నష్టపోయాయి.సెన్సెక్స్-30లో సన్ ఫార్మా, హిందూస్థాన్ యూనీ లివర్, పవర్ గ్రిడ్ కార్పొరేషన్ లాభ పడ్డాయి. మరోవైపు బజా జ్ ఫిన్ సర్వ్, జేఎస్‌డబ్ల్యూ స్టీల్, ఏషియన్ పెయింట్స్, బజాజ్ ఫైనాన్స్, ఐసీఐసీఐ బ్యాంకు షేర్లు పతనం అయ్యాయి. అంతర్జాతీయ మార్కెట్లో ఔన్స్ బంగారం 2635 డాలర్లు పలికితే, బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 73 డాలర్ల వద్ద ట్రేడవుతున్నది. ఇక ఫారెక్స్ మార్కెట్లో అమెరికా డాలర్ పై రూపాయి మారకం విలువ జీవిత కాల కనిష్టం స్థిర పడింది.

## అయ్యప్ప భక్తులతో వెళ్తున్న బస్సు ఢీకొని.. కొత్త జంట మృతి



**పాతానమిట్టె:** కొత్తగా పెళ్లి అయిన దంపతులు కేరళలో జరిగిన కారు, బస్సు ప్రమాదంలో మృతిచెందారు. మురింజకల్‌లో ఆ ప్రమాదం జరిగింది. నవంబర్ 30వ తేదీన ఆ జంట పెళ్లి చేసుకున్నది. పెళ్లి అయిన 20 రోజుల్లోనే ఆ జంట ప్రాణాలు విడిచింది. వివరాల్లోకి వెళ్తే.. అను, నిఖిల్ .. రాష్ట్ర పునలూరు హైవేపై జరిగిన ప్రమాదంలో మృతిచెందారు. హానీ మూన్ కోసం మలేషియాకు వెళ్లిన ఆ జంట .. తిరిగి ఇంటికి వస్తుండగా ప్రమాదం జరిగింది. ఆ జంటకు చెందిన పేరెంట్స్ కూడా ఆ ప్రమాదంలో మృతిచెందారు.
బీజూ అనే వ్యక్తి కారు నడుపుతుండగా ప్రమాదం జరిగింది. ఏపీ నుంచి వచ్చిన అయ్యప్ప యాత్రికుల బస్సు ఢీకొనడంతో ఈ ఘటన చోటుచేసుకున్నది. పూనకావు చర్చి సమీపంలో ఉన్న శ్మశానవాటికలో ఇవాళ ఆ నలుగుర్ని ఖననం చేశారు. ఆ కొత్త జంట నవంబర్ 30న పెళ్లి చేసుకోవడానికి ముందు 8 ఏళ్ల పాటు రిలేషన్‌లో ఉన్నది. మలేషియాలో హానీమూన్ ట్రిప్ పూర్తి చేసుకున్న ఆ జంట.. బంధువుల్ని కలిసేందుకు వెళ్లి ప్రమాదానికి గురయ్యారు. ఇంటికి ఏడు కిలోమీటర్ల దూరంలో ప్రమాదం జరిగింది.

## రాగిజావ పడి విద్యార్థికి తీవ్ర గాయాలయిన ఘటనలో పాఠశాల ప్రిన్సిపాల్ సస్పెన్షన్

**యాదాద్రి భువనగిరి :** రాగిజావ పడి విద్యార్థికి తీవ్ర గాయాలయిన ఘటనలో పాఠశాల ప్రిన్సిపాల్ వెంకటేశ్‌ను యాదాద్రి, భువనగిరి జిల్లా కలెక్టర్ గురువారం సస్పెన్షన్ చేశారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించినందుకు అతడిపై చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ హనుమంతరావు ఉత్తర్వులు జారీ చేశారు.



జిల్లాలోని సంస్థనారాయణపూర్ సర్వేల్ గురుకుల పాఠశాలలో 8 వ తరగతి చదువుతున్న నల్లగొండ జిల్లా గట్టుప్పల్ గ్రామానికి చెందిన శివరాత్రి సామెల్ బుధవారం రోజు ప్రిన్సిపాల్ ఆదేశాల మేరకు తొటి విద్యార్థులకు సర్వ్ చేస్తుండగా రాగి జావ జారీపడి కాళ్ల మీద పడి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటనలో మరో విద్యార్థి మదన్, వంట మనిషి బోయ ఇందిరకు గాయాలయ్యాయి.సర్వేల్ గురుకులంలో 650 మంది చదువుతుండగా కేవలం ఆరుగురు వంట మనుషులు మాత్రమే ఉన్నారు. ఇంతమందికి సర్వ్ చేయడం ఇబ్బందిగా మారడంతో ప్రిన్సిపాల్ ప్రతి రోజూ విద్యార్థులతోనే పనిచేయిస్తున్నారు. విద్యార్థికి గాయాలైన విషయం తెలియడం తో మిగిలిన విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళనతో పాఠశాలకు చేరుకున్నారు.మెనూలో లేని రాగి జావను వడ్డించడం చూస్తే గురుకుల పాఠశాలలో రోజూ మెనూ పాటించడం లేదని తెలుస్తున్నది. ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు నిర్లక్షంగా వ్యవహరిస్తున్నారని, చదువులు కూడా సరిగ్గా చెప్ప డం లేదని, రోజూ ఎనిమిదో తరగతి విద్యార్థులతో డైనింగ్ హాల్‌లో పనులు చేయిస్తున్నారని పలువురు విద్యార్థులు ఆరోపించారు.

## సహజీవనం తప్పు.. సమాజానికి వ్యతిరేకం: కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ

**న్యూఢిల్లీ:** సహజీవనం తప్పుడు విధానమని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ అన్నారు. ఇది సమాజ సిద్ధాంతాలకు వ్యతిరేకమన్నారు. స్వలింగ సంపర్కుల వివాహాలతో.. సామాజిక వ్యవస్థ దెబ్బతింటుందని ఆయన ఆరోపించారు. యూట్యూబ్ పోడ్‌కాస్ట్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన ఈ అభిప్రాయాలు వ్యక్తం చేశారు. బ్రిటన్‌లో అతి పెద్ద సమస్య సహజీవనమే అని, పెళ్లిని వ్యతిరేకించడం పెద్ద సమస్యగా మారినట్లు ఇటీవల బ్రిటీష్ పార్లమెంట్ వెళ్లినప్పుడు అక్కడ తమకు తెలిసిందన్నారు. ఒకవేళ మీరు పెళ్లి చేసుకోకపోతే, అప్పుడు మీరెలా పిల్లల్ని కంటారని



గడ్కరీ అడిగారు. ఒకవేళ పిల్లలు పుడితే, వాళ్ల భవిష్యత్తు ఏంటి ఆయన ప్రశ్నించారు. సమాజ వ్యవస్థకు వ్యతిరేకంగా వెళ్తే, అది ప్రజలపై ఎటువంటి ప్రభావం చూపుతుందని ప్రశ్నించినట్లు తెలిపారు.సమాజం తనంతటే తాను నిర్ణయాలు తీసుకుంటుందని, కానీ దేశంలో లింగ నిష్పత్తి సమంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఒకవేళ 1500 మంది మహిళలు, 1000 మంది పురుషులు ఉంటే, అప్పుడు ఇద్దరు భార్యలకు పురుషుల అర్హులని ఆయన అన్నారు. ఆదర్శ భారత దేశంలో విడాకుల్ని బ్యాన్ చేయాలన్న దాన్ని ఆయన ఖండించారు.

## తెలంగాణ జానపద కళాకారుడు పస్తం మొగిలయ్యమృతి పట్ల ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి తీవ్ర సంతాపం



**వరంగల్ :** తెలంగాణ జానపద కళాకారుడు పస్తం మొగిలయ్య గారి మృతి పట్ల ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి గారు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. బేడ బుడగ జంగాల జానపద కళారూపం 'శారద కథల'కు బహుళ ప్రాచుర్యం కల్పించి, ఆ కళకే గొప్ప బలగంగా నిలిచిన మొగిలయ్య గారి మరణం బడుగుల సంగీత సాహిత్య రంగానికి తీరని లోటు అని ముఖ్యమంత్రి గారు పేర్కొన్నారు.
వరంగల్ జిల్లా దుగ్గొండి మండల కేంద్రానికి చెందిన పస్తం మొగిలయ్య గారు శారద తంబుర మీటుతూ, పక్కనే బుర్ర (డక్కీ) వాయిస్తూ వారి సతీమణి కొమురమ్మ గారు పలు చోట్ల ఇచ్చిన అనేక ప్రదర్శనలు వెలకట్టలేనివని, తెలంగాణ ఆత్మను ఒడిసిపట్టిన "బలగం" సినిమా చివర్లో వచ్చే మొగిలయ్య గారి పాట ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయిందని గుర్తుచేశారు. ఈ బాధాకర సమయంలో పస్తం మొగిలయ్య గారి సతీమణి కొమురమ్మ గారితో పాటు వారి కుటుంబ సభ్యులకు ముఖ్యమంత్రి గారు ప్రగాఢ సానుభూతి తెలిపారు

## ఇందిరమ్మ ఇండ్ల సర్వే ను పారదర్శకం గా నిర్వహించండి బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే



**వరంగల్** :ఇందిరమ్మ ఇండ్ల సర్వే ను పారదర్శకం గా నిర్వహించాలని బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే అన్నారు.నగర పరిధి 17 వ డివిజన్ ఆదర్శ కాలనీ లో నిర్వహిస్తున్న ఇందిరమ్మ సర్వే తీరు ను కమిషనర్ క్షేత్ర స్థాయి లో పరిశీలించి సమర్థవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భం గా కమిషనర్ మాట్లాడుతూ భూమి ఉండి గృహ నిర్మాణం కోసం సమగ్ర సర్వే ద్వారా దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులను ఎంపిక చేసే ప్రక్రియలో భాగంగా సర్వే నిర్వహిస్తున్న తరుణం లో వాస్తవ సమాచారం నమోదు చేయాలని అర్హులైన లబ్ధిదారులు గృహ నిర్మాణానికి అవసరమైన స్థలాల తో పాటు రేషన్ కార్డు, ఆధార్ కార్డును పరిశీలించాలని రేషన్ కార్డు లో తప్పనిసరిగా లబ్ధిదారుల పేరును ఉండేలా చూడాలని కమిషనర్ అన్నారు.ఈ కార్యక్రమం లో డిప్యూటీ కమిషనర్ కృష్ణా రెడ్డి ఆర్ ఓ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఆకతాయిలను రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్న ఇన్స్పెక్టర్ మరియు షీ టీం బృందం



**హనుమకొండ** లోనీ పబ్లిక్ గార్డెన్ ఏరియాలో మహిళల పట్ల ఆకతాయిల ఇబ్బందులు పేడుతున్నారు అనే విషయాన్ని తెలుసుకున్న షీ టీం బృందం నేటి సాయంత్రం సమయంలో రెక్కీ నిర్వహించి 20 మంది ఆకతాయిలను పట్టుకొని తమదైన శైలిలో కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది ఇదే విషయంపై రెక్కీ నిర్వహించి ఆకతాయిలకు పట్టుకొని కౌన్సిలింగ్ ఇచ్చిన షీ టీం ఇన్స్పెక్టర్ సుజాత మాట్లాడుతూ మహిళలకు రక్షణ కొరకు షీ టీం బృందం పనిచేస్తుందని ఎలాంటి సమయాల్లో అయినా మహిళలపై అసభ్యకరంగా ప్రవర్తించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎవరైనా వాట్సాప్, ఇంస్టాగ్రామ్, ఫేసుబుక్, సామజిక మధ్యమాలలో గాని ఎలాంటి పరంగా అయినా మహిళలపై అలా చేసిన ప్రతి ఒక్కరిపై చర్యలు తీసుకొని మహిళకు నాయ్యం జరిగెలాగా చూస్తూ మరియు మహిళలపై ఏ లాంటి సంఘటనలు జరిగిన షీ టీమ్ ని సంప్రదించాలని కోరారు ఏమైనా సమాచారం ఇవ్వాలనుకుంటే ఈ క్రింది నెంబర్లకు ఫోన్ చేయగలరు 8712685257 8712685142 8712685270.ఈ కార్యక్రమంలో ఎస్ ఐ కంచి విద్యాసాగర్ హెడ్ కానిస్టేబుల్ సూర్యనారాయణ, భాస్కర్ ,యాదగిరి, కానిస్టేబుల్స్ వంశీకృష్ణ, రాంరెడ్డి, మహిళా కానిస్టేబుల్ పూర్ణ , సువార్త తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ మాజీ ఎమ్మెల్సీ కొండ మురళీ మీడియా సమావేశం



**హనుమకొండ** నన్ను తమ్మునిగా భావించి వచ్చినందుకు మీడియా వారికి ధన్యవాదాలు.ఒక బి సి నాయకునిగా ఇంతవరకు వచ్చాను అంటే అది ప్రజల పుణ్యమేగత 40 సంవత్సరాలుగా రాజకీయాల్లో ఉన్నా ఏనాడూ కబ్జా ధారునిగా నాకు పెరులేదు.ఓం నమః శివాయ తన షాపింగ్ మాల్ నిర్మాణం కోసం హైద్రాబాద్ లో కలిశారు.నమశ్శివాయ ను దగ్గరికి తీయడంలో నా స్వార్థం ఉంది, ఎందుకంటే నమశ్శివాయ కి కేటీఆర్, కేసీఆర్, కవిత దూరం అవుతారు కాబట్టి.నేను ఎప్పుడూ కార్మికుల పక్షాననే ఉంటా అజంజహి గ్రౌండ్ లోని కార్మిక భవనం స్థలం %ఖఖణా% పరిధిలో లేదు.అజంజహి గ్రౌండ్ లోనీ స్థలాన్ని కొండ మురళీ కబ్జా చేశాడు అని కొందరు అబద్ధపు ప్రచారం చేస్తున్నారు.కార్మిక భవనం స్థలం విషయంలో నా ప్రమేయం ఉండదు.అజంజాహి కార్మికుల ఆశయం మేరకు అదే స్థలంలో కార్మిక కమిటీ హాల్ నిర్మాణం కోసం కృషి చేస్తా.పేదలను ఎదుకోవడమే తప్పు, కబ్జాలకు పాల్పడడం కొండ మురళీ చరిత్రలో లేదు.ఆజంజాహి భూములు జోలికి వెళ్లిన వాళ్ళు అందరు నష్టపోయారు.ఆజంజాహి భూలన్ని పేద కార్మికులకే చెందాలి.

## అజంజహి మిల్ స్థలంపై బిజెపి నాయకులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు విలేకర్ల సమావేశం..



**వరంగల్ జిల్లా..**అజంజహి మిల్ స్థలంపై స్వచ్ఛందంగా కార్మికుల తరుపున మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి మాట్లాడినందుకు కృతజ్ఞతలు..వెంటనే కార్మికుల భవన్ కార్యాలయం ఏర్పాటు చేయాలి వరంగల్లో కార్మికులకు అందరికీ చెందె విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు..దీనికి స్పందించిన ప్రతి ఒక్కరికీ కృజ్ఞతలు..3, 4 రోజులలో కార్మికుల భవనానికి నిధులు కేటాయించాలి..సిటీ నడి ఒడ్డున ఇలా జరగడం సరికాదు..మళ్ళీ ఇలాంటివి జరగకుండా చర్యలు తీసుకోని, విరిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు..ప్రభుత్వం లో ఉన్న అధికారులు 70సంవత్సరాల చరిత్ర గల భూమికి ఎలా అనుమతులు ఇచ్చారు..రాజిరెడ్డి కి కొడుకులు లేరు..దీనికి సహకరించిన ప్రతి ఒక్కరిపై చర్యలు తీసుకోవాలి..మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్, మాజీ మేయర్ రాజేశ్వర్ రావు, వన్నల వెంకటరమణ, తదితరులు పాళ్న్నారు..

# విన్నపాలపై ప్రభుత్వానికి పూర్తిస్థాయి నివేదిక అందిస్తాం

### ఎస్సీ ఏకసభ్య కమిషన్ డాక్టర్ జస్టిస్ షమీమ్ అక్తర్
### షెడ్యూల్డ్ కులాల్లో ఉప వర్గీకరణ పై వివరణాత్మక ఆధ్యయనం కోసం హనుమకొండ బహిరంగ విచారణ






**హనుమకొండ డిసెంబర్ 19 :(న్యూస్ 9 )** షెడ్యూల్డ్ కుల సంఘాల నుంచి 135 దరఖాస్తుల స్వీకరణఎస్సీ కులాల ఉప వర్గీకరణ కోసం నిర్వహించిన బహిరంగ విచారణలో తమ దృష్టికి వచ్చిన అభ్యర్థనలు, విన్నపాలపై పూర్తిస్థాయి నివేదిక తయారు చేసి ప్రభుత్వానికి అందజేస్తామని ఎస్సీ ఏకసభ్య కమిషన్ డాక్టర్ జస్టిస్ షమీమ్ అక్తర్ వెల్లడించారు. ఈ నేపథ్యంలో వివిధ ఎస్సీ కులాల నుంచి వినతి పత్రాలు స్వీకరిస్తున్నామని తెలిపారు.
హనుమకొండ కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్లో తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల విచారణ కమిషన్ ఆధ్వర్యంలో గురువారం షెడ్యూల్డ్ కులాల్లో ఉప వర్గీకరణ పై వివరణాత్మక ఆధ్యయనం కోసం వరంగల్ ఉమ్మడి జిల్లా పరిధిలో బహిరంగ విచారణ నిర్వహించారు. వర్గీకరణపై ఉమ్మడి జిల్లా పరిధిలోని వివిధ ఎస్సీ కుల సంఘాలు ఇచ్చిన దరఖాస్తులను ఏకసభ్య కమిషన్ డాక్టర్ జస్టిస్ షమీమ్ అక్తర్ స్వీకరించారు.ఈ సందర్భంగా ఏక సభ్య కమిషన్ డాక్టర్ జస్టిస్ షమీమ్ అక్తర్ మాట్లాడుతూ షెడ్యూల్డ్ వివిధ ఎస్సీ కుల సంఘాల నుంచి 135 వినతులు, అభ్యర్థనలు అందాయని తెలిపారు. ఎస్సీ వర్గీకరణకు సంబంధించిన న్యాయ పరమైన అంశాలు, ఉద్యోగ, సామాజిక పరిస్థితులు, చరిత్రాత్మక వ్యవహారాలను అధ్యయనం చేసేందుకు ప్రభుత్వం కమిషన్ ను ఏర్పాటు చేసిందన్నారు. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల కుల సంఘాల అభ్యర్థనలు , వినతులు సేకరించి ప్రభుత్వానికి పూర్తి స్థాయి నివేదిక అందిస్తామని పేర్కొన్నారు. బహిరంగ విచారణ జరగకంటే ముందు హనుమకొండ ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద దేవి ఏకసభ్యకమిషన్ డాక్టర్ జస్టిస్ షమీమ్ అక్తర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పూల మొక్కను అందజేశారు. పలు అంశాలను చర్చించారు. అనంతరం సోషల్ వెల్ఫేర్ శాఖ ఆధ్వర్యంలో డాక్టర్ జస్టిస్ షమీమ్ అక్తర్ ను ఘనంగా సన్మానించారు. వరంగల్ ఉమ్మడి జిల్లా పరిధిలోని హనుమకొండ, మహబూబాబాద్, ములుగు, భూపాల్ పల్లి జిల్లాల నుంచి ఎస్సీ కుల సంఘాల నాయకులు ప్రతినిధులు పెద్ద సంఖ్యలు తరలివచ్చారు. హసన్పర్తి మండలం సుబ్బాయ పల్లి ఎస్సీ కాలనీ సందర్శన హసన్పర్తి మండలం సుబ్బాయపల్లి గ్రామంలోని ఎస్సీ కాలనీని ఏకసభ్య కమిషన్ డాక్టర్ జస్టిస్ షమీమ్ అక్తర్ అధికారులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఎస్సీలతో ప్రత్యేకంగా మాట్లాడారు. వసతుల కల్పన, మౌలిక సౌకర్యాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. సమస్యలు ఏమైనా ఉన్నాయా అని తెలుసుకున్నారు. ఏమైనా ఇబ్బందులు, సమస్యలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకు రావాలని ఆయన కాలనీ వాసులకు సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి,సాంఘిక సంక్షేమ శాఖ అడిషనల్ డైరెక్టర్ శ్రీధర్, వరంగల్ ఉమ్మడి జిల్లాల డిఎస్సి డివో , ఎస్ డబ్ల్యూ ఓ లు, ఎస్సీ, ఎస్టి, విజిలెన్స్ కమిటీ మెంబర్ ఈవి శ్రీనివాస్ రావు, పలువురు జిల్లా అధికారులు, వివిధ ఎస్సీ కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## శివనగర్ లోనీ తన నివాసంలో మీడియా సమావేశం నిర్వహించిన వరంగల్ తూర్పు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే నన్నపనేనీ నరేందర్



**వరంగల్:** వరంగల్ నగరంలో గత రెండు రోజులుగా ఆజాంజహి మిల్ స్థలం యొక్క సినిమా నడుస్తుంది2023 మార్చి నెలలో ఎవ్వరికీ సంబంధం లేకుండా స్థలాన్ని కొనుక్కున్న ఓం నమశివాయ....ఆ స్థల విషయం మా దృష్టికి రాగానే కలెక్టర్కు ఉన్నత అధికారులకు తెలియజేశామని తెలిపిన నన్నపునేనీ...ఎలుపెడితే కొరకని,వెన్న పెడితే చీకని అమాయకులు ఈ స్థల పూజలో పాల్గొన్నారా?ఈరోజు కొండా మురళి గారు స్పష్టతలేని మాటలు మీడియా సమావేశంలో చెప్పారని విమర్శవరంగల్ తూర్పు నియోజకవర్గంలో కబ్జాలకు పాల్పడేది ఎవరు?
కార్మికుల స్థలంలో కార్మిక భవనం కట్టాలని డిమాండ్ రాబోయే రోజుల్లో మా అధికారం రాగానే ఆ స్థలంలో కార్మిక భవనం నిర్మాణం చేపడతామని తెలిపిన నరేందర్
అజాం జహి మిల్లు కార్మికులకు అండగా బిఆర్ఎస్ పార్టీ ఉంటుందని తెలిపిన నరేందర్...

## ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు అందుబాటులో ఉండాలి

**-మెరుగైన వైద్య సేవలు అందించి ప్రజల ఆరోగ్యాలను కాపాడాలి**
**ఆసుపత్రి అభివృద్ధికి కృషి చేస్తున్న ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు**
**-ఆసుపత్రిని సందర్శించిన కాంగ్రెస్ నాయకులు**

**వర్ధన్నపేట,డిసెంబర్19( న్యూస్ 9 ):-**ప్రభుత్వ ఆసుపత్రికి వైద్య పరీక్షల నిమిత్తం వచ్చే రోగులకు అన్నివేళల వైద్యులు అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందించాలని కాంగ్రెస్ పార్టీ వర్ధన్నపేట అధ్యక్షులు మైస సురేష్ కుమార్,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు పత్రి భాను ప్రసాద్ సూచించారు.గురువారం వర్ధన్నపేట ఎమ్మెల్యే కేర్ నాగరాజు ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మైస సురేష్ కుమార్,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు పత్రి భాను ప్రసాద్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసి ఆసుపత్రి పరిసర ప్రాంతాలను,ఆసుపత్రిలోని పలు విభాగాల గదులను కలియ తిరిగి పరిశీలించారు. ఈ




సందర్భంగా ఆసుపత్రిలో వైద్య సేవలు,వైద్యుల పని తీరు గురించి రోగులను,వారి బంధువుల ద్వారా అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా వారు ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రామ్మూర్తి,ఆర్ఎంఓ డాక్టర్ విజయ్ కుమార్ లతో మాట్లాడారు.ఆసుపత్రికి వైద్య సేవల నిమిత్తం అనేక మంది పలు ప్రాంతాల నుండి వస్తారని వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సూచించారు.అదేవిదంగా ఇప్పటికే ఆసుపత్రిలో అత్యాధునిక వైద్య పరికరాలు, కావలసినంత మంది వైద్యులు,సిబ్బంది అందుబాటులో ఉన్నందున ఎలాంటి నిర్లక్ష్యం వహించకుండా పూర్తి స్థాయిలో మెరుగైన వైద్య సేవలు అందించి ప్రజల మన్ననలు పొందాలని తెలిపారు.ఆసుపత్రికి వచ్చే రోగులకు వారికూడా వచ్చే వారి పట్ల బాధ్యతగా వ్యవహారించాలని అన్నారు.ఆసుపత్రి అభివృద్ధికి ఎమ్మెల్యే నాగరాజు ఎన్ని నిధులు తేవడానికైనా సిద్ధంగా ఉన్నారని అందుకు అనుగుణంగా వైద్యులు ఆసుపత్రి అభివృద్ధికి సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తూల్ల రవి,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మల్లెపాక సమ్మయ్య, సూరారపు నిరంజన్,మహిళా నాయకురాలు పాక సుజాత,ఆసుపత్రి సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజా సంక్షేమం ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ధ్యేయం

**-అసెంబ్లీలో నియోజకవర్గ అభివృద్ధి పై గలమెత్తిన ఏకైక నాయకుడు**
**వర్ధన్నపేట మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య**



**వర్ధన్నపేట,డిసెంబర్19( న్యూస్ 9 )** ప్రజా సంక్షేమమే ధ్యేయంగా రాజకీయాల్లోకి అడుగుపెట్టి నియోజకవర్గ ప్రజల ఆశీర్వాదంతో వర్ధన్నపేట ఎమ్మెల్యే గా కేఆర్ నాగరాజు గెలుపొంది అనుక్షణం ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని ప్రజా ప్రభుత్వంలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నారని వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం అధ్యక్షులు, వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య అన్నారు. గురువారం వర్ధన్నపేట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య,మాజీ జడ్పీటీసీ సభ్యులు కమ్మగోని ప్రభాకర్ గౌడ్,పట్టణ అధ్యక్షులు మైస సురేష్ కుమార్,జిల్లా నాయకులు శ్రీపాద సతీష్,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు పత్రి భాను ప్రసాద్ లు పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన ఏడాది కాలంలో రెండుసార్లు నిర్వహించిన అసెంబ్లీ సమావేశాల్లో వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు నియోజకవర్గ ప్రజల అకాంక్షలకు అనుగుణంగా ప్రజల సమస్యల పరిష్కారం కోసం అసెంబ్లీలో గలమెత్తి చిత్తశుద్ధిని చాటుకున్నారని అన్నారు. మొదటి అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఐనవోలు మండలంలోని పెరుమాండ్ల గూడెం గ్రామానికి చెందిన రైతులపై కేసులు పెట్టి ఇబ్బందులకు గురి చేసిన అంశాన్ని లేవనెత్తి రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ప్రభుత్వం చొరవ చూపాలని కోరారని,అదేవిదంగా ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణంలో భాగంగా భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం అందేవిధంగా ప్రభుత్వం చొరవ చూపాలని అసెంబ్లీ సాక్షిగా స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ద్వారా ప్రభుత్వానికి విన్నవించారని తెలిపారు.ప్రస్తుత అసెంబ్లీ సమావేశాల్లో ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు వర్ధన్నపేట మున్సిపాలిటీలో విలీనం చేసిన తాండాలను,మున్సిపాలిటీ నుండి తొలగించి గ్రామ పంచాయతీలుగా మార్చాలని కోరడం ఆయన చిత్తశుద్ధికి నిదర్శనం అన్నారు.ఇప్పటి వరకు వర్ధన్నపేటలో ఏ ఎమ్మెల్యే కూడా వర్ధన్నపేట నియోజకవర్గం పట్ల పూర్తి అవగాహనతో అసెంబ్లీలో మాట్లాడలేదని,నియోజకవర్గ ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ఇచ్చిన మాటకు కట్టుబడి ఒక్కో సమస్యను పరిష్కరించే దిశగా ఎమ్మెల్యే నాగరాజు పని చేస్తున్నారని తెలిపారు.గత బిఆర్ఎస్ పాలనలో పదేళ్లు ఎమ్మెల్యే అనే పదివిని అనుభవిస్తూ కేవలం కాంట్రాక్టు పనులు,వాటి బిల్లుల మంజూరు కోసం మాత్రమే ఎమ్మెల్యే పని చేశారని,నియోజకవర్గ ప్రజల అవసరాలను ఏ మాత్రం పట్టించుకోలేదని ఆరోపించారు.ఎమ్మెల్యే నాగరాజుకు,ప్రజా ప్రభుత్వానికి ప్రజల్లో వస్తున్న ఆదరణను చూసి బిఆర్ఎస్,బీజేపీ నాయకులు తమ ఉనికిని కాపాడుకునేందుకు అబద్దపు ప్రచారాలు చేస్తూ పబ్బం గడుపుకుంటున్నారని విమర్శలు గుప్పించారు.ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బండారి సతీష్,తూల్ల రవి, సూరారాపు నిరంజన్,కొండేటి మధుకర్,దిలీప్, తదితరులు పాల్గొన్నారు.

## సమాజంలో అలజడి, సృష్టించాలనే కుట్రలో భాగమే రెచ్చగొట్టే వ్యాఖ్యలు

**అమీషాపై తక్షణమే దేశద్రోహం కేసు నమోదు చేసి జైలుకు పంపాలి**

**మంథని నియోజకవర్గ ఇంఛార్జి జనగామ రవికుమార్,**



**మంథని, చేరాల( న్యూస్ 9 ):- :** పార్లమెంటు సమావేశాల్లో కేంద్ర హెూం శాఖ మంత్రి అమీషా ప్రసంగిస్తూ ఈ మధ్యన అంబేద్కర్ అనే పదం ఫ్యాషన్ అయిపోయిందంటూ హేళనగా మాట్లాడుతూ చిన్న చూపుతో అంబేద్కర్ ని అవమానించే విధంగా ప్రసంగించారని, ఆ మాటలను వెంటనే ఉపసంహరించుకోని, బేషరతుగా క్షమాపణ చెప్పాలని మంథని నియోజకవర్గ ఇంఛార్జి జనగామ రవికుమార్ డిమాండ్ చేశారు. అంబేద్కర్ పేరును హేళనగా మాట్లాడడం అంటే, భారతదేశాన్ని హేళనగ మాట్లాడడమేనని, అమిత్ షా కళ్ళు అధికార గర్వంతో నెత్తికెక్కాయని విమర్శించారు, అంబేద్కర్ దేశ అభివృద్ధికి దిక్సూచి అంబేద్కర్ పేరు అనేది ఈ దేశంలో ఈ క్వాలిటీ ప్రిన్సిపుల్ అని, ఈ దేశంలో 85 శాతం మంది ప్రజల ఫ్యాషన్ అంబేద్కర్ పేరని తెలిపారు. అమీత్ షాకు అధికార గర్వంతో కళ్ళు నెత్తికెక్కి, శాంతిభద్రతలకు విఘాతం కలిగించి విధంగా, సమాజంలో అలజడి సృష్టించాలని కుట్రలో భాగమే రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసిన అమీషాపై తక్షణమే దేశద్రోహం కేసు నమోదు చేసి జైలుకు పంపాలని డిమాండ్ చేసారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# అంబేద్కర్ విగ్రహం కు పాలాభిషేకం



**మంథని, డిసెంబర్ -19 ( న్యూస్ 9 )**
పార్లమెంటులో కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు నిరసనగా గురువారం రోజు మంథని పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం కు పాలాభిషేకం చేసి పూలమాల వేశారు.ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకుడు బెజ్జంకి డిసెంబర్, ప్రజా సంఘాల నాయకులు బూడిద గణేష్, బూడిద తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక విద్య పటిష్టం చేసేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలి.....

**జిల్లా కలెక్టర్ శ్రీ కోయ శ్రీ హర్ష**

**విద్యార్థులలో పఠనం ,గణితం సామర్థ్యాలను పెంచేందుకు చర్యలు**

**ప్రాథమిక విద్య బలోపేతం పై సంబంధిత అధికారులతో రివ్యూ సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్లికోయ శ్రీ హర్ష**





**పెద్దపల్లి, డిసెంబర్ -19( న్యూస్ 9 )** జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో ప్రాథమిక విద్య బలో పేతం చేసేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపెల్లి జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుల తో సమీకృత జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన రివ్యూ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ.... ప్రాథమిక విద్యను మన జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలో పటిష్టం చేసేందుకు ఉపాధ్యాయు లంతా కలిసి కృషి చేయాలని , విద్యార్థులలో పఠనం, గణిత సామర్థ్యాలు పెంచాలని కలెక్టర్ తెలిపారు.జిల్లా అధికారులు పాఠశాలలను సందర్శించినప్పుడు బోధన ప్రక్రియలో కొన్ని లోటు పాట్లు గమనించడం జరిగిందని, వాటిని గుర్తించి అన్ని పాఠశాలలలో వీటిని అధిగమించేయుటకు జిల్లాలోని ఒక వెయ్యి 75 మంది ప్రాథమిక ప్రాథమికోన్నత పాఠశాలల ఉపాధ్యాయులకు డిఆర్పిల ద్వారా 14 మండలాలలో కాంప్లెక్స్ సమావేశాలు నిర్వహించడం జరిగిందని అన్నారు. పాఠశాలలో బోధన విధానంలో ఉన్న లోపాలను సవరించుకొని మీ పాఠశాలలోని 80 శాతం పిల్లలలో పఠన ,గణిత సామర్థ్యాలు పెంచినట్లయితే జిల్లా స్థాయిలో పాఠశాల ఉపాధ్యాయులకు ప్రోత్సాహక సర్టిఫికెట్ ఇవ్వడం జరుగుతుందని తెలపడం జరిగింది. విద్యార్థులలో సామర్థ్యాలను పెంచుటకై మధ్యాహ్నం షెడ్యూల్ లో ఏడు, ఎనిమిది పీరియడ్స్ ను రెమిడియల్ బోధనను నిర్వహించాలని అన్నారు .ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి. మాధవి, జిల్లా సమగ్ర శిక్ష సమన్వయకర్త పిఎం షేక్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పకడ్బందీగా ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల సర్వే నిర్వహణ..

**ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల సర్వే ను పరిశీలించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**





**పెద్దపల్లి, డిసెంబర్-19( న్యూస్ 9 ) :** ఇందిరమ్మ ఇండ్ల యాప్ ద్వారా జిల్లాలో ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుల సర్వే పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. గురువారం పెద్దపల్లి పట్టణం అమర్ నగర్ చౌరస్తా వద్ద 35వ వార్డులో జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల సర్వే ను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల సర్వే పై దరఖాస్తుదారులకు ముందస్తు సమాచారం అందించాలని, ప్రజలు సైతం అవసరమైన డాక్యుమెంట్లను సిద్ధం చేసుకోని సర్వే కోసం వచ్చే ఎన్యుమరేటర్ లతో సహకరించాలని కలెక్టర్ సూచించారు. ప్రతిరోజు నిర్దేశించుకున్న లక్ష్యం మేరకు ఎన్యుమరేటర్ లు ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తు సర్వే పూర్తి చేయాలని, సకాలంలో సర్వే పూర్తి చేసేందుకు అవసరమైతే అదనపు లాగిన్లు రూపొందించాలని కలెక్టర్ అధికారులకు తెలిపారు. ప్రతి దరఖాస్తు ద్వారానే ఇంటికి వెళ్లి ప్రస్తుత స్థితి గతి తెలిసేలా ఫోటో యాప్ లో అప్లోడ్ చేయాలని, ఇందిరమ్మ ఇండ్ల సర్వే ప్రక్రియలో ఎటువంటి పొరపాట్లు రావడానికి వీలులేదని కలెక్టర్ తెలిపారు.ఈ తనిఖీలలో జిల్లా కలెక్టర్ వెంట పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ పై అహంకారంతో మాట్లాడిన కేంద్ర హోం మంత్రి క్షమాపణ చెప్పాలి

**రివల్యూషనరీ సోషలిస్ట్ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు వరంగల్ జిల్లా కార్యదర్శి వల్లందాస్ కుమార్**




**వర్ధన్నపేట, డిసెంబర్ 19( న్యూస్ 9 ) :-**పర్వతగిరి మండలం. మనువాద మతోన్మాద నెత్తికెక్కిన కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా పార్లమెంటులో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై అహంకారంతో కించపరిచే విధంగా వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా తక్షణమే రాజీనామా చేసి దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని రివ ల్యూషనరీ సోషలిస్ట్ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు వరంగల్ జిల్లా కార్యదర్శి వల్లందాస్ కుమార్ డిమాండ్ చేశారు అమిత్ షా వెంటనే పార్లమెంటరీ సభ్యత్వం రద్దు చేసి కేంద్ర హోం మంత్రి పదవి నుండి సస్పెండ్ చేయాలి రాజ్యాంగం మీద ప్రమాణం చేసిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తక్షణమే 145 కోట్ల దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు అమిత్ షా కు నీతి నిజాయితీ ఉంటే అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ప్రకారం ఆయన ఏర్పాటు చేసిన పార్లమెంటులో అమిత్ షా మంత్రిగా ఉంటూ అంబేద్కర్ పేరును పదే పదే పలకరిస్తే అమిత్ షా కు బాధ ఉంటే అంబేద్కర్ రాసిన రాజ్యాంగంలో కేంద్ర హోంమంత్రి పదవిలో ఎందుకు కొనసాగుతున్నావు కేంద్ర హోం మంత్రి చెప్పే దేవుడు ఎవరైనా ఉంటే నీ నీ దేవుడికి అటువంటి అతితమైన శక్తులు ఉంటే కేంద్ర హోం మంత్రి తన మదిలో దేవుని తలుచుకొని అమెరికా అధ్యక్షుడు అవ్వవచ్చు కదా దేవుని తలుచుకొని అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ప్రకారం కేంద్ర హోం శాఖ మంత్రి ఎన్నికల్లో పోటీ చేయకుండా కనీసం వార్డ్ మెంబర్ కూడా కాలేవు ఈ దేశంలో నిజమైన దేవుడు అంబేద్కర్ గారే కేంద్ర హోం మంత్రి అనుభవిస్తున్న పదవులు అధికార హోదా అంబేద్కర్ ఏర్పాటు చేసిందే అంతేకానీ హోంమంత్రి చెప్పే దేవుడు కాదు చివరికి కేంద్ర హోం మంత్రికి మాట్లాడే హక్కును కల్పించింది కూడా అంబేద్కర్ ప్రపంచంలో నీ దేవుడు నీ మతము తెలియని ప్రజలు కోట్లాది మంది ఉన్నారు కానీ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అంటే ప్రపంచంలో తెలియని మనిషి లేడు యావత్ ప్రపంచవ్యాప్తంగా ఆమోదించబడిన విగ్రహం అంబేద్కర్ అమిత్ షా అంబేద్కర్ ని అవమానపరచడం అంటే భారత దేశ ప్రజలందరినీ అవమానించడమే అహంకారంగా మాట్లాడిన అమిత్ షా చర్యలను అన్ని వర్గాల ప్రజలు మేధావులు ప్రజాస్వామ్యవాదులు ముక్తకంఠంతో ఖండించాలని విజ్ఞప్తి చేశారు

# అంబేద్కర్ గారిపై అమిత్ షా చేసిన వ్యాఖ్యలపై స్పందించిన లిపెద్దపల్లి ఎంపీ గడ్డ వంశీకృష్ణ



**మంథని,/ పెద్దపల్లి, డిసెంబర్ -19( న్యూస్ 9 ) :**భారత రాజ్యాంగ నిర్మాత మహా గొప్ప వ్యక్తి అంబేద్కర్ గారిని అవమానించడం సిగ్గు చేటని ఘాటుగా స్పందించారు.అమిత్ షా వెంటనే యావత్ భారతదేశానికి క్షమాపణలు చెప్పి మంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. అంబేద్కర్ ఆశయాల పరిరక్షణకే పోరాడుతామన్నారు.డాక్టర్. బీ ఆర్ అంబేద్కర్ గారు కేవలం రాజ్యాంగ శిల్పి మాత్రమే కాకుండా, సమానత్వం, సామాజిక న్యాయం, ప్రజాస్వామ్యానికి ప్రాణం పోసిన మహానేత అని గుర్తుకు చేశారు. ఇటువంటి మహానేతపై అనుచిత వ్యాఖ్యలు చేయడం మన దేశ ప్రజాస్వామ్య భావాలను అవమానించే చర్య నే అని అన్నారు.అమిత్ షా వ్యాఖ్యలకు నిరసనగా పార్లమెంట్ ఆవరణలో న్యాయబద్ధమైన పోరాటం చేస్తామన్నారు.గడ్డం వంశీకృష్ణ కాంగ్రెస్ ఎంపీలతో కలిసి ఈ అంశాన్ని పార్లమెంట్ సమీపంలో గళమెత్తి ప్రశ్నించారు.డాక్టర్ అంబేద్కర్ గారి ప్రతిష్ఠను కాపాడటానికి కాంగ్రెస్ పార్టీ నిరంతరంగా పోరాటం చేస్తుందని ఆయన హామీ ఇచ్చారు. పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ, రాహుల్ గాంధీ తో కలిసి నిరసన కార్యక్రమంలో పాల్గొని కేంద్ర ప్రభుత్వ దురహంకార విధానాలను ఎండగట్టారు.

# జాతీయ కళారత్న అవార్డు గ్రహీతను సన్మానించిన మాజీ ఎంపీటీసీ సభ్యులు తోట జనార్దన్ గారు



**మంథని / పెద్దపల్లి, డిసెంబర్ -19 :( న్యూస్ 9 )**
ఢిల్లీలో జరిగినటువంటి బహుజన సాహిత్య అకాడమీలో అత్యంత ప్రతిభ కనబరిచిన మంథని నియోజకవర్గం, కాటారం గ్రామపంచాయతీలోని ఎర్రగుంటపల్లి వాసి గడ్డం నాగభూషణం ను శాలువాతో సన్మానించన మాజీ ఎంపీటీసీ సభ్యులు తోట జనార్ధన్ ఆయన వెంట ఎర్రగుంట పల్లె గ్రామ ప్రజలు గౌరోజు రోశయ్య, గౌరోజు పెద్ద రామన్న ,చిన్న రామన్న , తోట బాబు , బాలు నాయక్, గౌరోజు శ్రీనివాస్ ,మానెం రాజబాబు తదితరులు ఉన్నారు.

# రామగుండం సర్కిల్ ఆఫీస్, రామగుండం పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన సీపీ

**ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి విధులు నిర్వహించాలి**

**పోలీస్ స్టేషన్ పరిధిలో విసిబుల్ పోలీసింగ్ ఉండాలి : పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్, ఐజీ**






**మంథని / పెద్దపల్లి, డిసెంబర్ -19**వార్షిక ( **న్యూస్ 9** )తనిఖీల్లో భాగంగా రామగుండం సర్కిల్ ఆఫీస్, రామగుండం పోలీస్ స్టేషన్ ను రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీ ఎం.శ్రీనివాస్ ఐపిఎస్, ఐజి గురువారం రోజు తనిఖీ చేసారు. దీనిలో భాగంగా రామగుండం పోలీస్ స్టేషన్ కు చేరుకున్న పోలీస్ కమిషనర్‌కు పోలీస్ అధికారులు మొక్కను అందజేసి స్వాగతం పలకగా, సాయుధ పోలీసులు గౌరవ వందనం చేసారు. అనంతరం ముందుగా పోలీస్ కమిషనర్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి పోలీస్ కమిషనర్ డిసిపి , ఎసిపి లతో కలిసి పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటారు .అనంతరం పోలీస్ కమిషనర్ స్టేషన్ రిసెప్షన్ సిబ్బంది పనితీరును,రికార్డ్స్ పరిశీలించడంతో



పాటు వచ్చిన ఫిర్యాదులపై ఎలాంటి చర్యలు తీసుకోవడం జరిగిందని పోలీస్ కమిషనర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అలాగే అండర్ ఇన్వెస్టిగేషన్ లో ఉన్న సిడి ఫైల్స్ ను, పెండింగ్ ట్రాయల్లో ఉన్న సిడి ఫైళ్లను, గ్రేవ్ కేసెస్ లలో ఉన్న సిడి ఫైళ్లను పరిశీలించారు. నిందితుల అరెస్ట్, రౌడీ షీటర్ల వివరాలు, కోర్ట్ లో పెండింగ్ లో వున్న కేసులు, వాటికి సంబందించిన దర్యాప్తు వివరాలను, రోడ్డు ప్రమాదాల నివారణకు ,నేరాల నియంత్రణకు తీసుకుంటున్న చర్యలు పోలీస్ కమిషనర్ గారు సబ్ ఇన్స్ స్పెక్టరు ను అడిగి తెలుసుకున్నారు. అలాగే స్టేషన్ లో నిర్వహిస్తున్న పలురకాల రికార్డులను పోలీస్ కమిషనర్ పరిశీంచారు. అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ... పోలీస్ స్టేషన్ కు వచ్చే వారితో అధికారులు, సిబ్బంది మర్యాదపూర్వకంగా ప్రవర్తించాలని, సమస్యతో పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులకు సమస్య పరిష్కారం అవుతుందనే నమ్మకాన్ని వారిలో కలిగించాలన్నారు . నేరాల కట్టడి కొసం అధికారులు మరింత శ్రమించడంతో పాటు, నేరం జరిగిన వెంటనే స్టేషన్ అధికారులు వేగంగా స్పందించాలని చట్టాలను అతిక్రమించే చర్యలకు పాల్పడే వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని పోలీస్టేషన్ పరిధిలో జరిగే ప్రతి విషయం ఎప్పటికప్పుడు పరిశీలించడంతో పాటు, ముందస్తూ సమాచార సేకరణ అవరమని, బ్లూ క్లోట్స్ సిబ్బంది డయాల్ 100 కాల్స్ కి వెంటనే స్పందించి వారు సంఘటన స్థలంకి త్వరగా చేరుకోవాలని సూచించారు.

వారి తో అక్కడ పరిస్థితి కంట్రోల్ కానప్పుడు వెంటనే ఎస్ఐ గారికి, సిబ్బందికి సమాచారం అందించి వెంటనే పిలిపించుకోవాలన్నారు. బ్లూ క్లోట్స్, పెట్రో కార్ సిబ్బంది విసబుల్ పోలిసింగ్ నిర్వహించాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో పల్లె నిద్ర కార్యక్రమం నిర్వహించి ప్రజల సమస్యలు, పిర్యాదులు తెలుసుకొని సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరించాలని, గంజాయి,మత్తు పదార్థాల సరఫరా, విక్రయం, అక్రమ రవాణా, సేవించడం వంటి వాటిపై, అసాంఘిక కార్యకలాపాలపై నిరంతర నిఘా ఉంచాలని అధికారులకు సూచించారు.ఈ తనిఖిల్లో పెద్దపల్లి డిసిపీ చేతన ఐపిఎస్.,గోదావరిఖని ఎసిపి ఎం.రమేష్,రామగుండము సి ఐ ప్రవీణ్ కుమార్ ,రామగుండము ఎస్ఐ సంద్యారాణి ,ఎన్టిపిసి ఎస్ఐ ఉదయ్ కిరణ్ ,అంతర్గం ఎస్ ఐ వెంకట్ ఉన్నారు.

# పార్లమెంట్ ఆవరణలో కాంగ్రెస్ వ్యవహారశైలి బాగలేదు

**కేవలం షో రాజకీయం కోసం కాంగ్రెస్ ఆరాటం**

**తోటి ఎంపీ లకు పార్లమెంట్ ఆవరణలో ప్రథమ చికిత్స అందించిన నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి**

**ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి స్పందనకు పలువురు ఎంపీల అభినందనలు**

ఢిల్లీలోని పార్లమెంట్ ఆవరణలో గురువారం కాంగ్రెస్, బిజెపి ఎంపీలు పోటా పోటీగా నిరసనలు చేపట్టారు.ఈ పోటా పోటీ నిరసనల్లో ఇద్దరు బీజేపీ ఎంపీలకు గాయాలు అయ్యాయి. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో దాడులు సరికాదని, కేవలం షో కోసం పార్లమెంట్ ఆవరణలో కాంగ్రెస్ నిరసన చేసిందని, కాంగ్రెస్ ఎంపీ ల వ్యవహారశైలిని అందరూ గమనిస్తున్నారని, ఇలాంటి రాజకీయాలు సరికాదన్నారు.భారత రాజ్యాంగ నిర్మాత %ణతీ%.బి ఆర్ అంబేద్కర్ ను బుధవారం లోక్ సభలో కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా అవమాన పరిచేవిధంగా మాట్లాడాడని, కేంద్ర హోం మంత్రి అమిత్ షా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ పార్టీ ఎంపీ లు పార్లమెంట్ ఆవరణలో గురువారం నిరసన ర్యాలీ చేపట్టారు. కాంగ్రెస్ ఎంపీ ల నిరసన ర్యాలీ కి వ్యతిరేకంగా బిజెపి ఎంపీలు కూడా పార్లమెంట్ ఆవరణలో నిరసన ర్యాలీ చేశారు. పోటా పోటీ నిరసన ర్యాలీలో ఇద్దరు బిజెపి ఎంపీలకు బలమైన గాయాలు తగిలాయి. బీజేపీ ఎంపీ ప్రతాప్ సారంగీ తలకు బలమైన గాయం, మరో బీజేపీ ఎంపీ ముకేష్ రాజ్ పుత్ కు కూడా గాయాలు కావడంతో వారికీ వెంటనే నంద్యాల ఎంపీ, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి స్పందించి ప్రథమ చికిత్స అందించి, మెరుగైన వైద్యం కోసం ఇద్దరు బీజేపీ ఎంపీలను ఆసుపత్రి కి తరలించారు. టీడీపీ ఎంపీ డాక్టర్ శబరి స్పందించిన తీరును పలువురు ఎంపీ లు అభినందించారు.

# భూ భారతి చట్టం ప్రకటనపై బీఆర్ఎస్ నోటీసులు

**హైదరాబాద్,డిసెంబర్ 19** రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి పేరుతో కొత్త రెవెన్యూ చట్టాన్ని తీసుకువస్తున్నది. ఈ నేపథ్యంలో భూ భారతి చట్టంపై వివిధ పత్రికల్లో ఫుల్ పేజీ ప్రకటనలు గుప్పించింది. దీనిపై బీఆర్ఎస్ పార్టీ సభా హక్కుల ఉల్లంఘన నోటీసులు ఇచ్చింది. శాసనసభ హక్కులను రక్షించాలని స్పీకర్ ప్రసాద్ కుమార్‌ను బీఆర్ఎస్ శాసనసభా పక్షం కోరింది. డిసెంబర్ 19న (గురువారం) దినపత్రికల్లో చట్టానికి సంబంధించి ప్రభుత్వం ప్రకటనలు ఇచ్చిందని, ఆమోదం పొందని బిల్లును చట్టంగా ప్రకటించడంపై ఆగ్రహం వ్యక్తం చేసింది. పత్రికల్లో భారీ ప్రకటనల ద్వారా ప్రజలను ప్రభుత్వం తప్పుదోవ పట్టించిందని పేర్కొంది. శాసనసభలో చర్చ దశలో ఉన్న బిల్లును చట్టంగా పేర్కొనడంతో భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 245 ప్రకారం సభా హక్కులకు హాని జరిగిందని తెలిపింది. రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త రెవెన్యూ చట్టం 'భూ భారతి'తో రెవెన్యూ రికార్డుల నిర్వహణలో అనేక మార్పులు జరగనున్నాయి. రాష్ట్రంలోని ప్రతి భూ కమతానికి ఆధార్ తరహాలో 'భూదార్' నంబర్‌ను కేటాయించనున్నారు. ఇకపై భూ క్రయవిక్రయాలు జరిపే సమయంలో ముందుగా ఆ భూమిని సర్వే చేయించాల్సి ఉంటుంది. ఆ తర్వాతే రిజిస్ట్రేషన్ జరుగుతుంది. ధరణి పోర్టల్‌లో అందుబాటులో ఉన్న 'ఇన్‌స్టంట్ మ్యుటేషన్'ను కొ త్త చట్టంలోనూ కొనసాగించారు. క్రయవిక్రయాల సమయంలో రిజిస్ట్రేషన్ పూర్తయ్యాక మ్యుటేషన్ కూడా పూర్తవుతుంది. కానీ, వారసత్వంగా జరిగే భూముల బదిలీ (ఫౌతీ)లో కొత్త నిబంధన తీసుకొచ్చారు. తాసిల్దార్ ఆఫీస్‌లో రిజిస్ట్రేషన్ జరిగినా.. మ్యుటేషన్ చేసే అధికారాన్ని మాత్రం ఆర్డీవోకు అప్పగించారు. నిర్ణీత కాలంపాటు (30 రోజులు) మ్యుటేషన్ చేయకుండా నిలిపివేస్తారు. ఆలోగా ఆ భూమి పై ఎలాంటి ఫిర్యాదులు రాకపోతే ప్రక్రియ పూర్తి చేస్తారు. కోర్టు ద్వారా వచ్చే, ఓఆర్సీ, 38-ఈ తదితర మొత్తం 14 రకాల భూమి హకులపై మ్యుటేషన్ అధికారాలను ఆర్డీవోకు కట్టబెట్టారు. ఇప్పటివరకు ధరణి పోర్టల్‌లో మొత్తం 33 మాడ్యూళ్లు ఉండగా.. భూభారతిలో వాటిని 6కు తగ్గించనున్నారు. భూమి పట్టాలో కేవలం రైతు పేరు మాత్రమే ఉండగా.. ఇకపై అనుభవదారు కాలమ్ సహా మొత్తం 11 కాలమ్‌లు ఉంటాయి. పార్ట్-బీ కేసులు పరిష్కారమైనవారి వివరాలను భూ రికార్డుల్లో ఎక్కించి, పాస్ బుక్ ఇచ్చేలా మార్పులు చేశారు. తాసిల్దార్, ఆర్డీవో, అదనపు కలెక్టర్లకు అధికారం ఇచ్చారు. సాదాబైనామాల క్రమబద్ధీకరణ చేస్తామని ప్రభుత్వం తెలిపింది. గ్రామ కంఠం, ఆబాదీలకు హకుల రికార్డును రూపొందిస్తుంది. 2014 వరకు సబ్ రిజిస్ట్రార్ల వద్ద రికార్డుల్లో ఉన్న 'ప్రభుత్వ భూముల' వివరాలను ప్రస్తుతం ధరణిలో ఉన్న డాటాతో సరిపోల్చనున్నట్టు ప్రభుత్వం చెప్తున్నది.

## తుగ్లక్ నిర్ణయాలతో ఏపీకి రాజధాని లేకుండా పోయింది : ఏపీ మంత్రి పార్థసారథి



**అమరావతి :** వైసీపీ అధినేత వైఎస్ జగన్ పాలనపై ఏపీ మంత్రి కొలుసు పార్థసారథి తీవ్ర ఆరోపణలు చేశారు. గత ప్రభుత్వం తుగ్లక్ నిర్ణయాలతో ఆంధ్రప్రదేశ్‌కు రాజధాని లేకుండా పోయిందని విమర్శించారు. గురువారం జరిగిన ఏపీ కేబినెట్ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను ఆయన వెల్లడించారు.వైసీపీ అసంబద్ధ నిర్ణయాలతో జరిగిన నష్టాన్ని వివరిస్తూ విమర్శలు చేశారు. రాజధాని అమరావతిని కూటమి ప్రభుత్వం చంద్రబాబు నాయకత్వంలో అంతర్జాతీయస్థాయిలో తెలుగు ప్రజలు గర్వపడే విధంగా పూర్తి చేసేందుకు కట్టుబడి ఉందన్నారు. దాంట్లో భాగంగానే ప్రపంచబ్యాంక్ హడ్కో, కేడబ్ల్యూఎఫ్ నిధులతో రూ. 33,137 కోట్లతో 45 ఇంజినీరింగ్ పనులు చేపట్టేందుకు ఏపీసీఆర్‌డీఏకు కేబినెట్ అనుమతి ఇచ్చిందన్నారు.గత జగన్ రెడ్డి ప్రభుత్వం, స్వచ్ఛమైన త్రాగు నీటి కోసం, కేంద్రం అందించిన జల్ జీవన్ మిషన్ ని నిర్వీర్యం చేసిందని పేర్కొన్నారు. నాడు కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు లక్ష నుంచి లక్షన్నర కోట్లు ఈ పథకం కింద నిధులు కేంద్రం నుంచి తీసుకోగా జగన్ సర్కార్ కేవలం రూ. 27 వేలు కోట్లు మాత్రమే తీసుకుని వాటిలో కేవలం రూ. 4వేల కోట్లు మాత్రమే ఖర్చు పెట్టిందని వెల్లడించారు.475 జూనియర్ కాలేజీల్లో మధ్యాహ్న భోజనం475 జూనియర్ కాలేజీల్లో మధ్యాహ్న భోజనం అందించే పథకానికి ఆమోదం తెలిపినట్టు వివరించారు. ఈ పథకం ద్వారా రాష్ట్రంలో 1.41 లక్షల మంది ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందుతుందని తెలిపారు. క్లీన్ ఎనర్జీ కోసం ఎన్టీపీసీ ద్వారా పెట్టే పెట్టుబడుల కోసం జాయింట్ వెంచర్ ఏర్పాటు చేయాలని నిర్ణయించిందని తెలిపారు. రూ.1.70 లక్షల కోట్ల పెట్టుబడులతో విద్యుదుత్పత్తి యూనిట్ల స్థాపనకు నిర్ణయం తీసుకున్నట్టు మంత్రి పార్థసారథి స్పష్టం చేశారు.

## తెలంగాణ భవన్ చుట్టూ భారీగా పోలీసుల మోహరింపు..



**హైదరాబాద్ :** గురువారం మధ్యాహ్నం వరకు బీఆర్ఎస్ నాయకులతో సందడిగా ఉన్న తెలంగాణ భవన్‌లో.. సాయంత్రం నాటికి ఒక గంభీర వాతావరణం ఏర్పడింది. తెలంగాణ భవన్ వద్ద వందల మంది పోలీసులు వాలిపోయారు. పార్టీ కేడర్ కంటే ఖాకీలు ఎక్కువై పోయారు. తెలంగాణ భవన్‌కు నలుమూలలా పోలీసులు భారీగా మోహరించారు. కార్యకర్తల్లో ఓ భయానక వాతావరణం సృష్టించేలా పోలీసులు తెలంగాణ భవన్ వద్ద పాగా వేశారు.ఇక భారీగా పోలీసులు మోహరించడంతో.. బీఆర్ఎస్ నాయకులు అలెర్ట్ అయ్యారు. బీఆర్ఎస్ నాయ కుడు మన్నె క్రిశాంక్‌తో పాటు మరికొంత మంది నేతలు.. పోలీసుల వద్దకు వెళ్లి.. భవన్ లోపలికి ఎందుకు వచ్చారంటూ ప్రశ్నించారు. ఎవరి అనుమతితో భవన్‌లోకి వచ్చారని అడిగారు. తమకు ఉన్నతాధికారులు డ్యూటీ వేసిన కారణంగా ఇక్కడికి రావాల్సి వచ్చిందని పోలీసులు చెప్పారు.అయితే ఫార్ములా-ఈ కార్ రేసింగ్‌పై ఏసీబీ కేసు నమోదు చేసిన సంగతి తెలిసిందే. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను ఏ1గా, ఐఏఎస్ ఆఫీసర్ అరవింద్ కుమార్‌ను ఏ2గా ఏసీబీ పేర్కొంది. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలపై ఉక్కుపాదం మోపేందుకు పోలీసులు యత్నిస్తున్నారు. పార్టీ కేడర్‌ను నిలువరించేందుకు పోలీసులు ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది.

## మహిళా మంత్రిపై అనుచిత వ్యాఖ్యలు.. శాసనమండలిలో గందరగోళం



**బెల్గావి:** కర్నాటక మహిళా, శిశు అభివృద్ధి శాఖ మంత్రి లక్ష్మీ హెబ్బాల్కర్‌పై .. బీజేపీ ఎమ్మెల్సీ సీటీ రవి అనుచిత వ్యాఖ్యలు చేశారు. దీంతో కర్నాటక సువర్ణ విధాన సౌధలోగందరగోళం ఏర్పడింది. మంత్రి హెబ్బాల్కర్ మద్దతుదారులు .. శాసనమండలిలోకి దూసుకెళ్లే ప్రయత్నం చేశారు. సీటీ రవిపై అటాక్ చేసేందుకు యత్నించారు. మంత్రి మద్దతుదారుల్ని భద్రతా సిబ్బంది అడ్డుకున్నది. అంబేద్కర్‌పై కేంద్ర మంత్రి అమిత్ షా వ్యాఖ్యలను ఖండిస్తూ నిరసన చేపట్టేందుకు పర్మిషన్ ఇవ్వాలని కాంగ్రెస్ ఎమ్మెల్యే బీకే హరిప్రసాద్ మండలి చైర్మెన్‌ను కోరారు. ఆ సమయంలో బీజేపీ, కాంగ్రెస్ సభ్యుల మధ్య వాగ్వాదం చోటుచేసుకున్నది. మండలి చైర్మెన్ బసవరాజ్ హొరట్టి సభను వాయిదా వేశారు.సభ తిరిగి ప్రారంభమైన తర్వాత కూడా రెండు పార్టీలకు చెందిన ఎమ్మెల్సీలు ఆందోళన నిర్వహించారు. మంత్రి హెబ్బాల్కర్, సీటీ రవి మధ్య మాటల యుద్ధం సాగింది. రవి తనపై అభ్యంతరకర వ్యాఖ్యలు చేసినట్లు మంత్రి ఆరోపించారు. చైర్మెన్ వద్ద ఆమె తన ఫిర్యాదు నమోదు చేశారు. అయితే ఆ ఆరోపణలను సీటీ రవి ఖండించారు. ఎటువంటి అభ్యంతరకరమైన వ్యాఖ్యలు చేయలేదన్నారు. సీటీ రవి క్రిమినల్ చర్యకు పాల్పడినట్లు సీఎం సిద్ధరామయ్య పేర్కొన్నారు. బీజేపీ ఎమ్మెల్సీపై న్యాయపరమైన చర్యలు తీసుకోనున్నట్లు చెప్పారు.

## ఆకర్షణీయ ఫీచర్లతో కియా ఎస్‌యూవీ.. సైరోస్ బుకింగ్స్ జనవరి మూడో తేదీ నుంచి ప్రారంభం..

**హైదరాబాద్ :** అద్భుతమైన ఫీచర్లతో కియా ఇండియా తీసుకొచ్చిన ఎస్‌యూవీ కారు కియా సైరోస్ బుకింగ్స్ జనవరి మూడో తేదీ నుంచి ప్రారంభం కానున్నాయి. ఇంటర్నల్ కంబుస్టన్ ఇంజిన్ (ఐసీఈ)తో వస్తున్న మూడో కియా కారు ఇది. ఫిబ్రవరి నుంచి కార్ల డెలివరీ ప్రారంభం అవుతుంది. కియా ఈవీ9 స్ఫూర్తిగా రూపుదిద్దుకున్న కియా సైరోస్ లోనూ ఉంటాయి. కియా ఫ్లాగ్ షిప్ సైరోస్ కారు ధర రూ.1.29 కోట్లు (ఎక్స్ షోరూమ్) ఉండొచ్చునని భావిస్తున్నారు. సెకండ్ రో వెంటిలేషన్, డ్యుయల్ పేన్ పనోరమిక్ సన్ రూఫ్, లెవల్ 2 అడాస్ సేఫ్టీ ఫీచర్లు



ఉంటాయి. సిగ్నేచర్ డిజిటల్ 'టైగర్ ఫేస్' గ్రిల్లె, 'ఐస్ క్యూబ్ ఎల్ఈడీ హెడ్ ల్యాంప్స్, 'స్టార్ మ్యాప్' ఎల్ఈడీ డీఆర్ఎల్స్ విత్ ఇంటిగ్రేటెడ్ టర్న్ సిగ్నల్స్, రేర్‌లో 'స్టార్ మ్యాప్' ఎల్ఈడీ టెయిల్ ల్యాంప్స్', షార్క్ ఫిన్ ఎంటీనా, ఇంటిగ్రేటెడ్ స్పాయిలర్ ఉంటాయి.కియా సైరోస్ 17- అంగుళాల క్రిస్టల్ కట్ అల్లాయ్ వీల్స్, పడెల్ ల్యాంప్స్, కియా లోగో, 30- అంగుళాల ట్రినిటి పనోరమిక్ డిస్ ప్లే ప్యానెల్ ఫర్ ఇన్ఫోటైన్ మెంట్, క్లైమేట్ కంట్రోల్, ఇన్ స్ట్రుమెంట్ ప్యానెల్, సెంట్రల్ కన్సోల్, ఇంటిగ్రేటింగ్ ఫిజికల్ బటన్స్, టైప్ %-% సీ పోర్ట్స్, వైర్ లెస్ చార్జర్, గేర్ లివర్ తదితర ఫీచర్లతో సొగసుగా కనిపిస్తుంది కారు.ఫ్రంట్ కొల్లిషన్ వార్నింగ్, ఫ్రంట్ కొల్లిషన్ అవాయిడెన్స్ అసిస్ట్, స్మార్ట్ క్రూయిజ్ కంట్రోల్, లీడింగ్ వెహికల్ డిపార్చర్ అలర్ట్, లేన్ డిపార్చర్ వార్నింగ్, లేన్ ఫాలో అసిస్ట్, హై బీం అసిస్ట్, డ్రైవర్ అటెన్షన్ వార్నింగ్, పార్కింగ్ కొల్లిషన్ అవాయిడెన్స్ అసిస్ట్, 360 డిగ్రీ కమెరా విత్ బ్లైండ్ వ్యూ మిర్రర్ వంటి లెవల్ 2 అడాస్ ఫీచర్లు ఉంటాయి. డ్యుయల్ పేన్ పనోరమక్ సన్ రూఫ్ కూడా పలువురు కొనుగోలుదారులకు ఆకర్షణీయంగా కనిపిస్తుంది.

# ఎవరిదీ పాపం..? భద్రాద్రి కొత్తగూడెం శ్మశానవాటికలో పసికందు.!

**హైదరాబాద్ :** ఇది కలికాలం పుణ్యమా..? కనీస కనికరమే మటు మాయమైందా..? అన్నట్లుగా అమానవీయ ఘటనలు చోటుచేసుకుంటున్న తీరు విస్మయం కలిగిస్తోంది. పేగు తెంచుకు పుట్టిన నెత్తుటి ముద్దను గంటలైనా గడవకముందే మట్టిలో కలిపేసేందుకు తెగించిందో కనికరంలేని అమ్మ. కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని న్యూ గుల్లగూడెంలోని శ్మశాన వాటికలో కళ్ళు కూడా సరిగా తెరవని నవజాత శిశువు దర్శనమివ్వడం స్థానికులను నిర్ఘాంతపరిచింది. గేటు వేసి ఉన్న శ్మశాన వాటికలో నుంచి ఏడుపు వినిపిస్తుండటాన్ని గమనించిన స్థానికులు అటుగా వెళ్లి చూశారు. దీంతో వారికి పురిటి వాసనైనాపోని నవజాత శిశువు తారసపడింది. వెంటనే స్థానికంగా ఉండే రాజకీయ పెద్దలకు ఈ కబురుని చేరవేశారు. స్పందించిన సదరు నాయకులు త్రీ టౌన్ పోలీసులకు సమాచారం అందించారు. దీంతో క్షణాల్లో స్పందించిన పోలీసులు ఆ నవజాత శిశువు వద్దకు వెళ్లి పరిస్థితిని సమీక్షించారు. ఆ శిశువును బాలుడిగా గుర్తించారు. అనంతరం



రామవరంలోని మాతా శిశు ఆరోగ్య కేంద్రానికి తరలించి కావాల్సిన తక్షణ వైద్యం అందించారు. శిశువు ఆరోగ్యం నిలకడగా ఉందని నిర్ధారించుకున్న అనంతరం సీడీపీఓ ఆధ్వర్యంలో భద్రాచలంలోని శిశు సంరక్షణ గృహానికి తరలించారు.భారమైందో, బాధ్యత మరిచిందో..? రక్త మాంసాలు ప్రోదు చేసి నవ మాసాలు మోసి పురిటి నొప్పులను అధిగమించి మరీ శిశువుకు జన్మనిచ్చిన తల్లి ఆ బిడ్డను భారం అనుకుందో, బాధ్యత మరిచిందో తెలియదు కానీ గంటల వయసున్న పసి గుడ్డును కర్కశంగా శ్మశాన వాటికలో వదిలి వెళ్ళిపోయింది. కొత్తగూడెంలో ఈ హృదయ విదారక ఘటన చర్చనీయాంశంగా మారింది. పేగు తెంచుకు పుట్టిన బిడ్డ అనే కనికరమైనా లేకుండా శ్మశానవాటికలో వదిలి వెళ్లిన వైనాన్ని తలచుకొని స్థానికులు కంటతడి పెడుతున్నారు. ఎలాంటి దుర్భర పరిస్థితులు ఎదురైనా తల్లి తన పిల్లల పోషణ కోసం నూటికి నూరు పాళ్ళు శ్రమిస్తుంది. కానీ ఈ తల్లి తన శిశువు పోషణ భారం అనుకుందో..? లేక బాధ్యత మరిచిందో కానీ స్మశాన వాసి శివుడి చెంతకు చేర్చి చేతులు దులుపుకుందని కొందరు మండిపడుతున్నారు. శ్మశానంలో లభ్యమైన ఈ నవజాత శిశువుని ఎవరు వదిలి వెళ్లిపోయారు..? కారకులు ఎవరై ఉంటారు..? అనే అంశాలపై కొత్తగూడెం త్రీ టౌన్ పోలీసులు దర్యాప్తు వేగవంతం చేశారు.

# మార్చి 21 నుంచి పదో తరగతి పరీక్షలు..



**హైదరాబాద్ :** తెలంగాణలో టెన్త్ పరీక్షల షెడ్యూల్ విడుదల అయ్యింది. మార్చి 21 నుంచి ఏప్రిల్ 4వ తేదీ వరకు పదో తరగతి పరీక్షలు జరగనున్నాయి. ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.30 వరకు పరీక్షలను నిర్వహించనున్నారు. మార్చి 21న ఫస్ట్ లాంగ్వేజ్, 22న సెకండ్ లాంగ్వేజ్, మార్చి 24న ఇంగ్లీష్, 26న మ్యాథ్స్ పరీక్ష జరగనుంది. మార్చి 28న ఫిజిక్స్, 29న బయోలాజికల్ సైన్స్, ఏప్రిల్ 2న సోషల్ స్టడీస్ పరీక్ష జరగనుంది.ఉత్తమ ఫలితాల కోసం..పదో తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలనే సంకల్పంతో.. విద్యాశాఖ అధికారులు ప్రత్యేక ప్రణాళికతో ముందుకు సాగుతున్నారు. పరీక్షలకు మూడు నెలల సమయం మాత్రమే ఉన్న నేపథ్యంలో.. విద్యార్థులకు సెలబస్ పూర్తి, పరీక్షల సన్నద్ధత, విద్యాశాఖ ప్రణాళిక తదితర అంశాలపై అధికారులు ఫోకస్ పెడుతున్నారు.స్పెషల్ ఫోకస్..విద్యా సంవత్సరం ప్రారంభం నుంచే సిలబస్‌పై ప్రత్యేక దృష్టి సారించామని విద్యాశాఖ అధికారులు చెబుతున్నారు. విద్యాశాఖ కార్యాచరణ ప్రకారం 95 శాతం సిలబస్ పూర్తయ్యిందని.. డిసెంబరు 31 వరకు మొత్తం సిలబస్ పూర్తవుతుందని అంటున్నారు. జనవరి, ఫిబ్రవరిలో ప్రిపరేషన్, ప్రత్యేక తరగతులు నిర్వహిస్తామని చెబుతున్నారు.సబ్జెక్టుల వారీగా..టెన్త్ విద్యార్థులకు రెగ్యులర్ తరగతులతో పాటు నవంబరు నుంచి ఉదయం పూట ఒక గంటపాటు సబ్జెక్టుల వారీగా ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. జనవరి 2 నుంచి మార్చిలో జరిగే వార్షిక పరీక్షలకు ఉదయం, సాయంత్రం వేళల్లో ఒక గంట పాటు ప్రత్యేక తరగతులకు ప్రణాళిక రూపొందించారు. వారం చివరన స్లిప్ టెస్టులు నిర్వహించి, వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెడుతున్నారు.బాధ్యత వారిదే..స్కూళ్లలో విద్యా ర్థుల సంఖ్యకు అనుగుణంగా.. సబ్జెక్టు ఉపాధ్యాయులను సెప్టెంబరు నెలలోనే సర్దుబాటు చేశారు. పాఠశాలల్లో సబ్జెక్టుల వారీగా టీచర్లను నియమించారు. ప్రధానోపాధ్యాయులు నిరం తరం పర్యవేక్షణ చేసే విధంగా కార్యాచరణ రూపొంది ంచా మని విద్యాశాఖ ఉన్నతాధికారులు స్పష్టం చేస్తున్నారు. అటు ఫలితాలపై పూర్తిగా ప్రధానోపాధ్యాయులే బాధ్యత వహిం చాలని ఇటీవల విద్యాశాఖ స్పష్టం చేసింది. ఫలితాల మెరుగ ుదలకు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులతో తరచూ సమావేశాలు నిర్వహించి జిల్లా అధికారులు చేస్తున్నారు.

# క్రిస్మస్, సంక్రాంతి సీజన్.. ఇంటికి తాళం వేసి ఊరెళ్తున్నారా.. అయితే ఈ 7 జాగ్రత్తలు మర్చిపోవద్దు!

**హైదరాబాద్ :** రాబోయే క్రిస్మస్, సంక్రాంతి పండగల సందర్భంగా.. చాలామంది దూర ప్రాంతాలకు వెళ్తారు. ఇంటికి తాళం వేశాం కదా అని ధైర్యంగా ఉంటారు. కానీ.. ఇటీవల తాళం వేసిన ఇళ్లే టార్గెట్‌గా దొంగలు రెచ్చిపోతున్నారు. ఇళ్లను గుల్ల చేస్తున్నారు. పగలు పక్కాగ రెక్కీ నిర్వహించి.. రాత్రి సమయంలో దోచేస్తున్నారు. తీరా ఇంటికి వచ్చేదాకా అసలు దొంగతనం జరిగిన విషయం తెలియదు.చోరీ జరిగాక.. పోలీసులకు ఫిర్యాదు చేయడం, వారు దర్యాప్తు చేయడం, దొంగల కోసం గాలించడం చాలా పెద్ద ప్రాసెస్. చోరీకి గురైన సొమ్ము దొరుకుతుందో లేదో చెప్పలేని పరిస్థితి. అందుకే తెలంగాణ పోలీసులు ప్రజలకు, ముఖ్యంగా ఊరెళ్లే వారికి కీలక సూచనలు చేశారు. 7 జాగ్రత్తలు పాటించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.7 జాగ్రత్తలు..1.ఇంటికి, ఇంటిగేటుకు తాళం వేసి దూర ప్రాంతాలకు వెళ్లవద్దు. ఒకవేళ అత్యవసర పరిస్థితిలో వెళ్లినా సమీప బంధువులను, తెలిసిన మిత్రులను ఇంటి దగ్గర పడుకొనే విధంగా చూసుకోవాలి.2.ఒకవేళ తాళం వేయాల్సిన



పరిస్థితి ఏర్పడితే.. ఎట్టి పరిస్థితుల్లోనూ బయటకి కనపడే విధంగా గేట్‌కి, మెయిన్ డోర్‌కి వేయకూడదు. గేట్ బయట నుండి కాకుండా లోపల నుండి, మెయిన్ డోర్ కాకుండా పక్క డోర్లకు తాళం వేసుకోవాలి. తాళం కనపడకుండా డోర్ కర్టెన్‌తో కవర్ చేసే విధంగా చూసుకోవాలి.3.ఎట్టి పరిస్థితుల్లోనూ విలువైన వస్తువులను.. బంగారు, వెండి ఆభరణాలను, నగదును బీరువాలో పెట్టకూడదు. తప్పనిసరిగా బ్యాంక్ లాకర్లో భద్రపరచుకోవాలి.4.రాత్రి సమయంలో ఇంట్లో వెలుతురు ఉండేటట్లు ఏదైనా రూంలో లైట్ వేసి ఉంచాలి.5.తప్పనిసరి ఊరికి వెళ్తే.. ఇంటి పక్కన వారికి, సంబంధిత పోలీస్ స్టేషన్‌కి సమాచారం అందించాలి. పోలీస్ స్టేషన్లో తెలియజేస్తే.. రాత్రి గస్తీ తిరిగే సిబ్బంది ప్రత్యేకంగా నిఘా ఉంచుతారు.6. ఫోన్లో నోటిఫికేషన్ వచ్చేటువంటి సీసీటీవీ కెమెరాలను ఇంటికి అమర్చుకోవాలి. ఇంటి బయటకు నాలుగు దిక్కులా రోడ్డు కవర్ అయ్యే విధంగా కమ్యూనిటీ, నేను సైతం కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి.7.ఎవరైనా కొత్త వ్యక్తులు, అనుమానితులు మీ ఇంటి చుట్టుపక్కల, కాలనీలో తిరుగితే.. వెంటనే డయల్ 100 కి గాని, సంబంధిత పోలీస్ స్టేషన్‌కు గాని సమాచారం ఇవ్వాలి. ప్రతి ఒక్కరూ ఈ సూచనలు పాటిస్తూ.. సహకరించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు.

# అన్నా.. మనకో ఇల్లు మర్చిపోకే.. ఇందిరమ్మ ఇండ్ల కోసం ఊపందుకున్న పైరవీలు!




**హైదరాబాద్ :** ఇందిరమ్మ ఇండ్ల పథకం కోసం తెలంగాణ ప్రజలు వేయి కళ్లతో ఎదురుచూస్తున్నారు. ప్రభుత్వం లబ్ధిదారుల జాబితాను ప్రకటిస్తే.. పనులు ప్రారంభించేందుకు రెడీగా ఉన్నారు. ప్రభుత్వం ఒక్కో ఇల్లుకు రూ.5 లక్షలు ఇవ్వనుంది. దీంతో మరికొన్ని డబ్బులు కలిపి ఇల్లు కట్టుకోవాలని చాలామంది ఆశగా ఉన్నారు. అటు లబ్ధిదారుల ఎంపికకు సంబంధించి అధికారులు క్షేత్రస్థాయిలో సర్వే చేస్తున్నారు. ఈ సర్వే తర్వాత లబ్ధిదారుల జాబితాను ప్రకటించే అవకాశం ఉంది.ఇక్కడిదాకా బాగానే ఉన్నా.. అసలు పొలిటికల్ సినిమా ఇప్పుడే స్టార్ట్ అయ్యింది. గ్రామాలు, పట్టణాల్లో కాంగ్రెస్ నాయకుల ఇళ్లన్నీ కిటకిటలాడుతున్నాయి. ఇండ్ల కోసం ఎదురుచూసేవారు కాంగ్రెస్ లీడర్ల చుట్టూ తిరుగుతున్నారు. అన్నా.. మనకో ఇల్లు మర్చిపోకే.. అంటూ ఎక్కడ కలిస్తే అక్కడ గుర్తు చేస్తున్నారు. త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు ఉండటంతో.. లీడర్లు కూడా ఆచితూచి మాట్లాడుతూ.. తమవారి కోసం పైరవీలు చేస్తున్నారు.కమిటీలు ఎలా..ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక కోసం ప్రభుత్వం కమిటీలను ఏర్పాటు చేయాలని ఆదేశాలు జారీ చేసింది. ఇప్పటికే కమిటీల ఏర్పాటు పూర్తయ్యింది. కానీ.. అసలు సమస్య ఇక్కడే వచ్చింది. గ్రామాల విషయం పక్కనబెడితే.. పట్టణాల్లో ఈ కమిటీలో కౌన్సిలర్లు, కార్పోరేటర్లు కీలకంగా మారారు. ప్రస్తుతం బీఆర్ఎస్ పార్టీకి చెందిన వారే చాలామంది కౌన్సిలర్లుగా ఉన్నారు. కొన్నిచోట్ల బీజేపీ వారు ఉన్నారు. కమిటీల్లో వారు ఉండటాన్ని కాంగ్రెస్ నాయకులు జీర్ణించుకోలేకపోతున్నారు. వారిపై పైచేయి సాధించడానికి గట్టి ప్రయత్నాలు చేస్తున్నారు.మీకిన్ని.. మాకిన్ని..కొన్ని చోట్ల బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు కమిటీల్లో సభ్యులుగా ఉన్నారు. అలాంటి చోట కాంగ్రెస్, బీఆర్ఎస్ లీడర్లు కాంప్రమైజ్ అయ్యారనే ప్రచారం జరుగుతోంది. తాను కౌన్సిలర్ కాబట్టి.. తమ అనుచరులకు కొన్ని, అధికారం మీది కాబట్టి మీకు కొన్ని అని ఇండ్లను పంచుకున్నట్టు ప్రచారం జరుగుతోంది. తొలి దశలో తక్కువ ఇండ్లు వస్తున్నాయి. లబ్ధిదారులు ఎక్కువమంది ఉన్నారు. ఈ నేపథ్యంలో.. ఇండ్ల కోసం నాయకుల చుట్టూ తిరుగుతున్నారు.కలెక్టర్ వద్దకు పంచాయితీ..చాలాచోట్ల ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక సమస్యగా మారబోతోందనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. ఇటీవల కమిటీల ఏర్పాటు విషయంలోనే గొడవలు అయ్యాయి. కాంగ్రెస్ కాకుండా వేరే పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులకు కమిటీల్లో చోటు ఇవ్వడంపై ఘర్షణలు జరిగాయి. అలాంటి పంచాయితీలు కలెక్టర్ల దగ్గరకు వెళ్లిన సందర్భాలు ఉన్నాయి. కానీ.. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారమే కమిటీలు ఏర్పాటు చేస్తామని అధికారులు స్పష్టంగా చెబుతున్నారు. దీంతో లబ్ధిదారుల ఎంపికపై ఉత్కంఠ నెలకొంది.యాప్ ద్వారా సర్వే..ఇప్పటికే అన్ని జిల్లాల్లో యాప్ ద్వారా సర్వే నిర్వహిస్తున్నారు. 30 - 35 ప్రశ్నల ఆధారంగా వివరాలను సేకరించి.. ఆన్ లైన్ లో ఎంట్రీ చేస్తున్నారు. అన్ని కోణాల్లో వివరాలను క్రోడీకరించి అసలైన అర్హులకే స్కీమ్ ను వర్తింపజేయనున్నారు. గత ఏడాది డిసెంబర్ 28 నుంచి జనవరి 6 వరకు ప్రజా పాలన కార్యక్రమం చేపట్టిన సంగతి తెలిసిందే. గ్యారెంటీ పథకాల కోసం మొత్తం అందాయి.

న్యూస్-9 సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# ది ఐస్ బాక్స్ మర్డర్స్.. నేటికీ మిస్టరీగానే!

ఉన్మాద చర్యలు ఎప్పుడూ ప్రపంచాన్ని ఉలిక్కిపడేలా చేస్తాయి. నిర్ఘాంతపోయే నిజాలతో గజగజా వణికిస్తాయి. నెత్తుటిధారలతో చరిత్ర పేజీలను తడిపేస్తాయి. ఆ జాబితాలోనివే అమెరికాలోనే అతి భయంకరమైన ఐస్ బాక్స్ మర్డర్స్. సుమారు 56 ఏళ్లు దాటినా నేటికీ తేలని ఆ కథేంటో ఈ వారం మిస్టరీలో చూద్దాం. 1965, జూన్ 23.. చార్ల్స్ ఫ్రెడరిక్ రోజర్స్ అనే పేరు అమెరికా మొత్తం మారుమోగిన రోజు. అతడి ఫొటోలు నాటి పత్రికల మొదటి పేజీల్లో పడ్డాయి. మోస్ట్ పాపులర్‌గా కాదు మోస్ట్ వాంటెడ్ క్రిమినల్‌గా. అసలు ఎవరీ రోజర్స్.. అతడు చేసిన నేరమేంటీ?ఫ్రెడ్ క్రిస్టోఫర్, మరియా ఎడ్వినా.. దంపతులకు 1921 డిసెంబర్ 30న జన్మించాడు రోజర్స్. 1942 నాటికి హ్యూస్టన్ విశ్వవిద్యాలయంలో న్యూక్లియర్ ఫిజిక్స్‌లో బ్యాచిలర్ డిగ్రీ పొందాడు. రెండవ ప్రపంచ యుద్ధ సమయంలో యునైటెడ్ స్టేట్స్ నేవీలో పైలట్‌గా ఉంటూనే.. నేవల్ ఇంటెలిజెన్స్ కార్యాలయంలో గుఢచారిగానూ పనిచేశాడు. యుద్ధం తర్వాత తొమ్మిదేళ్ల పాటు షెల్ ఆయిల్‌కు భూకంప శాస్త్రవేత్త గా సేవలందించాడు. 1957లో ఎటువంటి సమాచారం ఇవ్వకుండానే ఆ ఉద్యోగాన్ని వదిలేశాడు. 'రోజర్స్ ఏడు భాషలను అనర్గళంగా మాట్లాగలడు. చాలా తెలివైనవాడు. చమురు, బంగారం వెలికి తియ్యడంలో ప్రత్యేకమైన ప్రతిభ ఉంది అతడికి' అనేది అతడి సన్నిహితుల మాట. 1963 తర్వాత రోజర్స్ నిరుద్యోగిగానే ఉన్నాడు. హ్యూస్టన్ లోని మాంట్రోస్ పరిసరాల్లో నివసిస్తున్న వృద్ధ తల్లిదండ్రులతో కలిసి జీవించేవాడు. అయితే తెల్లవారకముందే వెళ్లి.. అర్ధరాత్రికి తిరిగి వచ్చే రోజర్స్ అక్కడే ఉంటున్నాడనే విషయం చుట్టుపక్కల వాళ్లకూ్డా పెద్దగా తెలియదు.

ఏళ్లు గడిచాయి.. : 1965, జూన్ 23న ఫ్రెడ్ మేనల్లుడు మార్విన్.. ఆందోళనగా పోలీస్ స్టేషన్‌కి వెళ్లాడు. గత కొన్ని రోజులుగా తన అత్తా, మామ(ఫ్రెడ్, మరియా)ల నుంచి ఎలాంటి సమాచారం లేదని, ఫోన్ చేస్తే ఎత్తడం లేదని, ఇంటికి వెళ్తే తాళాలు వేసి ఉన్నాయని.. అసలే ముసలివాళ్లు.. ఏదైనా ప్రమాదంలో ఉన్నారేమోనని అనుమానంగా ఉందని, తక్షణమే వెతకాలని కోరాడు.దాంతో హ్యూస్టన్ పోలీసులు రంగంలోని దిగారు. మార్విన్‌ని తీసుకుని మాంట్రోస్ పరిసరాల్లో ఉన్న ఫ్రెడ్ ఇంటికి బయలుదేరారు సోదా చెయ్యడానికి. తలుపుమూసి ఉండటం చూసి.. బలవంతంగా తెరిచారు. తలుపు తీస్తే లోపలంతా సాధారణంగా ఉంది. ఎక్కడా ఏ అలికిడీ లేదు.



డైనింగ్ టేబుల్ మీద ఏవో వంటకాలు కనిపించాయి. చుట్టూ చూశారు పోలీసులు. ఒక్కొక్కరూ ఒక్కో గది వెతికారు. ఎక్కడా ఏమీ అసాధరణమైనవి కంటపడలేదు.మనుషులూ కనిపించలేదు. అందులో ఒక పోలీస్ ఆఫీసర్‌కి ఓ అనుమానం వచ్చింది. 'ఈ ఇంట్లో ఎన్నిరోజులుగా మనుషులు ఉండటం లేదు? రోజువారి అసవరాల కోసం ఏమైనా తెచ్చి పెట్టుకుంటున్నారా లేదా?' అనుకుంటూ ఫ్రిజ్ ఓపెన్ చేసి చూశాడు. ఫ్రిజ్ నిండా శుభ్రంగా కడిగిపెట్టిన మాంసం కనిపించింది. అడివి దున్న మాంసం కాబోలు అనుకుని తలుపు వెయ్యబోతుంటే.. కింద ఉండే ట్రాన్స్‌పరెంట్ కూరగాయల టబ్‌లో రెండు మనిషి తలలు కనిపించాయి. అవి ఎవరివో కాదు.. ఫ్రెడ్, మరియాలవే.
ఫ్రిజ్ డోర్ తీసిన ఆఫీసర్ నుంచి ఒక గావుకేక వినిపించింది. మిగిలిన వాళ్లు అతడి దగ్గరకు పరుగుతీశారు. అక్కడ పరిస్థితి చూసి గజగజా వణికారు. టాయిలెట్ ఫ్లష్ దగ్గర.. ఆ దంపతుల అవయవాలు తొలగించినట్లు ఆనవాళ్లు ఉన్నాయి. అవశేషాలు దొరికాయి. రోజర్స్ గదిలో రక్తంతో తడిసిన రంపాన్ని బయటికి తీశారు. అయితే ఆ రోజు నుంచి రోజర్స్ కనిపించలేదు. అసలు ఎక్కడున్నాడో ఈ ప్రపంచానికి తెలియలేదు. నేరం చేసింది ఎవరు? కన్నకొడుకే తల్లిదండ్రులను ఇంత కిరాతకంగా కడతేర్చాడా? అనే వార్తలు యావత్ అమెరికా వ్యాపించాయి. అంతకు రెండు రోజుల ముందే ఫ్రెడ్ దంపతులు హత్యకు గురైనట్లు రిపోర్ట్‌లు వచ్చాయి. రెండు రోజుల ముందంటే జూన్ 20న ఈ ఘోరం జరిగింది. అంటే ఆ రోజు ఫాదర్స్ డే కావడంతో ఈ వార్త మరింత సంచలనం అయ్యింది.శవపరీక్షల్లో ఫ్రెడ్(81), మారియా(72)లని తలపై సుత్తితో కొట్టి చంపినట్లు తేలింది. చనిపోయిన తర్వాతే ఫ్రెడ్ కాళ్లు, జననాంగాలు తొలగించారని, మారియా శరీరానికి నిప్పు పెట్టి, మిగిలింది ఫ్రిజ్‌లో దాచిపెట్టారని వెల్లడైంది. అయితే రోజర్స్.. సెంట్రల్ ఇంటెలిజెన్స్ ఏజన్సీ(సి.ఐ.ఏ)కి సంబంధించిన ఏజెంట్ అని.. మెక్సికో నగరంలో 'లీ హార్వే ఓస్వాల్డ్'గా చలామణీ అయ్యాడని.. చార్ల్స్ హారెల్సన్, ప్రెసిడెంట్ జాన్ ఎఫ్. కెన్నెడీల హత్యల్లో నిందితుడని, అతడి రహస్యాలు తెలుసుకున్నందుకే తల్లిదండ్రులను చంపేశాడని.. కథలు కథలుగా రాశారు కొందరు ఔత్సాహిక రచయితలు. అయితే ఈ వాదనను పలువురు విచారణాధికారులు కొట్టిపారేశారు.రోజర్స్ కోసం గాలింపు చర్యలు ఎంత ముమ్మరం చేసినా ఫలితం లేకపోయింది. చివరికి 1975లో ఈ కేసు విచారిస్తున్న న్యాయమూర్తి.. చట్టప్రకారం రోజర్స్ చనిపోయాడని ప్రకటించడంతో ఈ కేసు అధికారికంగా ముగిసింది. కోల్డ్ కేసుల సరసన చేరిపోయింది. ఫోరెన్సిక్ అకౌంటెంట్ హ్యూస్టన్, అతడి భార్య మార్తా ఈ కేసు దర్యాప్తులో కీలక విషయాలు వెల్లడించారు. రోజర్స్ తల్లిదండ్రులను హత్య చేసిన తరవాత తను కూడా హొండురాస్ అనే ప్రాంతంలో హత్యకు గురయ్యాడని, సీ.ఐ.ఏ సిబ్బందితో అతడికి సన్నిహిత సంబంధాలు ఉండేవని నిర్ధారించారు. మరోవైపు ఫ్రెడ్ దగ్గర పని చేసే తోటమాలి మాటల ప్రకారం.. రోజర్స్ ఎప్పుడూ తల్లిదండ్రులను ఏడిపిస్తూనే ఉండేవాడని, దుర్భాషలాడి బాధపెట్టేవాడని.. జూదం, దొంగతనం అంటూ చట్టవిరుద్ధమైన పనులకు తెగబడేవాడని, చాలా సార్లు ఫ్రెడ్ దగ్గర డబ్బులు దొంగలించాడని చెప్పాడు. అంతేకాదు రోజర్స్ ముందే ప్లాన్ చేసుకుని తల్లిదండ్రుల్ని చంపి ఉంటాడని, ఎవరో నమ్మకమైన స్నేహితుల సాయంతోనే దొరక్కుండా తప్పించుకోగలిగాడని, చివరికి హొండురాస్‌లో మైనర్ల వేతనాల వివాదంలో హత్యకు గురయ్యి ఉంటాడని అభిప్రాయపడ్డాడు. ఇదే కథనాన్ని బేస్ చేసుకుని 'ది ఐస్ బాక్స్ మర్డర్స్' అనే పుస్తకం కూడా వచ్చింది. అయితే అన్ని అనుమానాలు, అంచనాలే కానీ అసలు ఏం జరిగిందో చెప్పేవాళ్లు లేకపోవడంతో ఈ కేసు నేటికీ మిస్టరీగానే మిగిలిపోయింది.

## పసిబిడ్డకు సీసాతో పాలు పడుతున్నారా?

సాధ్యమైనంత వరకు బిడ్డకు తల్లిపాలే పట్టాలి. నిజానికి అవే చాలా మంచివి. అయితే తల్లికి పాలు పడని సందర్భాల్లో మాత్రం పోత పాలు ఇవ్వవచ్చు. ఇవి రెండు రకాలుగా ఉంటాయి.
పాడి పశువుల పాలు : ఆవు, గేదె, మేక వంటి పాడి పశువుల పాలు ఇవ్వవచ్చు.
డబ్బా పాలు : పిల్లల కోసం ఉద్దేశించి అమ్మే పాల పౌడర్‌ను ఉపయోగించి కలిపి ఇచ్చేవి. పాడి పశువుల పాలైనా లేదా డబ్బాపాలైనా సీసా సహాయంతో ఇస్తారు. ఇలా సీసాతో పాలు పట్టాల్సివచ్చినప్పుడు పాటించాల్సిన కొన్ని జాగ్రత్తలివి...
ముందుగా సీసాను, పాల పీకను సబ్బు నీళ్లతో శుభ్రంగా కడగాలి.
పాల సీసాను పదినిమిషాల పాటు మరిగే నీళ్లలో ఉంచాలి. అలాగే పాల పీకను కనీసం రెండు నిమిషాల పాటు వెడి నీళ్లలో మరగనివ్వాలి.
బిడ్డకు పాలు పట్టే సమయంలో సరైన విధంగా పట్టాలి.
అంటే బిడ్డను ఒళ్లో పడుకోబెట్టి పాలు ఇవ్వాలి. అలాగే.. పాలు పట్టాక బిడ్డను వెంటనే పడుకోబెట్టకూడదు.
పాలు పట్టగానే బిడ్డను మొదట భుజంపై వేసుకుని నెమ్మదిగా తట్టాలి. ఇలా తేన్పు వచ్చే వరకు తట్టాలి.
సీసాలో పాలు తాగించే సమయంలో ఒకసారి తాగాక మిగిలిన పాలను తప్పక పారబోయాలి.
బిడ్డ నిద్రపోయే సమయంలో పాలు తాగించకూడదు.

## ఇదే అతి పె..ద్ద.. గోల్డ్ మైనింగ్! ఏటా లక్షల కిలోల బంగారం తవ్వుతారట..

నెవాడా గోల్డ్ మైనింగ్: బంగారానికి పసిడి, సువర్ణం, సురభి, కాంచనం, హిరణ్యం.. వంటి అనేక పేర్లున్నాయి. ఏ పేరుతో పిలిచినా పుత్తడి లోహం మాత్రం చాలా విలువైనది. అంత విలువైన బంగారంతో తయారుచేసిన కనకాభరణాలంటే మోజు పడనివారంటూ ఉండరేమో! బంగారం ఆకర్షణీయంగా ఉండటమేకాకుండా విలువకూడా అదే స్థాయిలో ఉం టుంది. ఇక మనదేశంలో ఐతే బంగారాన్నిఏకంగా ఆస్తిగా భావి స్తారు. ఇంత విలువైన బంగారం గనుల నుంచి లభ్యమౌతుందనే విషయం అందరికీ తెలిసిందే. ఐతే ప్రపంచంలోనే అత్యధికం బంగారం ఏక్కడ లభ్యమౌతుంది? అక్కడ ఎంత బంగారం వెలికితీస్తున్నారో? దాని విలువ ఎంతుంటుందో?.. ఎప్పుడైనా ఆలోచించారా! ఆ విశేషాలు మీ కోసం..



అతిపెద్ద గోల్డ్ మైన్.. ప్రపంచదేశాలకు ఎగుమతి..ప్రపంచవ్యాప్తంగా ఎన్నో గనుల నుంచి బంగారం లభ్యమవుతున్నా.. అత్యధిక బంగారాన్ని మాత్రం నెవాడా బంగారం గని నుంచే లభ్యమవుతుంది. ఎందుకంటే ఇది ప్రపంచంలోనే అతిపెద్ద గోల్డ్ మైన్. అమెరికాలోని నెవాడా సిటీలో ఈ బంగారం గని ఉంది. ఈ బంగారం గని సంవత్సరానికి లక్షల కిలోల బంగారాన్ని ఉత్పత్తి చేస్తుంది. ప్రపంచంలోని అన్ని దేశాలకు ఇక్కడి నుంచి బంగారం ఎగుమతి అవుతుంది. అంటే ఈ బంగారం గని ద్వారా ఏటా ఎన్ని కోట్ల రూపాయల ఆదాయం వస్తుందో అంచనా వేయండి.ఇప్పటివరకు ఎంత బంగారం తవ్వారంటే..వరల్డ్ గోల్డ్ కౌన్సిల్ డేటా ఆధారంగా 'స్టాటిస్టా' రూపొందించిన జాబితా ప్రకారం నెవాడా బంగారం గని నుంచి ప్రతీ ఏట 1 లక్ష 70 వేల కిలోల వరకు బంగారం తవ్వబడుతుంది. దాదాపుగా ఆరు వందల కోట్ల రూపాయల విలువైన బంగారం ఎగుమతి అవుతుందట. 1835 నుండి 2017 వరకు నెవాడా దాదాపుగా 20,59,31,000 ట్రాయ్ ఔన్సుల బంగారాన్ని ఉత్పత్తి చేసిందని ఆ నివేదిక వెల్లడించింది. ఇంకో ఆసక్తికరమైన విషయం ఏంటంటే.. మొత్తం ప్రపంచ జనాభాలో 5 శాతం ఇక్కడే ఉన్నారని కొంతమంది నిపుణులు చెబుతున్నారు. ఏదిఏమైనా పసుపు రంగులో మెరిసిపోయే బంగారం చూడటానికే కాదు... దాని విశేషాలు వినడానికి కూడా చాలా గమ్మత్తుగా ఉ?న్నాయి కదా!!



# పత్తిలో లాభదాయకంగా అంతర పంటల సాగు

**3 ఎకరాల్లో పత్తి సాళ్ల మధ్య కంది, పెసర, వేరుశనగ, మిరప, ఉల్లితో పాటు కూరగాయల ప్రకృతి సాగు**

**30 క్వింటాళ్ల పత్తితోపాటు 4 క్వింటాళ్ల పెసలు, 4 క్వింటాళ్ల కందులు, 1 క్వింటా వేరుశనగ, కూరగాయల దిగుబడి**

**మూడెకరాలకు పెట్టుబడి రూ. 50 వేలు, నికరాదాయం రూ. 2.6 లక్షలు సన్నకారు రైతు మహేశ్వరరెడ్డి విజయగాథ**

తోటి రైతులు రసాయనాలు వాడి కేవలం పత్తిని ఎకరానికి 8 క్వింటాళ్లు పండిస్తుంటే.. వీరంరెడ్డి మహేశ్వరరెడ్డి (43) అనే రైతు ప్రకృతి వ్యవసాయంలో 10 క్వింటాళ్ల పత్తితో పాటు అదనంగా కూరగాయలు, పప్పుధాన్యాలను సాగు చేస్తూ అధిక దిగుబడి, అధిక నికరాదాయం పొందటంతోపాటు తెలివిగా భూసారాన్ని కూడా పెంచుకుంటున్నారు. కర్నూలు జిల్లా గూడూరు మండలం పెంచికలపాడు గ్రామానికి చెందిన ఆయన పదో తరగతి తర్వాత వ్యవసాయాన్ని వృత్తిగా చేపట్టారు. తమ మూడెకరాల వర్షాధార రేగడి భూమిలో రసాయనిక వ్యవసాయానికి స్వస్తి చెప్పి, ఐదేళ్లుగా ప్రకృతి వ్యవసాయం చేస్తూ విశేషంగా రాణిస్తున్నారు. మహేశ్వరరెడ్డి పొలం ప్రకృతి వ్యవసాయ ప్రదర్శన క్షేత్రంగా మారిపోయింది. తరచూ 'పొలంబడి' నిర్వహిస్తున్నారు. మొదట ఏడాది ఒక ఎకరంలో పత్తితోపాటు జొన్న, శనగ అంతర పంటలుగా ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో సాగు చేశారు. ఈ ఏడాది 3 ఎకరాల భూమిలో 8 బీటీ పత్తి సాళ్లకు 1 కంది సాలు వేశారు. సాళ్ల మధ్య 3.5 అడుగుల దూరం ఉంటుంది. అంతర పంటలుగా వేరుశనగ, కంది,పెసర, మిరప, ఉల్లి, సొర. బీర, బెండ. గోంగూరు, పాలకూర, చుక్కకూర సాగు చేశారు. పెంచుకుంటున్న నాటు ఆవు పేడ, మూత్రంతో ద్రవ, ఘన జీవామృతాలను, కషాయాలను తయారు చేసుకొని వాడుతున్నారు. పత్తి ఎకరాకు సగటున 10 క్వింటాళ్ల దిగుబడి వచ్చింది. క్వింటా పత్తి రూ. 8 వేలకు గ్రామంలోనే అమ్ముతున్నారు. పత్తి ద్వారా రూ. 2.40 లక్షల వరకు ఆదాయం వస్తోంది. 4 క్వింటాళ్ల పెసర దిగుబడి వచ్చింది. క్వింటా రూ. 8 వేల చొప్పున రూ. 32 వేలకు అమ్మారు. కంది కాపును బట్టి నాలుగు క్వింటాళ్ల కందులు అవుతాయని, రూ. 25 వేల వరకు ఆదాయం రావచ్చని రైతు ధీమా వ్యక్తం చేస్తున్నారు. వేరుశనగ, మిరప కాయలు, కూరగాయలు, ఆకుకూరల ద్వారా మరో రూ.10 వేల వరకు ఆదాయం వచ్చింది. మహేశ్వరరెడ్డితో పాటు తల్లి, భార్య కూడా రోజూ పని చేస్తారు. పత్తి తీతకు తప్ప కూలీలను పిలవరు. మూడు ఎకరాలకు కలిపి రూ. 50 వేల వరకు పెట్టుబడి అయ్యింది. రూ. 3.10 లక్షల ఆదాయంలో రూ. 2.60 లక్షల నికరాదాయం పొందటం విశేషం. సాధారణంగా పత్తి పంట పూర్తి అయిన తర్వాత కట్టెను కాల్చివేస్తారు. మహేశ్వరరెడ్డి ట్రాక్టర్‌కు అమర్చిన యంత్రం ద్వారా పత్తి కట్టెను 2 అంగుళాల ముక్కలుగా చేసి నేలపై ఆచ్ఛాదనగా వేస్తున్నారు. ఆ తర్వాత దుక్కి చేసినప్పుడు అవి భూమిలో కలిసి కుళ్లి పొలానికి సేంద్రియ ఎరువుగా ఉపయోగపడుతున్నాయి. ప్రతి ఏటా ఎకరాకు 400 కిలోల ఘన జీవామృతం వినియోగిస్తారు. 15 రోజులకోసారి ఎకరానికి 500 లీటర్ల ద్రవ జీవామృతం పోస్తున్నారు. పత్తి కట్టె, ఘన, ద్రవ జీవామృతాలే భూమిని సారవంతం చేస్తూ సిరులు కురిపిస్తున్నాయని మహేశ్వరరెడ్డి సంతోషంగా చెబుతున్నారు. పంటలకు చీడపీడలు, పురుగుల బెడదను తగ్గించుకునేందుకు ఖర్చు లేని సమగ్ర సస్య రక్షణ మార్గాలు అనుసరిస్తుండటం విశేషం. పసుపు, తెలుపు, నీలం జిగురు అట్టలు ఎకరాకు 10-15 వరకు వినియోగిస్తున్నారు. లింగాకర్షక బుట్టలు ఏర్పాటు చేశారు. పంగల కర్రలు పాతడం వల్ల వాటిపై పక్షులు వాలి పురుగులను తినేస్తున్నాయి. పొలం చుట్టూ మూడు వరుసలు ఎర పంటగా జొన్న వేశారు. అప్పుడప్పుడూ వేప గింజల కషాయలు, నీమాస్త్రం ఉపయోగిస్తుండటం వల్ల చీడపీడల బెడద లేకుండా పోయింది. పత్తి వంటి వాణిజ్య పంటను సైతం తక్కువ ఖర్చుతో సాగు చేస్తూ స్థిరంగా నికరాదాయం పెంచుకోవచ్చని నిరూపిస్తున్న మహేశ్వరరెడ్డి ఆదర్శ ప్రాయుడు. – జి.శ్రీనివాసులు, కర్నూలు (అగ్రికల్చర్)



**దిగుబడితోపాటు నికరాదాయమూ ఎక్కువే!**

ప్రకృతి వ్యవసాయం మొదటి రెండేళ్లు దిగుబడి అంతంత మాత్రంగానే ఉన్నా తర్వాత మెరుగైంది. పత్తిలో అంతర పంటలు చాలా రకాలు వేస్తున్నాం. కుటుంబం అంతా పని చేస్తాం. కూరగాయలు, పప్పులు కూడా పండించుకొని తింటున్నాం. గత ఏడాది కాలం కలసి వచ్చి ఎకరానికి 14 క్వింటాళ్ల పత్తి దిగుబడి వచ్చింది. ఈ ఏడాది వర్షాలు ఆలస్యం కావటంతో జూలైలో విత్తటం వల్ల పత్తి ఎకరాకు సగటున 10 క్వింటాళ్ల దిగుబడి వచ్చింది. అయితే, ఈ ఏడాది పత్తి ధర బాగుండటం వల్ల ఆదాయం బాగుంది.కెమికల్ వాడనందున పెసరకు మంచి రేటు వచ్చింది. మూడెకరాలకు రూ. 2.60 లక్షల వరకు నికరాదాయం వచ్చింది. భూసారం పెరిగింది. మట్టి మెత్తబడింది. కొద్ది పాటి వర్షం పడినా చాలా రోజుల పాటు బెట్టకు రాకుండా తేమ నిలుస్తోంది. రసాయనాలు వాడే మిగతా రైతులు ఒక్క పత్తి పంటే వేస్తారు. వారికి ఖర్చు నా కన్నా రూ.5-6 వేలు ఎక్కువే అయ్యింది. ఎకరాకు 8 క్వింటాళ్ల పత్తి పండింది. ప్రకృతి వ్యవసాయం నా కుటుంబానికి ఎంతో సంతోషాన్నిస్తోంది. వి.మహేశ్వరరెడ్డి (99488 43247), పెంచికలపాడు, గూడూరు మం., కర్నూలు జిల్లా

**ఎఫ్.పి.ఓ.ల ఆదాయ మార్గాలపై ఆన్‌లైన్ శిక్షణ**

రైతు ఉత్పత్తిదారుల సంఘాల (ఎఫ్.పి.ఓ.ల) పుస్తక నిర్వహణ, ఆదాయ మార్గాలపై ఎఫ్.పి.ఓ.ల నిర్వాహకులకు సికింద్రాబాద్‌కు చెందిన వాటర్ లైవ్‌లీహుడ్ ఫౌండేషన్ శిక్షణ ఇవ్వనుంది. 2022 జనవరి 28, 29 తేదీల్లో ఆన్‌లైన్‌లో నిర్వహించనున్న ఈ శిక్షణ పొందగోరే వారు ముందుగా తమ పేర్లను నమోదు చేసుకోవాలి. ఫీజు, తదితర వివరాలకు.. ఫోన్: 93988 81341, వాట్సప్: 99124 22572.

**18న పుట్టగొడుగుల పెంపకంపై శిక్షణ**

పుట్టగొడుగుల పెంపకంపై ఈ నెల 18 (శనివారం) రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్‌మెట్ మండలం తారామతిపేట దగ్గర గల నాగరత్నం నాయుడు వ్యవసాయ క్షేత్రంలో రైతునేస్తం ఫౌండేషన్ శిక్షణ ఇవ్వనుంది. రాజమండ్రికి చెందిన ప్రముఖ పుట్టగొడుగుల రైతు కొప్పుల శ్రీలక్ష్మి శిక్షణ ఇస్తారు. ముందుగా పేర్లు నమోదు చేయించుకోవాలి. ఫీజు, రిజిస్ట్రేషన్ తదితర వివరాలకు 98493 12629, 70939 73999.

## చీమల రక్తం అందుకే ఎర్రగా ఉండదట..!



చురుక్ మని కుట్టి పుసుక్కున జారుకునే చీమలను... ఒక్కోసారి దొరకపుచ్చుకుని కసితీర నలిపి అవతలేస్తాం కూడా!! కానీ మనుషుల రక్తం తాగే చీమల్లో కూడా రక్తం ఉంటుందా? ఒకవేళ ఉంటే ఏ రంగులో ఉంటుంది? ఇలాంటి అనుమానాలు ఎప్పుడైనా వచ్చాయా? మీ ప్రశ్నలకు సమాధానాలు ఇవిగో..చీమల్లో రక్తం ఉంటుంది. ఐతే అది ఎరుపు రంగులోకాకుండా పసుపు పచ్చరంగులో ఉంటుంది. దీనిని హేమోలింఫ్ అని అంటారు. మిడతలు, నత్తల వంటి వర్టిబ్రేట్స్ (వెన్నెముక ఉండే జంతువులు – సకశేరుకాలు)లో ఈ విధమైన రక్తం ఉంటుంది. ఈ ద్రవంలో ఎర్ర రక్తకణాలు లేకపోవటం వల్ల తెల్లగా కనిపిస్తుంది. చీమలు వంటి ఇతర కీటకాల్లో అమైనో యాసిడ్స్ అధికంగా ఉండటమే అందుకు కారణమట.వీటి రక్త ప్రసరణ వ్యవస్థ కూడా భిన్నంగా ఉంటుంది. మనుషుల్లో రక్తం సిరలు, ధమనుల్లో ప్రవహిస్తుంది. ఐతే కీటకాల్లో మాత్రం ధమనులు ఉండవు కానీ శరీరమంతా స్వేచ్ఛగా ఏ దిశలోనైనా రక్తం ప్రవహిస్తుంది. అందువల్లనే చీమలు ఎటువంటి వాతావరణంలోనైనా సులభంగా జీవించగలవు. ఎర్ర రక్త కణాల్లో హిమోగ్లోబిన్ ఉన్నట్లే, హిమోలింఫ్ లోపల హిమోసైనిన్ ఉంటుంది.రక్తం – హిమోలింఫ్ మధ్య గుమనించదగిన ముఖ్యమైన వ్యత్యాసం ఏమిటంటే.. మనుషుల్లోనైతే రక్తం ద్వారా ఆక్సిజన్ శరీరం అంతటా వ్యాపిస్తుంది. కీటకాల్లో ఉండే హేమోలింఫ్ ఆక్సిజన్‌ను శరీరం అంతటా వ్యాపింపచేయదు. వీటి శరీరాలకు స్పిరాకిల్స్ అని పిలువబడే చిన్న చిన్న రంధ్రాల ద్వారా శ్వాస తీసుకుంటాయి. ఈ రంధ్రాలు ఎర్ర రక్త కణాలతో పనిలేకుండా నేరుగా క్రిమి అవయవాలకు ఆక్సిజన్ చేరవేస్తుంటాయి.

## తక్కువ ప్యాకేజీ.. జమ్మూ కశ్మీర్ వెళ్లొస్తారా..?



**హైదరాబాద్:** పర్యాటకులకు స్వర్గధామమైన జమ్మూ కశ్మీర్ తిరిగి ద్వారాలు తెరుచుకుందని, కోవిడ్ అనంతరం అన్ని పర్యాటకుల ప్యాకేజీలను పునరుద్ధరించి నట్లు జమ్మూ కశ్మీర్ పర్యాటక శాఖ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ అన్సునల్ హాఖ్ చిస్తి తెలిపారు. పర్యాటక రంగంపై ఆధారపడిన జమ్మూ కశ్మీర్ 95 శాతం కోవిడ్ వ్యాక్సినేషన్ పూర్తయిందని, కోవిడ్ అనంతరం పునరుద్ధరించిన ప్యాకేజీల్లో ఇప్పటి వరకు పర్యాటకులు సందర్శించలేకపోయిన అనేక ప్రాంతాలు ఉన్నాయని ఆయన తెలిపారు. నగరంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాజౌరి, జమ్మూ టూరిజం డెవలప్‌మెంట్ అథారిటీ సీఈవో వివేక్ పూరీతో కలిసి పాల్గొన్నారు.రానున్న మూడు నెలల్లో 75 వేడుకలను జమ్మూ కశ్మీర్‌లో ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. పర్యాటకులకు భద్రత, రక్షణ ఉంటుందని, భయాందోళనలు లేకుండా స్వేచ్ఛగా పర్యటించవచ్చని చెప్పారు. తెలుగు సినిమా షూటింగ్‌ల కోసం జమ్మూ, కశ్మీర్, లేహ్, లద్దాక్ తదితర ప్రాంతాల్లో అద్భుతమైన పర్యాటక స్థలాలు ఉన్నాయన్నారు. ప్రస్తుతం తగ్గింపు ధరలతో ప్యాకేజీలను అందజేస్తోందన్నారు. సాజిద్ కిర్మాని, వాల్మీకి హరికృష్ణ పాల్గొన్నారు.

## టీటీడీ కీలక నిర్ణయం.. తిరుమల విజన్-2047 రూపకల్పనకు ఏజెన్సీల నుంచి ప్రతిపాదనలు ఆహ్వానం



**తిరుమల :** టీటీడీ బోర్డు కీలక నిర్ణయం తీసుకుంది. స్వర్ణాంధ్రా విజన్-2047కు అనుగుణంగా తిరుమలలో ప్రణాళికాబద్ధమైన అభివృద్ధి, పర్యావరణ నిర్వహణ, వారసత్వ పరిరక్షణపై దృష్టి సారించే ప్రణాళికతో ' తిరుమల విజన్- 2047 ప్రారంభించింది. ఈ లక్ష్యాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు ప్రఖ్యాత ఏజెన్సీలను ఆహ్వానిస్తూ ప్రతిపాదనల కోసం ఆర్ఎఫ్‌పీని విడుదల చేసింది.తిరుమల అభివృద్ధిలో సాంప్రదాయాన్ని, ఆధునికతతో సమతుల్యం చేసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించిన మేరకు టీటీడీ లక్ష్యాలను నిర్దేశించుకుంది. తిరుమల విజన్ 2047 లక్ష్యాలను చేరుకునేందుకు, పట్టణ ప్రణాళిక, ఆర్కిటెక్చర్, ఇంజినీరింగ్, వారసత్వ పరిరక్షణ, పర్యావరణ నిర్వహణపై ప్రత్యేక నైపుణ్యం కలిగిన ఏజెన్సీల నుంచి ప్రతిపాదనలను టీటీడీ ఆహ్వానిస్తోందని ఒక ప్రకటనలో వెల్లడించారు. ?
తిరుమల అభివృద్ధిపై దీర్ఘకాలిక ప్రణాళి కలను సిద్ధం చేయడం, ప్రస్తుత, భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకుని జోనల్ అభివృద్ధి ప్రణాళికను సవరించడం, తిరుమల పవిత్రతను కాపాడుతూ భక్తుల సౌకర్యాలను మెరు గుపరచడానికి భవిష్య వ్యూహాలను రూపొందించడం లాంటి ప్రణాళిక రూపకల్పన కోసం కన్సల్టె ంట్‌ను ఆహ్వానిస్తున్నట్లు వెల్లడించారు.మూడు వారాల్లోగా ఆసక్తి గల ఏజెన్సీల నుంచి ప్రతిపా దనలను కోరుతున్నట్లు టీటీడీ వివరించారు. ఇలాంటి భారీస్థాయి పట్టణ ప్రణాళిక, మౌ లిక సదుపాయాల ప్రాజెక్టులలో ఏజెన్సీలకు ముందస్తు అనుభవం తప్పనిసరిగా ఉండాలని సూచించింది.

## చర్లపల్లి జైలు నుంచి విడుదలైన పట్నం నరేందర్ రెడ్డి



**హైదరాబాద్ :** కొడంగల్ మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నేత పట్నం నరేందర్ రెడ్డి చర్లపల్లి జైలు నుంచి గురువారం రాత్రి విడుదల అయ్యారు. జైలు నుంచి విడుదలైన పట్నం నరేందర్ రెడ్డికి బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు, అభిమానులు ఘన స్వాగతం పలికారు. ఇక పట్నం నరేందర్ రెడ్డి విజయ సంకేతం చూపుతూ.. పార్టీ కేడర్‌లో జోష్ నింపారు.వికారాబాద్ జిల్లా లగచర్లలో అధికారులపై దాడి చేశారన్న అభియోగాల కేసులోఅరెస్టయి, జ్యుడీషియల్ రిమాండ్‌లో ఉన్న కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డితో పాటు 24 మంది రైతులకు నాంపల్లి స్పెషల్ కోర్టు బెయిల్ మంజూరు చేసిన సంగతి తెలిసిందే. నవంబర్ 11న ఫార్మా విలేజ్ పేరుతో జిల్లా కలెక్టర్, ఇతర అధికారులు భూసేకరణలో భాగంగా ప్రజాభిప్రాయ సేకరణ కోసం లగచర్ల వెళ్లారు. కార్యక్రమాన్ని రైతులు అడ్డుకున్నారు. రైతులు తమపై దాడి చేశారంటూ కొందరు అధికారులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. అదేరోజు అర్ధరాత్రి పోలీసులు ఐదు గ్రామాల్లో దొరికిన వారిని దొరికినట్టుగా అరెస్టు చేశారు.ఆనాటి నుంచి ఆ 5 గ్రామాలు నిర్మానుష్యంగా మారి, బాధిత కుటుంబాల రోదనలు మిన్నంటాయి. నాంపల్లి స్పెషల్ కోర్టు బుధవారం బెయిల్ మంజూరు చేయడంతో బాధితులు, వారి కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తంచేశారు. ఎట్టకేలకు న్యాయం గెలిచిందని, ఇందుకు సహకరించిన అందరికీ ధన్యవాదాలు తెలిపారు. కొడంగల్ నియోజకవర్గంలోని రోటిబండతండా, పులిచెర్లకుంటతండా, లగచర్ల, హకీంపేట, పోలేపల్లి గ్రామాల్లో బీఆర్ఎస్ శ్రేణులు, రైతులు సంబురాలు చేసుకున్నారు. నారాయణపేట జిల్లా మద్దూరు, కోస్గి పట్టణాల్లో బీఆర్ఎస్ నాయకులు రోడ్లపైకి చేరి పటాకులు కాల్చారు.

## తిరుమలలో తెలంగాణ భక్తులపై టీటీడీ బోర్డు నిర్లక్ష్యం : మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ ధ్వజం



**అమరావతి :** బీఆర్ఎస్ మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ గురువారం తిరుమలను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారిని దర్శించుకుని మొక్కులను చెల్లించుకున్నారు. ఆలయం బయట ఆయన మీడియాతో మాట్లాడుతూ తిరుమలలో టీటీడీ అవలంభిస్తున్న వైఖరిని తప్పుబ ట్టారు. దర్శనాలు, గదుల కేటాయింపులో తెలంగాణ భక్తులను నిర్లక్ష్యం చేస్తుందని ధ్వజమెత్తారు. రెండు రాష్ట్రాల మధ్య ఉన్న ఏకైక అనుసంధానం తిరుమలేనని పేర్కొన్నారు. గడచిన పది సంవత్సరాల తరువాత ఇరురాష్ట్రాల ప్రజలను టీటీడీ సమానంగా చూడడం లేదని ఆరోపించారు.తిరుమలలో సామాన్యులకు, రాజకీయ నాయకులకు, వీఐపీలకు ఇచ్చే గౌరవంలో చాలా వ్యత్యసం కనబడుతుందని విమర్శించారు. అనుభవం ఉన్న చంద్రబాబు వీటిని గుర్తించి సరిచేయవలిసి అవసరం ఉందని సూచించారు. తెలంగాణలో ఎక్కువగా లబ్దిపొందింది ఆంధ్రవారేనని, కాంట్రాక్టర్లు, బిల్డర్లు వాళ్లే ఉన్నారని, ఆర్థికంగా బలపడ్డవారిలో ఆంధ్రవారే ఎక్కువగా ఉన్నారని వెల్లడించారు.

## యూజీసీ నెట్ పరీక్షల షెడ్యూల్ విడుదల

**హైదరాబాద్ :** యూజీసీ నెట్ డిసెంబర్ 2024 కు సంబంధించి మరో ముఖ్యమైన అప్డేట్ వచ్చేసింది. పరీక్షల పూర్తి షెడ్యూల్ విడుదలైంది. ఈమేరకు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ వివరాలను ప్రకటించింది.తాజాగా ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం 2025 జనవరి 3 నుంచి ప్రారంభమవుతాయి. జనవరి 16వ తేదీతో ముగుస్తాయి. ప్రతి రోజూ రెండు సెషన్లు ఉంటాయి. పరీక్షలు ప్రారంభమయ్యే ఎనిమిది రోజుల ముందు హాల్ టికెట్లు అందుబాటులో వస్తాయి. భారతీయ విశ్వవిద్యాలయాలు, కళాశాలల్లో 'జూనియర్ రీసెర్చ్ ఫెలోషిప్ మంజూరు, అసిస్టెంట్ ప్రొఫెసర్ గా నియామకం, పీహెచ్డీలో ప్రవేశం కోసం భారతీయ పౌరల అర్హతను నిర్ణయించడానికి యూజీసీ -నెట్ నిర్వహిస్తారు.యూజీసీ నెట్ 2024కు సంబంధించి ఏమైనా సందేహాలు ఉంటే 011-40759 000 నెంబర్ ను సంప్రదించవచ్చని ఎన్టీఏ సూచించింది. లేదా పరీక్ష తేదీలు వంటి వివరాలను అభ్యర్థులు యూజీసీ అధికారిక తెలుసుకోవచ్చు. పరీక్షలు పూర్తి అయిన తర్వా త ప్రాథమిక కీలను ప్రకటించి తుది ఫలితాలను వెల్లడిస్తారు.ఇక యూ జీసీ నెట్ జూన్ రీ ఎగ్జామ్ ఆగస్టు 21, 22, 23, 27, 28, 29, 30, సెప్టెంబర్ 2, 3, 4, 5 తేదీల్లో జరిగింది. మొత్తం 11,21,225 మంది అభ్యర్థులు పరీక్షకు రిజిస్టర్ చేసుకోగా వారిలో 6,84,224 మంది మాత్రమే హాజరయ్యారు. 4,37,001 మంది అభ్యర్థులు రీ టెస్ట్ కు గైర్హాజరయ్యారని నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ వెల్లడించింది. ఈ పరీక్షలో జూనియర్ రీసెర్చ్ ఫెలోషిప్ 4,970 మంది, అసిస్టెంట్ ప్రొఫెసర్ కు 53,694 మంది, పీహెచ్ డీ ప్రవేశాలకు 1,12,070 మంది అర్హత సాధించారు.


राष्ट्रीय परीक्षा एजेंसी
National Testing Agency
Excellence in Assessment
(उच्चतर शिक्षा विभाग, शिक्षा मंत्रालय, भारत सरकार के तहत एक स्वायत्त संगठन)
(An Autonomous Organization under the Department of Higher Education, Ministry of Education,
PUBLIC NOTICE
19 December 2024
Subject: Examination Schedule of UGC - NET December 2024
The National Testing Agency (NTA) will conduct UGC – NET Decemb
of Junior Research Fellowship and appointment as Assistant Profess

# 23 ఏళ్ల తర్వాత కేయూకు ఎడ్‌సెట్ నిర్వహణ బాధ్యతలు.. కారణం ఏంటో తెలుసా?

**హైదరాబాద్ :** కాకతీయ యూనివర్సిటీకి దాదాపు 23 ఏళ్ల తర్వాత ఎడ్‌సెట్ నిర్వహణ బాధ్యతలు మళ్లీ అందాయి. రాష్ట్ర స్థాయి ప్రవేశ పరీక్షల నిర్వహణను వివిధ యూనివర్సిటీలకు కేటాయిస్తూ.. తెలంగాణ ఉన్నత విద్యా మండలి తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. గతంలో 1997, 98, 99, 2001, 2002 సంవత్సరాల్లో ఐదుసార్లు కాకతీయ యూనివర్సిటీ విద్యా విభాగం ప్రొఫెసర్ గంటా రమేష్.. ఎడ్‌సెట్ కన్వీనర్‌గా బాధ్యతలు నిర్వర్తించారు.తాజాగా కేయూ ఫిజిక్స్ డిపార్ట్‌మెంట్ ప్రొఫెసర్ వెంకట్రామిరెడ్డిని ఎడ్‌సెట్ కన్వీనర్‌గా నియమించారు. కాకతీయ యూనివర్సిటీ ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్‌లో రెగ్యులర్ అధ్యాపకులు లేరు. ఒకరు ఒప్పంద, ఏడుగులు గెస్ట్, ముగ్గురు తాత్కాలిక అధ్యాపకులు మాత్రమే ఉన్నారు. దీంతో ఎడ్‌సెట్ నిర్వహణ బాధ్యతను సీనియర్ ప్రొఫెసర్ వెంకట్రామి రెడ్డికి అప్పగించారు.అపార అనుభవం..ప్రొఫెసర్ వెంట్రామి రెడ్డికి మూడున్నర దశాబ్దాల బోధన అనుభవం ఉంది. ఆయన గతంలో




రిజిస్ట్రార్‌గా, పరీక్షల నియంత్రణ అధికారిగా, హాస్టల్ సంచాలకుడిగా, సైన్స్ డిపార్ట్‌మెంట్ డీన్‌గా పాఠ్య ప్రణాళిక అధ్యక్షుడిగా, పీజీ కాలేజీ ప్రిన్సిపల్‌గా పనిచేశారు. దీంతో వెంకట్రామి రెడ్డిని కన్వీనర్‌గా నియమించినట్లు తెలిసింది.ఐసెట్ నిర్వహణ తొలగింపు..గత 13 ఏళ్లుగా ఐసెట్ నిర్వహణ బాధ్యతలను కాకతీయ యూనివర్సిటీ నిర్వహిస్తోంది. కానీ.. గతేదాడి నిధుల దుర్వినియోగం ఆరోపణలు వచ్చాయి. దీంతో తెలంగాణ ఉన్నత విద్యా మండలి కీలక నిర్ణయం తీసుకుంది. ఈ ఏడాది ఐసెట్ నిర్వహణ బాధ్యతలను కేయూకు ఇవ్వలేదు. మహాత్మా గాంధీ విశ్వ విద్యాలయానికి అప్పగించింది. ఈ నేపథ్యంలో.. ఎడ్‌సెట్ నిర్వహణ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలని వర్సిటీ అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ఎడ్‌సెట్‌కు తెలంగాణలో డిమాండ్ ఉంటుంది. ఈ పరీక్షకు భారీ సంఖ్యలో దరఖాస్తు చేసుకుంటారు. బీఈడీ కోర్సులకు అర్హత సాధించిన అభ్యర్థులను షార్ట్‌లిస్ట్ చేయడంలో ఈ పరీక్ష కీలక పాత్ర పోషిస్తుంది. తెలంగాణలోని ప్రభుత్వ బీఈడీ కళాశాలల్లో డీఈడీ ప్రోగ్రామ్‌లలో ప్రవేశానికి ఇది ఒక గేట్‌వేగా పనిచేస్తుంది. బోధనా యోగ్యత, సాధారణ జ్ఞానం, విషయ నైపుణ్యం వంటి అంశాలపై పరీక్ష నిర్వహిస్తారు.

# ఈనెల 28న చర్లపల్లి రైల్వే టెర్మినల్ ప్రారంభం.. ఈ రైళ్ల రాకపోకల గురించి తెలుసుకోండి!




**హైదరాబాద్ :** చర్లపల్లి రైల్వే టెర్మినల్ ప్రారంభానికి ముహూర్తం ఖరారు అయ్యింది. ఈ నెల 28న కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్విని వైష్ణవ్, కిషన్‌రెడ్డి దీన్ని ప్రారంభించనున్నారు. దాదాపు రూ.430 కోట్ల వ్యయంతో చర్లపల్లి టెర్మినల్‌ను అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో అభివృద్ధి చేశారు. ఇక్కడ ప్రయాణికులకు ఉచిత వైఫై సదుపాయం కల్పించనున్నారు.ఇవీ ప్రత్యేకతలు..ఇక్కడ ఫుడ్ కోర్టులు, రెస్టారెంట్లు, ప్రయాణికుల కోసం వెయిటింగ్ ఏసీ, నాన్ ఏసీ హాల్స్, రిజర్వేషన్ కౌంటర్లు, టికెట్ కౌంటర్లు ఏర్పాటు చేశారు. ప్రస్తుతం రెండు ఎంఎంటీఎస్ ప్లాట్‌ఫాంలతో కలిపి 9 ప్లాట్‌ఫాంలు, 2 ఫుట్‌ఓవర్ బ్రిడ్జిలు, 6 ఎస్కలేటర్లు నిర్మించారు.రైళ్ల వివరాలు..చర్లపల్లి టెర్మినల్ ప్రారంభమైన తర్వాత 50 రైళ్లు ఇక్కడి నుంచి రాకపోకలు సాగించనున్నాయి. ప్రతిరోజూ దాదాపు 50 వేల మంది ప్రయాణికులు రాకపోకలు సాగించే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. ప్రస్తుతం చర్లపల్లి 26 రైళ్లు ఆగుతున్నాయి. వాటిల్లో ముఖ్యంగా కృష్ణా ఎక్స్‌ప్రెస్, గుంటూరు ఇంటర్‌సిటీ, కాగజ్‌నగర్ ఇంటర్‌సిటీ, మిర్యాలగూడ ఎక్స్‌ప్రెస్, పుష్-పుల్, శబరి ఎక్స్‌ప్రెస్, శాతవాహన, కాకతీయ ఎక్స్‌ప్రెస్, లింగంపల్లి, రేపల్లె ప్యాసింజర్, ఘట్‌కేసర్ ఎంఎంటీఎస్ రైళ్లు ఉన్నాయి.ారం తగ్గుతుంది..చర్లపల్లి నుంచి రైళ్ల రాకపోకలతో హైదరాబాద్, సికింద్రాబాద్, కాచిగూడ స్టేషన్లపై భారం తగ్గనుంది. అయితే.. చర్లపల్లి టెర్మినల్ ప్రారంభం అయిన తర్వాత స్టేషన్‌కు చేరుకునే మార్గంలో.. రోడ్ల విస్తరణ చేపట్టి ప్రజారవాణాను మెరుగుపరచాలనే డిమాండ్ ఉంది. దీనిపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ చూపితే.. ప్రయాణికులకు సౌకర్యంగా ఉంటుంది.హైదరాబాద్‌కు తూర్పున చర్లపల్లి టెర్మినల్‌ను నిర్మించారు. దీనికి దగ్గర్లోనే ఘట్‌కేసర్ వద్ద ఔటర్ రింగ్ రోడ్ ఉంది. దీంతో ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బంది ఉండదని అధికారులు భావిస్తున్నారు. ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చర్లపల్లి టెర్మినల్‌కు చేరుకునే అవకాశం ఉందని.. అధికారులు చెబుతున్నారు. ప్రైవేట్, ప్రజా రవాణా వాహనాలు సులువుగా చేరుకునే అవకాశం ఉంటుంది.చర్లపల్లి రైల్వే స్టేషన్ పనులు పూర్తైన నేపథ్యంలో రైల్వే బోర్డు పలు అనుమతులు ఇచ్చిందని తెలుస్తోంది. చర్లపల్లి స్టేషన్ నుంచి 6 ఎక్స్ ప్రెస్ రైళు ్లను నడిపేందుకు అనుమతి వచ్చిందని సమాచారం.మరో 12 రైళ్లు ఈ స్టేషన్‌లో ఆపేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. షాలిమార్ - హైదరాబాద్ ఈస్ట్‌కోస్టు ఎక్స్‌ప్రెస్, హైదరాబాద్ - ఎంజీఆర్ చెన్నై సెంట్రల్ - హైదరాబాద్ ఎక్స్‌ప్రెస్, గోరఖ్‌పూర్ - సికి ంద్రాబాద్ - గోరఖ్ పూర్ ఎక్స్‌ప్రెస్, ఎంజీఆర్ చెన్నై సెంట్రల్ - హైదరాబాద్ ఎక్స్‌ప్రెస్, హైదరాబాద్ రాకపోకలు ఉంది.

# తెలంగాణ బలగం గొంతు మూగబోయింది.. తోడుగా మీతోడుంటా.. అని పాడిన పస్తం మొగిలయ్య అస్తమయం

**హైదరాబాద్ :** తెలంగాణ బలగం గొంతు మూగబోయింది. తోడుగా మీతోడుంటా.. అని పాడిన పస్తం మొగిలయ్య.. ఎవరి తోడు లేకుండా వెళ్లిపోయారు. బలగం సినిమాతో తెలుగు రాష్ట్రాల్లో గుర్తింపు పొందిన బుడగజంగాల కళాకారుడు మొగిలయ్య.. తుదిశ్వాస విడిచారు. వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకర్గం దుగ్గొండి మండల కేంద్రానికి చెందిన మొగిలయ్య.. కొంత కాలంగా కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతున్నారు. దానికి సంబంధించిన చికిత్స తీసుకుంటున్న సమయంలో.. గుండె వ్యాధి వచ్చింది. కొన్నాళ్లుగా దుగ్గొండిలోని తన ఇంటి వద్దే వైద్యం చేయించుకుంటున్న ఆయన.. గురువారం తెల్లవారుజామున మృతిచెందారు.జబర్దస్త్ ఫేమ్ వేణు దర్శకత్వంలో వచ్చిన బలగం సినిమా ద్వారా పస్తం మొగిలయ్య వెలుగులోకి వచ్చారు. మొగిలయ్య, అతని భార్య ఈ సినిమాకు స్పెషల్ అట్రాక్షన్‌గా నిలిచారు. తెలంగాణ గ్రామీణ నేపథ్యంలో వచ్చిన బలగం సినిమాలో.. పస్తం మొగిలయ్య దంపతులు పాడిన తోడుగా మీతోడుంటా పాట తెలంగాణలో మంచి గుర్తింపు పొందింది. ఎందరినో కంటతడి పెట్టించింది.ఆ



సినిమాకు ముందు పస్తం మొగిలయ్యది నిరుపేద కుటుంబం. బలగం తర్వాత ఆర్థికంగా కాస్త నిలదొక్కుకున్నా.. ఆ వెంటనే అనారోగ్య సమస్యలు ఎదురయ్యాయి. దీంతో అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం మొగిలయ్య అండగా నిలిచింది. బీఆర్ఎస్ నేత, నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి మొగిలయ్యకు సాయం చేశారు. వైద్యం చేయిస్తానని భరోసా ఇచ్చారు. డయాలసిస్ ద్వారా చికిత్స పొందుతున్న మొగిలయ్యను హైదరాబాద్ నిమ్స్‌కు తరలించారు. ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఆర్థిక సాయం అందేలా చేశారు.దళితబంధు..మొగిలయ్య ఆర్థిక కష్టాల గురించి పెద్ది సుదర్శన్ రెడ్డి.. అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్‌కు వివరించారు. దీంతో కేసీఆర్ పస్తం మొగిలయ్యకు దళితబంధు మంజూరు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ నేపథ్యంలోనే మొగిలయ్యను వెంటాడుతున్న అనారోగ్య సమస్యలు మరింత పెరిగాయి. ఆయన కుటుంబం పడుతున్న కష్టాలపై వచ్చిన వార్తలు అందరినీ కలిచివేశాయి. దీంతో పలువురు దాతలు ముందుకు వచ్చి తోచిన ఆర్థిక సాయం అందించారు.ఇటీవల పొన్నం సత్తయ్య అవార్డు ఫంక్షన్ లో మంత్రి పొన్నం ప్రభాకర్ మొగిలయ్య దంపతులకు ఇంటి స్థలంతో పాటు ఇంటి నిర్మాణం చేసి ఇస్తామని, వైద్య ఖర్చులు మొత్తం ప్రభుత్వమే భరిస్తుందని ప్రకటించారు. స్పీకర్ గడ్డం ప్రసాద్ కొద్ది రోజుల క్రితం లక్ష ఆర్థిక సాయం అందించారు. మొగిలయ్య మరణం పట్ల బలగం సినిమా డైరక్టర్ వేణు యెల్దండి, నటీనటులు సంతాపం ప్రకటించారు.

## వనపర్తి జిల్లా పెబ్బేరులో జాతీయ రహదారిపై దారిదోపిడీలో పలువురికి తీవ్ర గాయాలు

**హైదరాబాద్ :** వరంగల్‌లో జాతీయ రహదారిపై కారులో నిద్రిస్తున్న కుటుంబంపై దుండగులు దాడి చేసి దోచుకోవడం కలకలం రేపింది. కారు అద్దాలు పగుల గొట్టి మహిళల మెడలో ఆభరణాలు దోచుకుని పరారయ్యారు. వనపర్తి జిల్లా పెబ్బేరులో బుధవారం తెల్లవారుజామున జరిగిన ఘటన కలకలం సృష్టించింది.జగి త్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం కోజన్ కొత్తూర్ గ్రామానికి చెందిన రాజేశ్ కుటుంబ సభ్యులతో కలిసి డిసెంబర్ 13న కారులో తిరుపతి, అరుణాచలం తీర్థ యాత్రలకు వెళ్లారు. ఆలయాల సందర్శన పూర్తైన తర్వాత తిరుగు ప్రయాణంలో బుధ వారం తెల్లవారుజామున 3:30 గంటలకు విశ్రాంతి కోసం పెబ్బేరు జాతీయ రహదారి వెంబడి ఉన్న హైవే పార్కింగ్ స్థలంలో వాహనాన్ని నిలిపి నిద్రపోయారు.వారు నిద్రలోకి జారుకున్న కొద్ది సేపటికి గుర్తు తెలియని వ్యక్తులు వాహనంపై దాడి చేశారు. కారు అద్దాలు పగులగొట్టి వాహనంలో ఉన్న మహిళల మెడల్లో ఉన్న ఆభరణాలు లాక్కున్నారు. దీంతో వారిని అడ్డుకునేందుకు కారులో ఉన్న పురుషులు ప్రయత్నించారు. ఈ క్రమంలో నిందితులు వారిపై విచక్షణారహితంగా దాడి చేశారు. ఈ దాడిలో వారికి తీవ్ర గాయాలయ్యాయి.వాహనంలో ఉన్న సరస్వతి, జ్యోతి, రజిని, సంతో ష్ మెడలో ఉన్న బంగారు గొలుసులు లాక్కోడానికి ప్రయత్నించడంతో బాధితులు ప్రతిఘటించారు. దీంతో దోపిడీ దొంగలు రాళ్లు, కత్తులతో దాడి చేశారు. బాధితుల నుంచి 14 తులాల బంగారు గొలుసులతో పాటు లగేజీ బ్యాగులను కూడా తీసుకుపోయారు.ఆ తర్వాత బాధితులు 100కు డయల్ చేసి సమాచారం ఇవ్వడంతో ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు దుండగుల దాడిలో తీవ్రంగా గాయ పడిన ప్రణీత్, శ్రీశాంత్, సంతోష్‌లను అంబులెన్స్‌లో వనపర్తి ప్రభుత్వాస్పత్రికి తరలించారు. బాధితులు ఇచ్చిన సమాచారంతో దర్యాప్తు ప్రారంభించారు. పోలీసు బృందాలు ఘటనా స్థలాన్ని పరిశీలించాయి. క్లూస్ టీమ్, జాగిలాలతో దోపిడీకి పాల్పడిన వారి కోసం కోసం గాలింపు చర్యలు చేపట్టాయి.



## వాట్సాప్‌లో ఫ్రీగా ఓపెన్ ఏఐ చాట్‌జీపీటీ సేవలు..!

**హైదరాబాద్ :** మైక్రోసాఫ్ట్ మద్దతుతో పని చేస్తున్న ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ స్టార్టప్ ఓపెన్ ఏఐ.. కొత్తగా తన ఏఐ చాట్ బోట్ చాట్‌జీపీటీని వాట్సాప్‌లో అందుబాటులోకి తెచ్చింది. '12డేస్ ఆఫ్ ఓపెన్ ఏఐ' అనౌన్స్‌మెంట్స్‌లో భాగంగా వాట్సాప్ యూజర్లకు చాట్‌జీపీటీ సేవలు లభిస్తాయి. మరో యాప్, ఖాతా లేకుండానే నేరుగా వాట్సాప్‌లోనే చాట్‌జీపీటీ వాడుకోవచ్చు. ప్రపంచ వ్యాప్తంగా వాట్సాప్ యూజర్లందరికీ ఈ సేవలు అందుబాటులోకి వచ్చాయి. o18002428478 ఫోన్ నంబర్‌తో వాట్సాప్‌లో చాటింగ్ చేయొచ్చు. అయితే, ప్రస్తుతానికి ఈ సేవలు అమెరికా, కెనడా యూజర్లకు మాత్రమే అందుబాటులో ఉంటాయి.




మున్ముందు మనం అడిగిన ప్రశ్నలకు చాట్‌జీపీటీ జవాబులు ఇస్తుంది. భారత్ లోనూ త్వరలో చాట్‌జీపీటీ సేవలు అందుబాటులోకి వస్తాయి.ఇప్పుడు చాట్‌జీపీటీ సేవలు పొందాలంటే ప్రత్యేకంగా యాప్ డౌన్ లోడ్ చేసుకోవాలి. కానీ వాట్సాప్ లో ప్రత్యేకంగా అకౌంట్ అవసరం లేదు కానీ రోజువారీగా వాడకంపై లిమిట్ ఉంటుంది. లిమిట్ దగ్గర పడుతుండగానే నోటిఫికేషన్ వస్తుంది. మున్ముందు చాట్‌జీపీటీ సెర్చ్, ఇమేజ్ బేస్డ్ ఇంటరాక్షన్, కన్వర్జేషన్ మెమరీ లాగ్స్ వంటి వసతులు వస్తాయి. ఇప్పటికే మెటా తన వాట్సాప్‌లో ఏఐ చాట్ బోట్ సేవలు అందిస్తున్నది. మరింత మందికి చేరువయ్యేందుకు ఓపెన్ ఏఐ తన చాట్‌జీపీటీ సేవలను వాట్సాప్‌లో అందుబాటులోకి తెస్తోంది.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## సీఎం కప్ క్రీడా పోటీల్లో

# రగడ



- హుస్నాబాద్ వర్సెస్ మద్దూరు
- పరిస్థితి ఉద్రిక్తం.. చెదరగొట్టిన పోలీసులు
- ఇరు జట్లను సముదాయించిన నాయకులు
- ఇరు జట్లకు నిర్వాహకుల బహుమతుల ప్రదానం
- సిద్దిపేట క్రీడా మైదానంలో ఘటన



**సిద్దిపేట :**

సీఎం కప్ క్రీడా పోటీల్లో క్రీడాకారులకు మధ్య ఘర్షణ చెలరేగింది. ఒకరినొకరు కొట్టుకునే స్థాయికి వెళ్లారు. ఇరు జట్లకు చెందిన అభిమానులు, క్రీడాకారులు ఒకరిపై ఒకరు కుర్చీలను విసిరేసుకున్నారు. సీఎం కప్ క్రీడల్లో భాగంగా సిద్దిపేట డిగ్రీ కళాశాల మైదానంలో జరుగుతున్న క్రీడా పోటీల్లో గురువారం కబడ్డీ ఫైనల్ మ్యాచ్ హుస్నాబాద్, మద్దూరు జట్ల మధ్య జరిగింది. మ్యాచ్ ప్రారంభానికి ముందు ఆటగాళ్లు క్రమశిక్షణ లేకుండా ఒకరికి ఒకరు స్లెడ్జింగ్ కు పాల్పడడంతో ఆవేశానికి లోనయ్యారు. ఈ మ్యాచ్ లో హుస్నాబాద్ పై మద్దూరు జట్టు విజయం సాధించింది. అంతకుముందు మద్దూరు జట్టు పై కబడ్డీ జట్టు ఆటగాళ్లు అనుచిత వ్యాఖ్యలు చేశారు. ఈ క్రమంలో మద్దూరు ఆటగాళ్లు తాము మ్యాచ్ గెలిచి సత్తా చాటామని వ్యాఖ్యానించడంతో మ్యాచ్ ముగిసిన అనంతరం ఇరు జట్ల ఆటగాళ్లు ఒకరినొకరు దుర్భాషలాడుకోవడంతో గొడవ ప్రారంభమైంది. అది కాస్త పెరిగి కుర్చీలతో కొట్టుకునే స్థాయికి చేరుకుంది.



గొడవలో హుస్నాబాద్ వ్యక్తి నాగరాజు తలకు దెబ్బలు తగిలి రక్తస్రావం జరిగింది. పోలీసులు వచ్చి క్రీడాకారులను, అభిమానులను చెదరగొట్టారు. అనంతరం పోలీసులు, క్రీడా ఉపాధ్యాయులు, హుస్నాబాద్, మద్దూరు చెందిన నాయకులు ఇరుజట్ల ఆటగాళ్ల ను సముదాయించారు. అనంతరం నిర్వాహకులు ఇరు జట్లకు బహుమతులను అందజేశారు.

## చేర్యాల కోర్టు ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా జడ్జి

### - త్వరలో ప్రారంభం కానున్న చేర్యాల కోర్టు



**చేర్యాల, డిసెంబర్ 19**

సిద్దిపేట జిల్లా చేర్యాలలో త్వరలో ప్రారంభం కానున్న కోర్టు నీ జిల్లా జడ్జి అనురాధ, సిద్దిపేట కలెక్టర్ మను చౌదరితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జడ్జి కోర్టు పరిసరాలను కలియ తిరుగుతూ, అధికారులకు పలు సూచనలు చేశారు.

ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ చేర్యాల ప్రాంతంలో త్వరలో కోర్టు ప్రారంభం అవుతుంది అని, అన్ని రకాల కోర్టు సేవలు ఇక్కడ ప్రజలకు అందుబాటులో ఉంటాయని తెలిపారు.

## మరోమారు

# హైడ్రా దూకుడు

## అల్కాపురి టౌన్‌షిప్‌లో

# అక్రమ షట్టర్ల కూల్చివేత

**హైదరాబాద్,డిసెంబర్19** అక్రమ కట్టడాలపై ఉక్కుపాదం మోపుతున్న హైడ్రా మణికొండ మున్సిపాలిటీలో దూకుడు పెంచింది. హైదరాబాద్ మణికొండలోని అల్కాపురి టౌన్‌షిప్‌లో హైడ్రా చర్యలు చేపట్టింది. మార్నింగ్ రాగా అపార్టుమెంట్‌లో నిబంధనలకు విరుద్ధంగా షట్టర్లు వేసి దుకాణాలు నిర్వహిస్తున్నట్లు గుర్తించారు. ఈ మేరకు షట్టర్లను తొలగించారు. దీంతో హైడ్రా, పోలీసులను మార్నింగ్ రాగా అపార్టుమెంట్ వాసులు అడ్డుకున్నారు.గత నెల 27న మణికొండ మున్సిపల్ అధికారులు ఇక్కడి వారికి నోటీసులు ఇచ్చారు. 7 రోజుల్లో షట్టర్లు తొలగించాలని అందులో పేర్కొన్నారు. నోటీసులకు స్పందించక పోవడంతో తాజాగా గురువారం షట్టర్లను తొలగించారు. ఇందుకు హైడ్రా సాయం తీసుకున్నారు.

అల్కాపురి కాలనీ లోని ఓ అపార్ట్‌మెంట్‌లో కమర్షియల్ షెట్టర్స్ ను అధికారులు తొలగించారు . రెసిడెన్షియల్‌గా అనుమతులు తీసుకుని కమర్షియల్‌గా వ్యాపార సముదాయాలు నడిపిస్తున్నట్లు ఫిర్యాదులు వచ్చాయి. దీంతో గత వారం హైడ్రా కమిషనర్ రంగనాథన్ అక్రమ నిర్మాణాలను పరిశీలించారు. ఈ క్రమంలో హైడ్రా కమిషనర్ అదేశాల మేరకు అక్రమంగా నడుస్తున్న వ్యాపార సముదాయాలను గురువారం తొలగించారు. ఈ క్రమంలో అధికారులకు వ్యాపారస్తులకు మధ్య తీవ్ర వాగ్వాదం చోటు చేసుకుంది. మణికొండ మునిసిపాలిటీకి లక్షల రూపాయలు కమర్షియల్ ట్యాక్స్ చెల్లించామని, ఎలా కూల్చివేస్తారంటూ వ్యాపారుల ఆగ్రహం వ్యక్తం చేశారు. ఓ బాడా వ్యక్తి ఒత్తిడి మేరకు కూల్చివేతలు చేసారంటూ వ్యాపారుల ఆందోళన చేపట్టారు. ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా కూల్చివేతలు చేపట్టారంటూ వ్యాపారులు మండిపడ్డారు. అల్కాపురి కాలనీలోని ఓ అపార్ట్‌మెంట్‌లో అధికారులు కమర్షియల్ షెట్టర్స్ తొలగింపుపై హైడ్రా కమిషనర్ రంగనాథన్ స్పందించారు... వ్యాపారస్తులు హైడ్రా కమిషనర్‌పై చేస్తున్న వాఖ్యలను ఖండించారు. పనికి మాలిన మాటలను వాస్తవాలు చేసే ప్రయత్నం చేస్తున్నారని, వీటన్నింటి వెనుక స్థానిక బిల్డర్ ఉన్నారని అన్నారు. మేము వివరంగా పత్రికా ప్రకటనను విడుదల చేస్తామని రంగనాథ్ స్పష్టం చేశారు.

## అంబేద్కర్ కేంద్రంగా

# రాజకీయ దుమారం

గ్రవర్ణ పార్టీగా, రాజ్యాంగం అంటే గౌరవం లేని పార్టీగా ముద్ర పడిన భారతీయ జనతా పార్టీ రంగు ఎట్టకేలకు బయటపెట్టుకుంది. పార్లమెంట్ సాక్షిగా సాక్షాత్తు హోం మంత్రి అమిత్ షా ఆరెస్సెస్ ప్రతినిధిగా మారిపోయారు. అంటూ ప్రతిపక్షాలు మాటల తూటాలను సంధిస్తున్నాయి. అంబేద్కర్‌ను ప్రస్తావిస్తూ కేంద్ర హోం మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలు తీవ్ర రాజకీయ దుమారానికి దారితీశాయి. రాజ్యాంగ వజ్రోత్సవాలపై రాజ్యసభలో రెండు రోజుల చర్చకు మంగళవారం ఆయన బదులిచ్చారు. ఆ సందర్భంగా కాంగ్రెస్‌ను విమర్శిస్తూ అంబేద్కర్ ప్రస్తావన తెచ్చారు. 'అంబేద్కర్, అంబేద్కర్ అనడం వాళ్లకు ఇప్పుడో ఫ్యాషనైపోయింది. అన్నిసార్లు దైవనామ స్మరణ చేస్తే కనీసం ఏడు జన్మల దాకా స్వర్గమన్నా దక్కేది' అంటూ ఎద్దేవా చేశారు. అంబేద్కర్‌ను పదేపదే అవమానించిన చరిత్ర కాంగ్రెస్‌ది. ఇప్పుడు అంబేద్కర్ పేరును ఓటుబ్యాంకు రాజకీయాల కోసం వాడుకుంటున్నారు. అంటూ కాంగ్రెస్‌పై నిప్పులు చెరిగారు. అయితే అమిత్ షా చేసిన 'అంబేద్కర్ – దైవ నామస్మరణ' పోలిక తీవ్ర విమర్శలకు దారితీసింది. బుధవారం జాతీయ రాజకీయాలు వాటిచుట్టే తిరిగాయి. దీనిని కాంగ్రెస్ అవకాశంగా మార్చుకుంది. రాజ్యాంగ నిర్మాతనే గాక దేశంలోని దళితులందరినీ అమిత్ షా తీవ్రంగా అవమానించారని కాంగ్రెస్‌తో పాటు విపక్షాలన్నీ మండిపడ్డాయి. ఆయన తక్షణం బహిరంగంగానూ, పార్లమెం టులోనూ క్షమాపణ చెప్పాలంటూ డిమాండ్ చేస్తున్నాయి. కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే ఓ అడుగు ముందుకేసి, షా తక్షణం రాజీనామా చేయాల్సిందే. లేదంటే ప్రధాని మోదీయే ఆయన్ను మంత్రి పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. అంబేద్కర్ పట్ల మోదీ ఏమాత్రం గౌరవమున్నా బుధవారం అర్ధరాత్రిలోపు ఈ పని చేయాలి అంటూ అల్టిమేటం జారీ చేశారు. అయితే, అందుకు భిన్నంగా ప్రధాని మోడీ తన ట్వీట్లలో హోం మంత్రిని వెనకేసుకొచ్చారు. ఎప్పటిలాగే కాంగ్రెస్ మీద మండిపడ్డారు. బీజేపీ అహంభావ ధోరణికి, అంబేద్కర్‌పై వారికున్న ద్వేషానికి అమిత్ షా వ్యాఖ్యలు అద్దం పట్టాయని ఖర్గే మండిపడ్డారు. అంబేద్కర్‌కు, రాజ్యాంగానికి ఏమాత్రం గౌరవం ఇవ్వొద్దని మనుస్మృతి సిద్ధాంతాన్ని ఆచరించే బీజేపీ, ఆరెస్సెస్ నిర్ణయించుకున్నాయని ఆరోపించారు. మనుస్మృతికి చోటివ్వలేదంటూ రాజ్యాంగ ప్రతిని, అంబేద్కర్ దిష్టి బొమ్మలను తగలబెట్టిన చరిత్ర బీజేపీది అని ఆరోపించారు. ఉభయ సభలు వాయిదా పడ్డాక పార్లమెంటు ప్రాంగణంలో విపక్షాలన్నీ అమిత్ షా వ్యాఖ్యలపై ఆందోళనకు దిగాయి. నేతలంతా నల్లజెండాలు, ప్లకార్డులు చేతబట్టి నిరసన వ్యక్తం చేశారు. రాహుల్‌గాంధీ, ప్రియాంకతో పాటు తృణమూల్, ఆప్, ఆర్జేడీ, ఎస్పీ, శివసేన (యూబీటీ), వామపక్షాల నేతలు పాల్గొన్నారు.

అమిత్ షా ఇలాగే మాట్లాడితే దేశమంతటా అగ్గి రాజుకుంటుందని ఖర్గే హెచ్చరించారు. కాగా, అమిషా వ్యాఖ్యలను నిరసిస్తూ గురువారం దేశవ్యాప్తంగా నిరసనలకు దిగింది కాంగ్రెస్. అన్ని రాష్ట్రాలు, జిల్లాల్లోని తమ పార్టీ ప్రధాన కార్యాలయాల వద్ద ఆందోళనలు చేపట్టింది. మరోవైపు, తన వ్యాఖ్యలను ప్రతిపక్షాలు వక్రీకరించాయని అమిత్ షా వివరణ ఇచ్చారు. అయితే ఇలాంటి వ్యాఖ్యలు కాంగ్రెస్ పార్టీ చేసి ఉంటే బీజేపీ నేతలు ఏ రేంజ్ లో రాజకీయ దుమారం లేపేవారో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఇప్పటికీ రాహుల్ గాంధీ ఏ మాట్లాడినా అందులోంచి ఏదో ఒక మాటను పట్టుకుని నానా యాగీ చేసిన చరిత్ర బీజేపీ కి లేదా? ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ అమిత్ షా వ్యాఖ్యలను వక్రీకరించిందే అనుకుందాం..ఇలాంటి రాజకీయాలు మొదలు పెట్టిందే బీజేపే అంటే కాదనగలమా? కనుక, ఏ రాజకీయ పార్టీ అయినా ప్రత్యర్థులను ఇరకాటంలో పెట్టే అవకాశం కోసమే చూస్తుంది. ఇప్పుడు

విపక్షాలు అదే పని చేస్తున్నాయి. అంబేద్కర్ విషయంలో గతంలో నెహ్రూ హయాంలో ఏం జరిగిందో ఈ తరానికి తెలియకపోవచ్చు. కానీ ప్రజలకు ఇప్పుడు జరుగుతున్నది మాత్రం స్పష్టంగా కనిపిస్తోంది.

దీనిని బీజేపీ పెద్దలు గుర్తించాలి. ఏదేమైనా సున్నితమైన అంశంపై మాట్లాడే సందర్భంలో కేంద్రం హోం మంత్రి చేసిన వ్యాఖ్యలు ఆశ్చర్యం కలిగిస్తోంది. సాధారణంగా విపక్షాల విమర్శలు, ఆరోపణలను ప్రధానీ, హోం మంత్రి ఏ మాత్రం పట్టించుకోరనే భావన ప్రజల్లో నెలకొని ఉంది. మణిపూర్ అల్లర్ల పైనే ప్రధాని చాలా కాలం వరకు స్పందించలేదు. మొక్కుడి స్టేట్ మెంట్ ఇచ్చి సరిపెట్టారు. అలాంటి మోడీ కూడా ఇప్పుడు స్పందించాల్సి వచ్చింది. ఇక అమిత్ షా ఏకంగా మీడియా ముందుకు వచ్చి స్వయంగా వివరణ ఇవ్వాల్సి వచ్చింది. దీనిని బట్టి విషయం ఎంత సున్నితమైనదో అర్థం చేసుకోవచ్చు. ఎందుకంటే విషయం రాజ్యాంగ రచయిత కు సంబంధించినది కాబట్టి. దేశంలోని వర్గాలు పూజ్యనీయులుగా చూడాల్సిన వ్యక్తి. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీకి ఇదే ఎజెండా. అంబేద్కర్ ను అమిత్ షా అవమానించారని చెప్పి విమర్శలు చేయడం. దళిత నేతలతో ఉద్యమాలు చేయించడం. అయినా అమిత్ షా వంటి నేతకు అంబేద్కర్ గురించి వ్యతిరేకంగా మాట్లాడితే రాజకీయం ఎలా ఉంటుందో తెలియదా.. తెలిసి కూడా మాట్లాడతారా?.

## ఫెడ్ దెబ్బకు భారీగా పడిపోయిన రూపాయి

### డాలర్‌తో పోలిస్తే 85కు చేరిన విలువ
### దిగుమతులు, విద్యార్థులపై తీవ్ర ప్రభావం

**ముంబయి,డిసెంబర్19:** మరోమారు రూపాయి విలువ దారుణంవగా పడిపోయింది. అమెరికా డాలర్‌తో పోలిస్తే 85కు చేరుకుంది. ఇంతగా పతనం కావడం ఇదే మొదటిసారి. దీంతో దిగుమతులు, విదేశాలకు వెళ్లే విద్యార్థులపై తీవ్ర ప్రభావం పడనుంది. మన దేశ కరెన్సీ రూపాయి విలువ భారీగా క్షీణించింది. అమెరికా డాలరుతో పోలిస్తే రూపాయి విలువ 85 స్థాయిని దాటింది. ఈ మార్కును దాటడం ఇదే తొలిసారి కావడం గమనార్హం. అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లు తగ్గించినప్పటికీ.. 2025లో వడ్డీ రేట్ల విషయంలో ఆచితూచి వ్యవహరిస్తామని పేర్కొనడం మన రూపాయితో పాటు, వర్ధమాన దేశాల కరెన్సీలపై ఒత్తిడి పెంచింది. ఈక్రమంలోనే బుధవారం నాటికి 84.94గా ఉన్న రూపాయి మారకం విలువ గురువారం ఉదయం 85.06 వద్ద ఆల్‌టైమ్ కనిష్ఠ స్థాయికి చేరింది. భౌగోళిక రాజకీయ పరిణామాలు, దేశీయ పరిణామాల కారణంగా గత కొంతకాలంగా రూపాయి ఒత్తిడిని ఎదుర్కొంటోంది. దేశీయంగా వృద్ధి నెమ్మదించడం, వాణిజ్య లోటు పెరగడం, దేశీయంగా



పెట్టుబడులు సన్నగిల్లడం వంటి కారణాలతో రూపాయి విలువ క్షీణించింది. అదే సమయంలో అమెరికా డాలరు మరింత బలపడడం, అక్కడ బాండ్ రాబడులు పెరగడం కూడా మరో కారణం. తాజాగా వడ్డీ రేట్ల కోత విషయంలో దూకుడు ఉండకపోవచ్చన్న ఫెడ్ చీఫ్ జెరోమ్ పావెల్ వ్యాఖ్యలు రూపాయి విలువ పతనానికి దారితీసింది. రూపాయితో పాటు కొరియన్ వోన్, మలేసియన్ రిగింట్స్, ఇండోనేషియా రూపాయి విలువలు కూడా స్వల్పంగా పతనమయ్యాయి. రూపాయి విలువ పతనమైతే ఉన్నత చదువుల కోసం విదేశాలకు వెళ్లే విద్యార్థుల తల్లిదండ్రులపై భారం పడుతుంది. ఇక్కడినుంచి నగదును డాలర్లలోకి మారిస్తే.. మరిన్ని ఎక్కువ రూపాయలు వెచ్చించాల్సి ఉంటుంది. మనం దిగుమతి చేసుకునే చమురుకు కూడా డాలర్లలోనే చెల్లింపులు చేస్తుంటాం. దీనివల్ల ఖజానాపై భారం పడుతుంది. అయితే, దేశీయ ఐటీ, ఫార్మా కంపెనీలు తమ ఉత్పత్తులను విదేశాలకు ఎగుమతి చేస్తుంటాయి. వాటికి డాలర్లలో చెల్లింపులు జరుగుతుంటాయి. తద్వారా రూపాయి విలువ పతనంతో ఆ కంపెనీలకు లాభం చేకూరుతుంది.

## రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్ అంబేద్కర్ పై కేంద్రమంత్రి అమిత్ షా చేసిన అనుచిత వాక్యాలను కండించిన సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం వెంకటయ్య



**వికారాబాద్ డిసెంబర్ 20 పరిగి :** ప్రపంచ మేధావి రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై కేంద్ర హోంమంత్రి అమిత్ షా చేసిన అవమానకరమైన వ్యాఖ్యలపై ఆయన పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దు చేయాలనిసిపిఎం పరిగి ఏరియా కమిటీ డిమాండ్ చేస్తుంది.ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.వెంకటయ్య మాట్లాడుతూ.. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను పార్లమెంట్ సాక్షిగా అవమానపరిచి మాట్లాడిన కేంద్ర హోం మంత్రి అమిత్ షాను భర్త రఫ్ చేయాలని వారి డిమాండ్ చేశారు.అహంకార పూరితమైన మరియు తిరస్కార స్వరంతో అమిత్ షా మాట్లాడుతూ, భారతదేశ లౌకిక మరియు ప్రగతిశీల రాజ్యాంగ రూపశిల్పి పైన చూపిన అగౌరవాన్ని, అపహాస్యం చేయడానికి ప్రయత్నించారని విమర్శించారు, ఈ అవమానకరమైన వ్యాఖ్యలకు బాధ్యత వహిస్తూ హోం మంత్రి శ్రీ అమిత్ షా రాజీనామా చేయాలని, మరియు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు, ఈ వ్యాఖ్యలు కేవలం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ పైన చేసినవి మాత్రమే కాదని,సామాజిక న్యాయం కోసం పోరాటాన్ని కొనసాగిస్తున్న లక్షలాది మంది అణగారిన వ్యక్తులకు జరిగిన అవమానమన్నారు.భారత రాజ్యాంగంపై బీజేపీ చేస్తున్న దాడికి వ్యతిరేకంగా భారత ప్రజల నుంచి పెరుగుతున్న ప్రతిఘటన నేపథ్యంలో ఈ వ్యాఖ్యలు చేశారన్నారు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ హిందూత్వ శక్తులచే నిరంతరం దాడికి గురవుతున్న భారత రాజ్యాంగంలో పొందుపరచబడిన నిశ్చయాత్మక చర్యల నిబంధనల పరిరక్షణ కోసం పోరాడటానికి లక్షలాది మందిని ప్రేరేపించారని చెప్పారు. భారత ప్రజలపై మనువాద భావజాలాన్ని రుద్దేందుకు ఈ శక్తులు అవిశ్రాంతంగా పనిచేస్తున్నాయని అన్నారు.అమిత్ షా మరియు బిజెపి పార్టీ వారి ఆలోచనలు కులతత్వంతో ఉన్నాయని, రాజ్యాంగం పట్ల నిజమైన గౌరవం లేదని ఇది మరోసారి రుజువయిందన్నారు.ఎన్నికల సమయంలోనే కాకుండా ఆర్ఎస్ఎస్/బిజెపి తరచుగా వ్యక్తం చేసే అసహనం, భారతదేశంలో సామాజిక న్యాయం , సమానత్వం కోసం డాక్టర్ అంబేద్కర్ పోరాడి నడిపిన ఉద్యమాలు మరియు ఆదర్శాల పట్ల వారి లోతైన ద్వేషాన్ని వెల్లడిస్తుందన్నారు. ఇలాంటి నాటకాలు దేశంలో పని చేయవని ఇప్పటికైనా బిజెపి ప్రభుత్వం అమిత్ షా పై చర్యలు తీసుకోకపోతే సిపిఎం ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు.

## డా.బి.ఆర్ అంబేద్కర్ పై అనుచిత వాక్యాలు చేసిన - అమిత్ షా పార్లమెంటరి సభ్యతం రద్దు చెయ్యాలి

### బీఎంపీ వికారాబాద్ జిల్లా అధ్యక్షులు పాత్లావత్ గట్ట్యా నాయక్ డిమాండ్



**వికారాబాద్ డిసెంబర్ 20 పరిగి :**
అంబేద్కర్, అంబేద్కర్ అంటూ పదే పదే అనడం ఇప్పుడు ఓ ఫ్యాషన్‌గా మారింది...దీనికి బదులుగా దేవుడిని అన్నిసార్లు స్మరిస్తే.. స్వర్గానికి వెళ్ళొచ్చని సాక్షాత్తు పార్లమెంట్ లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై అనుచిత వాక్యాలు చేసిన కేంద్ర హోమ్ మంత్రి అమిత్ షా ను పార్లమెంటరి సభ్యతం రద్దు చెయ్యాలి. బహుజన సమాజానికి వెంటనే భాహిరంగ క్షేమపన చెప్పాలని డిమాండ్ చేసిన.. బహుజన ముక్తి పార్టీ వికారాబాద్ జిల్లా అధ్యక్షులు పాత్లావత్ గట్య నాయక్ డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ...బాబా సాహెబ్ అంబేద్కర్ అభిమానులకు ఖచ్చితంగా స్వర్గం కాదు. స్వరం మే కావాలి. రాజ్యాంగ నిర్మాత పట్ల ఇటువంటి అసహ్యకరమైన ఆలోచన బిజెపి మరియు ఆర్ఎస్ఎస్ పాఠశాల నుండి ఉద్భవించింది.సమానత్వం, సామ్యవాదం, లౌకికవాదం, సోదరభావం,రాజ్యాంగంపై నమ్మకం ఉన్న దేశంలోని 100 కోట్ల మందికి పైగా నిరాశ్రయులైన, అణచివేయబడిన,దోపిడి,అపహాస్యం, దళిత, వెనుకబడిన, పేద, మైనారిటీ మరియు న్యాయాన్ని ప్రేమించే ప్రజలకు బాబా సాహెబ్ అంబేద్కర్ దేవుడు. బాబా సాహెబ్ కోట్లాది ప్రజలను నరక జీవితం నుండి విముక్తి చేసి ఈ జన్మలోనే వారికి మోక్షాన్ని అందించారు.రాజ్యాంగ నిర్మాత పట్ల గౌరవనీయులైన హోం మంత్రికి ఉన్న సంకుచిత మనస్తత్వాన్ని మేము ఖండిస్తున్నాము మరియు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తున్నాము.
రాజ్యాంగం ద్వారా నడపబడుతున్న చట్ట సభలో రాజ్యాంగ కర్త గురించి ముఖ్యంగా దేశ ప్రజలకు ఆరాధ్య దైవమైన అంబేద్కర్ గురించి అనుచితంగా మాట్లాడిన కేంద్ర మంత్రికి తగిన బుద్ధి చెబుతామన్నారు.డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ను కించపరిచి మాట్లాడినందుకు అమిత్ షా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో దేశంలో అంబేత్కర్ వదులు దళిత సంఘాల ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమం లో బీఎంపీ వికారాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు హరి నాయక్, రాజన్న, బీఎంపీ చేవెళ్ల పార్లమెంట్ ఇంచార్జి గోవింద్ నాయక్, బీఎంపీ దోమ మండల అధ్యక్షులు రవీందర్ నాయక్, అరుణ్ నాయక్, ఆనంద్, వినోద్ నాయక్, గట్టుపల్లి రవి, బాబ్య నాయక్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల సర్వేను ఎలాంటి పొరపాట్లు నిర్వహించాలి - కలెక్టర్ ప్రతిక్ జైన్



**వికారాబాద్ డిసెంబర్ 20 :**
జిల్లా కల్లెక్టరేట్ కార్యాలయంలోని కాన్ఫరెన్సు హాలులో నిర్వహించిన జూమ్ మీటింగ్ లో.. కమిషనర్ లు,ఎంపిడిఓ లకు ఇందిరమ్మ ఇళ్ల సర్వేల పట్ల ముఖ్య సమావేశం నిర్వహించిన వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్,ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.... రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులకు లబ్ది చేకూర్చేందుకు నిర్వహిస్తున్న మొబైల్ యాప్ సర్వే ను ఎలాంటి పొరపాట్లకు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని, అధికారులకు సూచించారు.ప్రజాపాలన ద్వారా ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తులు చేసుకున్న లబ్ధిదారుల వివరాలను ఆన్లైన్ యాప్ ద్వారా నమోదు చేయాలనీ,ఒక్కో దరఖాస్తుదారుడి వివరాలను నమోదు చేసేందుకు ఎంత సమయం పడుతోంది,రోజుకు సగటున ఎన్ని కుటుంబాల వివరాలు నమోదు చేస్తున్నారు.సర్వే సందర్భంగా క్షేత్రస్థాయిలో ఏమైనా ఇబ్బందులు ఎదురవుతున్నాయా? ఇప్పటి వరకు ఎంత మంది వివరాలను సేకరించారు,ఆన్లైన్లో ఎన్ని వివరాలను అప్లోడ్ చేశారని అధికారులను కలెక్టర్ వివరాలు అడిగి, వారికి పలు సూచనలు చేశారు.ప్రభుత్వ మార్గదర్శకాలను తు.చ తప్పకుండా పాటిస్తూ, తప్పిదాలకు తావులేకుండా వివరాలను సేకరిస్తూ ఆన్లైన్ యాప్ లో నమోదు చేయాలని సూచించారు. పురాతన, శిథిలావస్థకు చేరిన పాతకాలం నాటి ఇళ్లలో నివాసం ఉంటున్న వారు ఎవరైనా వాటి స్థానంలో కొత్త ఇళ్లను నిర్మించుకునేందుకు ముందుకు వస్తే,అలాంటి వారి వివరాలను కూడా సర్వే యాప్ లో పొందుపర్చాలని అన్నారు.అర్హత కలిగిన కుటుంబాలకు ప్రభుత్వపరంగా లబ్ది చేకూరేందుకు వీలుగా వివరాల నమోదులో అవసరమైన అన్ని జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ సుదీర్, అసిస్టెంట్ కలెక్టర్ ఉమా హారతి, డి ఆర్ డి ఎ శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## ప్రపంచం గర్వించదగ్గ మేధావి అంబేద్కర్

### అమిత్ షా క్షమాపణలు చెప్పాలి
### అంబేద్కర్ పై అమిత్ షా వాఖ్యలు వెనక్కితీసుకోవాలి
### జాతీయ డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ అవార్డు గ్రహీత కోళ్ళ యాదయ్య



**పూడూరు మండల ప్రతినిధి డిసెంబర్ 20** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌పై కేంద్ర హోంమంత్రి అమిత్‌షా చేసిన వివాదాస్పద వ్యాఖ్యలపై క్షమాపణలు చెప్పాలని జాతీయ డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ అవార్డు గ్రహీత కోళ్ళ యాదయ్య డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అంబేద్కర్, అంబేద్కర్ అంటూ పదే పదే అనడం ఇప్పుడు ఓ ఫ్యాషన్‌గా మారింది...దీనికి బదులుగా దేవుడిని ఇన్నిసార్లు స్మరిస్తే.. స్వర్గానికి వెళ్లొచ్చని సాక్షాత్తు పార్లమెంట్ లో అమిత్ షా అనడం బాధాకరమన్నారు. దేశంలోనే ఉన్నతమైన పదవుల్లో ఉండి అంబేద్కర్ ను అవమానించడం సరికాదన్నారు. ప్రపంచ మేధావి అంబేద్కర్ ను అవమానించే హక్కు నీకు లేదని, అంబేద్కర్‌ను అవమానించిన అమిత్ షాను వెంటనే మంత్రి పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు.అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వలనే ఈరోజు పార్లమెంట్లో ఉన్నతమైన పదవి అనుభవిస్తున్నావని తెలిపారు. ఆ మహానుభావులు పెట్టిన బిక్షాను మర్చిపోయి నోటికొచ్చినట్లు మాట్లాడటం మంచి పద్ధతి కాదన్నారు.డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ను కించపరిచి మాట్లాడినందుకు అమిత్ షా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో దేశంలో అంబేత్కర్ వదులు దళిత సంఘాలు ఏకమై పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

## అంబేడ్కర్‌పై అమిత్ షా వ్యాఖ్యలు

### అసెంబ్లీ ముందు తెలంగాణ కాంగ్రెస్ నేతల ధర్నా
### తమకు దేవుడికన్నా ఎక్కువేనన్న పిసిసి చీఫ్

**హైదరాబాద్,డిసెంబర్19:** అంబేద్కర్‌ను అవమానించిన కేంద్రహోంశాఖ మంత్రి అమిత్ షాను బర్తరఫ్ చేయాలని తెలంగాణ కాంగ్రెస్ డిమాండ్ చేసింది. పార్లమెంట్ లో అమిత్ షా చేసిన వ్యాఖ్యలకు నిరసనగా తెలంగాణ కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు నిరసనకు దిగారు. అమిత్ షా అంబేద్కర్ ను అవమానపరిచారని.. ఆయన వెంటనే రాజీనామా చెయ్యాలని డిమాండ్ చేస్తూ పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో అసెంబ్లీలోని గాంధీ విగ్రహం దగ్గర ఆందోళన చేశారు.మంత్రులు పొన్నం ప్రభాకర్, జూపల్లి కృష్ణారావు ఆందోళనలో పాల్గొన్నారు. అంబేద్కర్‌పై కేంద్ర హోం మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలకు నిరసనగా కాంగ్రెస్ ఈ ధర్నా చేస్తోంది. అంబేద్కర్ తమకు దేవుడు లెక్క అని, అమిత్ షా క్షమాపణలు చెప్పాలని పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. రాజ్యాంగ వ్యతిరేకి అమిత్ షాను బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేస్తూ అంబేద్కర్ విగ్రహం వద్ద కాంగ్రెస్ నినాదాలు చేసింది. పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. 'మేము దేవుళ్లను ఆరాధిస్తాం. డా.బీఆర్ అంబేద్కర్ కూడా మాకు దేవుడు లెక్క. అంబేద్కర్‌పై చేసిన వాఖ్యలు ప్రజల మనుసుని గాయపర్చాయి. కేంద్ర హోం మంత్రి అమిత్ షా మాటలు అగ్రవర్ణాల పోకడను గుర్తు చేసేలా ఉన్నాయి. అమిత్ షాను బర్థరఫ్ చేస్తే ప్రజల మనసుకు కలిగిన గాయానికి కొంత ఊరట కలిగినట్లు ఉంటుంది. వెంటనే ప్రధాని మోడీ స్పందించి అమిత్ షాపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం అని పిసిసి చీఫ్ అన్నారు. ఈ ఆందోళనలో మంత్రి పొన్నంతో పాటు చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి, బెల్లంపల్లి ఎమ్మెల్యే వినోద్ కుమార్,పలువురు ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు పాల్గొన్నారు. అంబేద్కర్..అంబేద్కర్. . అంబేద్కర్ అని అనడం ఈ మధ్య ఫ్యాషన్ అయిపోయింది..

## విజయవాడలో ఘనంగా నిర్వహించిన టాలెంట్ ఐకాన్ అవార్డ్స్ కార్యక్రమం

### డాక్టర్ మూసా అలీ ఖాన్ కు ఘణ సన్మానం







**(మిర్యాలగూడ టౌన్ )** టాలెంట్ ఐకాన్ అవార్డ్స్ కార్యక్రమంలో నిర్వాహకులు ఇమాన్యుల్ ఆధ్వర్యంలో అవార్డుల కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు.
ఈ కార్యక్రమంలో శ్రీమతి బి రాధికా రావు అడ్వకేట్, ఇంటర్నేషనల్ ఎంటర్ప్రెన్యూర్ %a% సోషల్ యాక్టివిటీస్ మరియు అను గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ డైరెక్టర్ డాక్టర్ గాజుల శ్రీదేవి విజయవాడ, నిర్వాహకులు ఇమ్మానియేల్ చేతుల మీదుగా టాలెంట్ ఐకాన్ అవార్డు అందుకున్నారు
డాక్టర్ మూసా అలీ ఖాన్ మాట్లాడుతూ చిన్నపిల్లలు ఆరు నెలల నుండి వృద్ధుల వరకు సెల్ ఫోన్ కు అడిక్ట్ అవుతున్నారు అటువంటి వారికి వ్యాయామం ఉండకపోవటం, వారి ఆరోగ్యాలకు సెల్ ఫోన్లు హానికరంగా మారుతున్నాయి ఇటువంటి కార్యక్రమాలలో పాల్గొని ఆటలు పాటలు,సంగీతం, సాంస్కృతిక కార్యక్రమాలు చిన్నప్పటినుండే పిల్లలకు అలవాటు చేయాలని కోరారు,కార్యక్రమ నిర్వాహకులకు ధన్యవాదాలు తెలియజేశారు.

## బిల్లులు రాక.. మిత్తీలు కట్టలేక - మాజీ సర్పంచుల సతమతం

- అప్పులు తెచ్చి గ్రామాల్లో అభివృద్ధి పనులు
- ఏడాదిగా బిల్లులు ఇవ్వని కాంగ్రెస్ సర్కారు
- డబ్బుల కోసం సంవత్సరం నుంచీ ఎదురుచూపులు
- నిరసనలను కూడా అనుమతించనిబి అ'ప్రజా' ప్రభుత్వం
- ఎక్కడికక్కడ పోలీసులతో నిర్బంధిస్తున్న వైనం
- కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్య పోరాటానికి సిద్ధమైన మాజీ సర్పంచులు



**వికారాబాద్ డిసెంబర్ 20 :** ఏడాది కాలంగా బిల్లులు చెల్లించక పోవడంతో ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అప్పులు చేసి గ్రామాల్లో అభివృద్ధి పనులు చేస్తే డబ్బులు ఇవ్వకుండా సర్కారు సతాయిస్తుండడంపై మాజీ ప్రజాప్రతినిధులు ఆవేదన చెందుతున్నారు. పెండింగ్ బిల్లుల చెల్లింపులో కాంగ్రెస్ ప్రభుత్వం జాప్యం చేస్తుండడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సర్కారుపై ఒత్తిడి తెచ్చేందుకు పోరాటానికి సిద్ధమవుతుంటే పోలీసులను పంపి అరెస్టు చేయిస్తుండడంపై మండిపడుతున్నారు. ప్రజా పాలన అంటే డబ్బులు ఇవ్వకుండా, నిరసన తెలుపనీయకుండా నిర్బంధించడమేనా? అని ప్రశ్నిస్తున్నారు.
పల్లెల అభివృద్ధి కోసం మాజీ సర్పంచులు ఎంతో కష్టపడ్డారు. సీసీ రోడ్లు, డ్రైనేజీలు, అదనపు గదులు, పైప్‌లైన్లు, బోర్ల మరమ్మతులు.. ఇలా ఎన్నో పనులు చేశారు. ప్రజలు ఇబ్బందులు పడకుండా అప్పులు తెచ్చి మరీ గ్రామాలను అభివృద్ధి పథంలో నడిపించారు. అయితే, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత సర్పంచులకు సమస్యలు మొదలయ్యాయి. సకాలంలో బిల్లులు రాక ఆర్థికంగా ఇబ్బందులు ప్రారంభమయ్యాయి. పల్లెల్లో చేసిన అభివృద్ధి పనులకు సంబంధించిన డబ్బులు రాకపోవడంతో సతమతమవుతున్నారు. ఏడాది కాలంగా అప్పులకు వడ్డీలు కడుతూనే ఉన్నారు. ఇప్పటికే చాలా మంది మిత్తీలు కట్టలేని పరిస్థితికి చేరుకున్నారు. రేవంత్ సర్కారు ఇలాగే జాప్యం చేస్తే ఇల్లు, జాగా అమ్ముకోవడం తప్ప తమకు మరో గతి లేదని మాజీ సర్పంచులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**- కేసీఆర్ హయాంలోనే ఠంచన్‌గా..**

కేసీఆర్ హయాంలో పల్లెలకు, ప్రజా ప్రతినిధులకూ సముచిత స్థానం దక్కింది. పల్లెప్రగతి పేరుతో బీఆర్ఎస్ ప్రభుత్వం గ్రామాలను అభివృద్ధి బాట పట్టించింది. వేలాది కోట్ల రూపాయలతో పచ్చదనం, పరిశుభ్రతకు పెద్దపీట వేసింది. ఊరూరా డ్రైనేజీలు, సీసీ రోడ్లు, వైకుంఠధామాలు, నర్సరీలు ఏర్పాటు చేశారు. రెండు నెలలకోసారి ఠంచన్‌గా గ్రామపంచాయతీ బిల్లులు చెల్లించారు. అలాగే, పంచాయతీ సిబ్బందికి, పారిశుద్ధ్య కార్మికులకు క్రమం తప్పకుండా వేతనాలు ఇచ్చారు. సర్పంచులకు, ఎంపీటీసీలకూ గౌరవ వేతనం ఇచ్చారు. కానీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక పరిస్థితి పూర్తిగా మారిపోయింది. ఏడాది కాలంగా బిల్లుల చెల్లింపులు నిలిచి పోయాయి. జీతాల కోసం పారిశుద్ధ్య కార్మికులు ఆందోళనలకు దిగుతున్నారు. పెండింగ్ బిల్లుల కోసం మాజీ సర్పంచులు రోడ్డెక్కుతునారు.

**- రూ.కోట్లల్లో బకాయిలు**

మాజీ సర్పంచులకు ప్రభుత్వం రూ.కోట్లల్లో బకాయిలు చెల్లించాల్సి ఉంది. కేసీఆర్ హయాంలో సకాలంలో బిల్లులు రావడంతో ప్రజాప్రతినిధులంతా అప్పులు తెచ్చి మరీ గ్రామాల అభివృద్ధి కోసం ఖర్చు పెట్టారు. కానీ కాంగ్రెస్ వచ్చాక కథ మారింది. బిల్లులు పెండింగ్‌లో పడ్డాయి.వడ్డీలు కట్టడానికే పైసలు లేకపోవడంతో సర్కారుపై ఉద్యమానికి సిద్ధమయ్యారు. కానీ ప్రభుత్వమేమో పోలీసులను దింపి ముందస్తు పేరుతో నిర్బంధిస్తున్నది. అభివృద్ధి పనులు చేసేందుకు కాంట్రాక్టర్లు ఎవరూ ముందుకు రాకపోతే తాము పనులు చేశామని, కానీ ప్రభుత్వం ఇలా వేధించడం సరికాదని మాజీ సర్పంచులు వాపోతున్నారు. వెంటనే బిల్లులు మంజూరు చేయాలని, లేకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరిస్తున్నారు.

**- కేసీఆర్ ఉన్నప్పుడు మంచిగుండె..**

కాంగ్రెస్ ప్రభుత్వం అచ్చినప్పటి నుంచీ బిల్లులు అస్తలేవు. వడ్డీకి తెచ్చి గ్రామంలో అభివృద్ధి పనులు చేసినం. కానీ పైసలు రాక మస్తే పరేషన్ అవుతున్నది. కేసీఆర్ ఉన్నప్పుడే మంచిగుండె. అప్పట్లో పంచాయతీలకు సంబంధించిన బిల్లులు రెండు నెలల్లోనే అస్తుండే. కానీ ఇప్పుడట్ల లేదు. ప్రజల కోసం ఖర్చు పెట్టిన డబ్బులను ఇయ్యకుండా సతాయించుడు మంచిగ లేదు. ప్రభుత్వం వెంటనే బిల్లులు మంజూరు చెయ్యాలే. డబ్బుల కోసం పోరాటం చేద్దామంటే పోలీసులతోని అరెస్టు చేయిస్తుండ్రు. ఏం జెయ్యాల్నో ఏమో అర్థమైతలేదు. అంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**12 లక్షలు రావాలె**

గ్రామ అభివృద్ధి చేయడమే లక్ష్యంగా అప్పులు తెచ్చి పనులు జేసినం. ఏడాది దాటిపోయింది. ఇప్పుడు వడ్డీ కూడా కట్టలేని పరిస్థితి ఏర్పడింది.12 లక్షలు రావాలి ఏడాది నుంచి ఒక్క రూపాయి కూడా ప్రభుత్వం ఇయ్యకపాయే. వడ్డీ ఎట్ల గట్టాలే, అసలు ఎట్ల తెంపాలే అర్థమైతలేదు. ప్రభుత్వం ఇప్పుడన్న మాబాధలను గుర్తించి పెండింగ్‌లో ఉన్న బిల్లులు చెల్లించాలే.
%-% పరిగి మండలం రాగాపూర్ మాజీ సర్పంచ్ జగన్

**- వడ్డీకి తెచ్చి పనులు చేయించిన.**

గ్రామంలో సీసీ రోడ్డు,డ్రైనేజీలు,బోర్ల మరమ్మతులు, ఇతర అభివృద్ధి పనులు చేసేందుకు మిత్తీకి పైసలు తెచ్చి ఖర్చు చేసిన. రూ.38లక్షల బిల్లులు రావాలె.ఏడాది అయిపోయింది.ప్రభుత్వం నుంచి రూపాయి రావడం లేదు అప్పు తెచ్చి అభివృద్ధి పనులు చేస్తే చిప్ప చేతికొచ్చేటట్లు ఉన్నది. ఖర్చు పెట్టింది ప్రజల కోసమే కదా.. బిల్లులు ఇవ్వకుండా ప్రభుత్వం మమ్మల్ని ఇబ్బంది పెట్టుడు కరెక్టు కాదు. వెంటనే పెండింగ్ బిల్లులు చెల్లించాలి..
**– పరిగి మండలం యబాజీ గూడెం మాజీ సర్పంచ్ ప్రవీణ్,**

## సీఎం కప్ బాడ్మింటన్ పోటీలు ప్రారంభించిన టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిసెంబర్ 19.** పాల్వంచ కేటిపిఎస్ ఇండోర్ స్టేడియంలో సీఎం కప్ పోటీల్లో భాగంగా బ్యాట్మింటన్ పోటీలను టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు కమిటీ సభ్యులు రాజేంద్ర ప్రసాద్,చంద్రకళ, రవి లతో కలిసి టాస్ వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ క్రీడలకు ప్రభుత్వం ప్రోత్సాహం ఇస్తుందని, పేద విద్యార్థులు పాఠశాలలో క్రీడా ఉపాధ్యాయులతో నిత్యం క్రీడలను నేర్చుకోవడం వలన మండల స్థాయి నుండి డివిజన్ స్థాయి, జిల్లాస్థాయి, రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొని మంచి భవిష్యత్తును పొందవచ్చు అని, దేశానికి మంచి పేరు తెచ్చే విధంగా ఆటల పోటీలలో పథకాలను సాధించి దేశం గర్వపడేలా యువతి యువకులు సన్మార్గంలో నడుచుకొని దేశం పేరు దేశదేశాలలో మారు మ్రగేలా పేరు ప్రఖ్యాతులు సంపాదించాలన్నారు.

## అనారోగ్య సమస్యలతో మరణించిన ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ కుటుంబానికి చెక్కును అందజేసిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిసెంబర్ 19.** జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ గా పనిచేస్తున్న బి.కోటేశ్వరరావు ఇటీవల అనారోగ్య సమస్యలతో మరణించారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ తమ కార్యాలయంలో మరణించిన హెడ్ కానిస్టేబుల్ కుటుంబానికి 8,58,320/- రూపాయల చెక్కును అందజేశారు.భద్రతా విభాగం నుంచి ఎక్స్‌గ్రేషియా రూపంలో ఈ నగదును వారికి అందజేయడం జరిగిందని తెలియజేశారు. హెడ్ కానిస్టేబుల్ కోటేశ్వరరావు కుటుంబ ప్రస్తుత పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ శాఖలో పనిచేసే అధికారులు మరియు సిబ్బంది మానసికంగా మరియు శారీరకంగా దృఢంగా ఉంటూ ఎప్పటికప్పుడు తమ ఆరోగ్యాల పట్ల జాగ్రత్తలు పాటించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏఆర్ డిఎస్పీ సత్యనారాయణ,ఆర్ఐలు లాల్ బాబు,కృష్ణారావు,జిల్లా కార్యాలయ ఏఓ అజ్మీరా మంజ్యా నాయక్,సూపరిండెంట్ సత్యవతి,జిల్లా పోలీసు అధికారుల సంఘం అధ్యక్షుడు శ్రీనివాసరావు మరియు తదితరులు పాల్గొన్నారు.

## 2025 నూతన సంవత్సర ఎల్ఐసి డైరీ మరియు క్యాలెండర్ ను ఆవిష్కరించిన సిపిఐ మహిళా సమైక్య జిల్లా గౌరవ అధ్యక్షురాలు బరిగెల సంపూర్ణ



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిసెంబర్ 19.** కొత్తగూడెం జిల్లా కేంద్రం కొత్తగూడెం నియోజకవర్గం చుంచుపల్లి మండలం 3ఇంక్లైన్ గ్రామపంచాయతీ లో 2025 నూతన సంవత్సర (లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్) ఎల్ఐసి డైరీ మరియు క్యాలెండర్ ను ఆవిష్కరించిన సిపిఐ మహిళా సమైక్య జిల్లా గౌరవ అధ్యక్షురాలు బరిగెల సంపూర్ణ.ఈ కార్యక్రమంలో సిపిఐ మహిళా సమైక్య జిల్లా కోశాధికారి, ఎల్ఐసి అడ్వైజర్ ఎస్.కె షాహిన్, జిల్లా నాయకులు మద్దెల విజయలక్ష్మి, ఎస్.పద్మలత, సిపిఐ యువజన సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కార్యదర్శి బరిగెల భూపేష్ కుమార్, జిల్లా నాయకులు బి.నరేష్ ,వంశీ, సురేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేట్ స్థాయి వైద్యం పేదలకు చేరువ చేయాలి

### సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిసెంబర్ 19.** కొత్తగూడెం కార్పొరేట్ స్థాయి వైద్య సేవలు పేదలకు చేరువ చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి, కొత్తగూడెం మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. పట్టణంలోని గణేష్ టెంపుల్ ఏరియాలో నూతనంగా ఏర్పాటు చేసిన ఆదిత్య ప్రైవేట్



ఆస్పత్రిని గురువారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. అన్ని సౌకర్యాలు ఉన్న ఆస్పత్రులు అందుబాటులో లేకపోవడంతో అత్యవసర పరిస్థితిలో రోగులు హైదరాబాద్, ఖమ్మం వంటి నగరాలకు వెళ్లి ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని, ఈ పరిస్థితులను అధిగమించేందుకు ప్రస్తుతం ఉన్న ఆస్పత్రులు తమ సేవలను మెరుగుపర్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ధనార్జనకు కాకుండా సేవా దృక్పథంతో వైద్య శాలలు కొనసాగించాలని సూచించారు. ఏజెన్సీ గ్రామాలకు కేంద్రంగా వున్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో ఆదిత్య ఆస్పత్రిని నెలకొల్పి పేదలకు వైద్యసేవలు అందించేందుకు ముందుకు రావడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ కాపు సీతాలక్ష్మి, కౌన్సిలర్ రావి మమత, కౌన్సిలర్లు, నాయకులు, వైద్యులు ప్రవీణ్, కృష్ణ ప్రసాద్, నాగరాజు, కోనేరు చిన్ని, విజయ్, సత్యనారాయణ చారి, పిడుగు శ్రీను, రవీందర్, మసూద్, రజాక్, కాసుల వెంకట్, రావి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక ర్యాంపుల పేరుతో పంచాయతీలో ఉన్న ఆదివాసి గ్రామాలను గ్రూపులుగా విడదీస్తున్న ఇసుక దళారీ వ్యవస్థ

### గోండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు పాయం సత్యనారాయణ



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిసెంబర్ 19.** చర్ల మండలం గురువారం నాడు మండల కేంద్రంలో ఇర్పా ప్రకాష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో గోండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు పాయం సత్యనారాయణ పాల్గొని మాట్లాడుతూ అడవి మీద భూమి మీద ఇతర సహజ వనరులపై ఆదివాసీలకు హక్కు ఉన్నప్పటికీ ఆ యొక్క వనరులు ఆదివాసులకు పూర్తిస్థాయిలో అందడం లేదని ఆందోళన వ్యక్త పరిచారు.షెడ్యూల్ ప్రాంతాలలో గోదావరి పరి వాహక ప్రాంతాలైన భద్రాచలం నుండి వాజేడు వరకు అటు బూర్గంపాడు నుండి ఏటూరునాగారం వరకు కొనసాగుతున్న ఇసుక ర్యాంపులు అందులో గిరిజన మహిళ సొసైటీలు పేరుకు మాత్రమే పెత్తనం మొత్తం రేసింగ్ కాంట్రాక్టర్లదే కొనసాగుతుందని అన్నారు ఇసుక ర్యాంపుల పేరుతో మొత్తం గ్రామాలలో అమాయక ఆదివాసీల మధ్య గొడవలు పెట్టిగి పోతున్నాయని ప్రశాంతంగా ఉన్న ఆదివాసి గ్రామాలు ఇసుక ర్యాంపుల వల్ల శాంతి భద్రతలకు విఘాతం కలిగించే విధంగా ఇసుక పెట్టుబడిదారులు గ్రామాలలో ఉన్న పెద్ద మనుషులు మరియు మహిళలు యువకులకు తలమో పలమో ఇచ్చి గ్రూపులుగా తయారు చేస్తున్నారని ధ్వజమెత్తారు.గడిచిన 10 ఏండ్ల కాలంలో ఇసుక ర్యాంపుల నుండి సొసైటీ సభ్యులు గానీ ఆయా పంచాయతీ పరిధిలో గల ఆదివాసి ప్రజలు ఏ మేరకు ఆర్థికంగా అభివృద్ధి చెందారో అధికారులు వెల్లడించాలని అన్నారు. ప్రతి సొసైటీ సభ్యుల బ్యాంక్ బ్యాలెన్స్ ఎన్ని లక్షల రూపాయల జమ చేసి ఆర్థికంగా ఇసుక ర్యాంపుల ద్వారా ఎదిగారని సూటిగా ప్రశ్నించారు పంచాయతీ పరిధిలో గల కొన్ని గ్రామాలను రెవెన్యూ సరిహద్దు బౌండరీలు లేనప్పటికీ ఆదివాసీలకు ఇసుక ర్యాంపు పేరుతో ఆశ చూపి ఇబ్బడి ముబ్బడిగా 10 లేక 12 మందిని సొసైటీ సభ్యుల పేరుతో రిజిస్ట్రేషన్ చేయించుకుని గ్రామాలలో గొడవలకు హోజ్యం పోస్తున్నారని విమర్శించారు ఈ యొక్క కార్యక్రమంలో మానవ హక్కుల సంఘము జిల్లా అధ్యక్షులు ముత్తవరపు జానకిరామ్ బీరబోయిన శేఖర్ శరం రవీందర్ శరం సుధాకర్ పాల్గొన్నారు.

## సీఎం కప్ 2024 లో భాగంగా 16వ తేదీన భద్రాచలం సిటీ స్టైల్ సెంటర్లో నిర్వహించిన జిల్లాస్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలలో గెలుపొందిన భద్రాద్రి జిల్లా క్రీడాకారు




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిసెంబర్ 19.** భద్రాద్రి జిల్లా క్రీడాకారులకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్పోర్ట్స్ ఆఫీసర్ పరందరామిరెడ్డి రామచంద్ర డిగ్రీ కళాశాలలోని మైదానంలో ప్రథమ ద్వితీయ తృతీయ స్థాయి క్రీడాకారులకు పతకాలు ఇవ్వడం జరిగింది. ఈ గెలుపొందిన క్రీడాకారులను స్పోర్ట్స్ ఆఫీసర్ పరంవంద రామిరెడ్డి గారు అభినందించడం జరిగింది. ఈ జిల్లా స్థాయిలో ప్రథమ స్థాయిలో గెలుపొందిన క్రీడాకారులు ఈనెల 27 నుంచి జనవరి రెండు వరకు హైదరాబాదులో నిర్వహించే సీఎం కప్ 20 24 లో "స్టేట్ పవర్ లిఫ్టింగ్ లో ఆడటానికి ఎంపిక అవుతారని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ ఆఫీసర్ పరంధరామిరెడ్డి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ జివి రామిరెడ్డి జిల్లా కోశాధికారి మహంతి వెంకటకృష్ణాజి ( సీనియర్ నేషనల్ పవర్ లిఫ్టర్) మరియు సీనియర్ అసిస్టెంట్ తిరుమల రావు గారు మరియు క్రీడాకారులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## గురుకుల విద్యార్థిని పరామర్శించిన జువ్వాడి కృష్ణారావు



**కోరుట్ల , డిసెంబర్19:** కోరుట్ల నియోజకవర్గం మెట్పల్లి మండలంలోని పెద్దాపూర్ గురుకుల పాఠశాలలో పాముకాటుకు గురైన విద్యార్థిని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు ఈరోజు పరామర్శించారు కోరుట్ల లోని ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థిని కృష్ణారావు పరామర్శించి తగిన వైద్యం అందించాల్సిందిగా వైద్యులను కోరారు విద్యార్థులు అధైర్య పడాల్సిన అవసరం లేదని రాష్ట్ర ప్రభుత్వం గురుకుల లా పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందని జువ్వాడి కృష్ణారావు అన్నారు అంతకుముందు పెద్దాపూర్ గురుకుల పాఠశాలలో జువ్వాడి కృష్ణారావు సందర్శించి పాఠశాల విద్యార్థులతో భోజనము ఇతర వసతుల గురించిఅడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో జెట్టి లింగం తిరుమల గంగాధర్ బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు పెరుమాండ్ల సత్యనారాయణ అల్లూరి మహేందర్ రెడ్డి కోరుట్ల మున్సిపల్ కౌన్సిలర్ నాగభూషణం లింబాద్రి నర్సయ్య ఇతర కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

## ఇంటర్ విద్యార్థులకు ఇంగ్లీష్ సబ్జెక్టు పై అవగాహన సదస్సు



**హుజురాబాద్, డిసెంబర్ 19:** హుజురాబాద్ పట్టణంలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురు వారం రోజున విద్యార్థిని విద్యా ర్థులకు కాకతీయ యూని వర్సిటీ రిటైర్డ్ ప్రొఫెసర్, భవన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ స్పోకెన్ ఇంగ్లీష్ హన్మకొండ నిర్వా హకులు జి.దామోదర్ ఆంగ్ల ము లో గల సందేహాలను సుల భమైన పద్ధతిలో బోధించారు. వార్షిక పరీక్షలకు ఎలా ప్రిపేర్ కావాలి, తరచుగా ఇంగ్లీష్ సబ్జెక్టు లో చేసే తప్పులను విద్యార్థులకు తెలుపుతూ, ఏవిధముగా చదివితే గరిష్ఠ మార్కులు సాధించగలమో సులభ పద్ధతిలో వివరించారు. ఇట్టి కార్యక్రమం లో కళాశాల ప్రిన్సిపాల్ వి.అంజనేయరావు, ఇంగ్లీష్ అధ్యాపకురాలు ఆర్.రజిత, ఇతర అధ్యాపకులు సుగుణ, తులసీ దాసు, జ్యోతి, శైలజ, రేణుకా, సాయిచరణ్ విద్యార్థులు పాల్గొన్నారు.



## చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందిస్తాం

### –వొడితల ప్రణవ్

**హుజూరాబాద్, డిసెంబర్ 19:** హుజూరాబాద్ డివిజన్ పరిధిలో చివరి ఆయకట్టు వరకు సాగునీరు రైతులకు అందిస్తామని, కాంగ్రెస్ అంటేనే రైతు ప్రభుత్వమని, రైతులను అన్ని విధాలా ఆదుకుంటామని హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ వొడితల ప్రణవ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు ఎస్ఆర్ఎస్పీ పరిధిలో ఉన్నటువంటి రైతులకు జనవరి ఒకటి నుంచి సాగునీరు విడుదల చేస్తామని దానికి సంబంధించిన ప్రణాళికలను అధికారులు రూపొందించారని, ఈ విషయమై ఇప్పటికే అధికారులతో మాట్లాడమని, రైతులకు సాగునీరు కొరకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

## బూత్ అధ్యక్షునిగా మర్రి పెల్లి నవీన్..



**కోరుట్ల , డిసెంబర్19:** కోరుట్ల పట్టణంలోని 25 వార్డ్ లో168 బూత్ అధ్యక్షునిగా మర్రి పెల్లి నవీన్ నీ నియమి%శీ%చినట్లు జగిత్యాల జిల్లా ప్రధానకార్యదర్శి కోరుట్ల ఇంచార్జ్ డా.యాదగిరిబాబు తెలిపారు ,ఇట్టి కార్యక్రమంలో కోరుట్ల పట్టణ బిజెపి అధ్యక్షుడు బింగి వెంకటేష్, కౌన్సిలర్ మాడవేనినరేష్, సోరుపాక రమేష్ ,బీజేవైఎం అధ్యక్షుడు కలాలసాయిచంద్, ఎర్రా రాజేందర్, చెట్పల్లి సాగర్, రాచకొండ రంజిత్, రాచకొండ మహేష్ , మారుపాక గంగాధర్,చిరిమల్ల అరుణ్,సూతరి కిషోర్, ఎదమనపల్లి సాయి,హరీష్, సుతరి తరుణ్, మామిడిపల్లి రాజేష్ తదితరులు పాల్గొన్నారు ఇట్టి నియామకం పై బూత్ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## బ్రహ్మ కుమారి చారిటీ సిల్వర్ జూబ్లీ వేడుకలు

### హాజరైన జగిత్యాల జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు..



**కోరుట్ల , డిసెంబర్19:** కోరుట్ల మండలంలోని కల్లూర్ గ్రామ సమీపంలో గల విశ్వ కళ్యాణి భవన ప్రారంభోత్సవం బ్రహ్మ కుమారి చారిటీస్ వారి సిల్వర్ జూబ్లీ (25 వ సంవత్సర) వేడుకలో పాల్గొన్న జగిత్యాల జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు దారిశెట్టి రాజేశం, వనతడుపుల అంజయ్య, వసపరి చంద్రమోహన్, పాల్గొన్నారు.ద

## తెలంగాణ రాష్ట్ర పద్మశాలీ సంఘం (టి ఆర్ పి ఎస్ ) రాష్ట్ర కార్యదర్శిగా జిల్లా ధనుంజయ్..



**కోరుట్ల , డిసెంబర్19:** జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణానికి చెందిన జిల్లా ధనుంజయ్ ని తెలంగాణ రాష్ట్ర పద్మశాలీ సంఘం ( టి ఆర్ పి ఎస్ ) రాష్ట్ర కార్యదర్శిగా నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షుడు వల్లకటి రాజ్ కుమార్ , ప్రధాన కార్యదర్శి అప్పం శ్రీనివాసరావు గురువారం నియామక ఉత్తర్వులు జారీ చేశారు.తెలంగాణ పద్మశాలీ సంఘం అభ్యున్నతికి , సమాజ హిత కార్యక్రమాలు చేస్తున్న కృషిని గుర్తించి రాష్ట్ర కార్యదర్శి బాధ్యతలు అప్పగించినట్లు రాష్ట్ర అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులు పేర్కొన్నారు.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర పద్మశాలీ సంఘం రాష్ట్ర కార్యదర్శిగా జిల్లా ధనుంజయ్ మాట్లాడుతూ..పద్మశాలీల సంక్షేమానికి అభ్యున్నతికి ఎల్లవేళలా కృషి చేస్తానని తెలిపారు.తన నియామకానికి సహకరించిన పద్మశాలీ సంఘం నాయకులు రుద్ర శ్రీనివాస్, బోగ వెంకటేశ్వర్లు తో పాటు రాష్ట్ర , జిల్లా , పట్టణ , మండల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.జిల్లా ధనుంజయ్ నియామకం పట్ల పద్మశాలీ సంఘం పట్టణ అధ్యక్షుడు గుంటుక ప్రసాద్ , వృద్ధుల సంఘం నాయకులు ఎక్కలదేవి గంగాధర్ , సిరిపురం గంగాధర్ , వంగరి రామకృష్ణ తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

## నీ పాట తెలంగాణ బలగాన్నీ మళ్లీ చాటింది : కేటీఆర్



**హైదరాబాద్,డిసెంబర్ 19** ప్రముఖ జానపద కళాకారుడు బలగం మొగులయ్య మృతిపట్ల బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంతాపం వ్యక్తం చేశారు. ఆయన పాటకు చలించని హృదయం లేదన్నారు. పాట ద్వారా తెలంగాణ ప్రేమైక జీవనాన్ని ఆవిష్కరించారని చెప్పారు. మాయమైపోతున్న కుటుంబ సంబంధాలను మళ్లీ గుర్తుచేశారన్నారు. మొగులయ్య మరణించినా పాట రూపంలో బతికే ఉంటారని చెప్పారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ఆకాంక్షించారు. 'నీ పాటకు చెమర్చని కళ్లు లేవు, చలించని హృదయం లేదు. నీ పాట ద్వారా తెలంగాణ ప్రేమైక జీవనాన్ని ఆవిష్కరించావ్. మాయమైపోతున్న కుటుంబ సంబంధాలను మళ్లీ గుర్తు చేసింది. మొగులయ్య.. నీ పాట తెలంగాణ బలగాన్ని మళ్లీ చాటింది. మానవీయకోణాన్ని ఆకాశమంత ఎత్తులో నిలిపింది. మొగులయ్య గారు మరణించినా పాట రూపంలో బతికే ఉంటారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలి. వారి కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలి' అని ట్వీట్ చేశారు.

# రెచ్చిపోయిన స్మృతి మంధానా.. వెస్టిండీస్ వుమెన్ టీమ్‌పై ఇండియా వుమెన్ భారీ స్కోరు

స్మృతి మంధానా కెప్టెన్ ఇన్నింగ్స్ ఆడింది. వెస్టిండీస్ వుమెన్ టీమ్ తో మూడో టీ20లో హర్మన్‌ప్రీత్ కౌర్ లేకపోవడంతో కెప్టెన్ గా వ్యవహరిస్తున్న ఆమె.. 47 బంతుల్లోనే 77 రన్స్ చేసింది. అయితే మధ్యలో ఆమె తాను వరుసగా ఆడిన ఏడు బంతులనూ బౌండరీలు, సిక్స్ గా మలచడం విశేషం. ఇక చివర్లో రిచా ఘోష్ కేవలం 21 బంతుల్లో 54 రన్స్ చేసింది. దీంతో ఇండియన్ వుమెన్స్ 20 ఓవర్లలో 4 వికెట్లకు 217 రన్స్ చేసింది.స్మృతి మంధానా.. 4, 4, 4, 4, 6, 4, 4స్మృతి మంధానా ఓపెనర్ గా వచ్చింది. ఇన్నింగ్స్ మూడో ఓవర్లో చినెలీ హెన్రీ వేసిన నాలుగు, ఐదు, ఆరు బంతుల్లో వరుసగా మూడు బౌండరీలు బాదింది. ఇక నాలుగో ఓవర్లో రెండు, మూడు, నాలుగు, ఐదు బంతుల్లో మరోసారి 4, 6, 4, 4 కొట్టడం విశేషం. దీంతో ఈ ఏడు బంతుల్లోనే ఆమె 30 పరుగులు చేసినట్లయింది. విండీస్ బౌలర్లపై విరుచుకుపడిన స్మృతి..



కెప్టెన్ ఇన్నింగ్స్ ఆడింది.ఈ సిరీస్ తొలి టీ20లో 49 పరుగులతో ఇండియా గెలవగా.. రెండో టీ20లో విండీస్ గెలిచింది. మూడో టీ20లో మాత్రం స్మృతి, రిచా చెలరేగడంతో ఇండియా భారీ స్కోరు చేయగలిగింది. చివరికి స్మృతి 47 బంతుల్లో 13 ఫోర్లు, ఒక సిక్స్ తో 77 రన్స్ చేసింది. అందులో 48 పరుగులు బౌండరీల రూపంలోనే వచ్చాయి.చివర్లో చెలరేగిన రిచాఇక స్మృతి మంధానా తుఫాను వెలిసిందనుకుంటే.. చివర్లో వచ్చిన రిచా ఘోష్ సునామీలా విండీస్ బౌలర్లపై విరుచుకుపడింది. ఆమె కేవలం 18 బంతుల్లోనే హాఫ్ సెంచరీ చేసింది. వచ్చీ రావడంతోనే బౌండరీల వర్షం కురిపించింది. చివరికి 5 సిక్స్ లు, 3 ఫోర్లతో 21 బంతుల్లోనే 54 రన్స్ చేసింది. ఇక రాఘవి బిస్త్ 22 బంతుల్లో 31, జెమీమా రోడ్రిగ్స్ 28 బంతుల్లో 39 రన్స్ చేశారు.దీంతో ఇండియన్ వుమెన్స్ టీమ్ 20 ఓవర్లలో 4 వికెట్లకు 217 రన్స్ చేసింది. మన బ్యాటర్ల ధాటికి విండీస్ బౌలర్ డియాండ్రా డాటిన్ 4 ఓవర్లలోనే 54 రన్స్ ఇచ్చింది.

# వచ్చే మూడేళ్ల పాటు ఇండియా, పాకిస్థాన్ మ్యాచ్‌లన్నీ తటస్థ వేదికల్లోనే.. ఛాంపియన్స్ ట్రోఫీ హైబ్రిడ్ పద్ధతిలోనే


ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ నిర్వహణపై వివాదానికి తెరపడింది. ఈ మెగా టోర్నీని హైబ్రిడ్ పద్ధతిలోనే నిర్వహించాలని ఐసీసీ నిర్ణయించింది. గురువారం (డిసెంబర్ 19) ఈ మేరకు అధికారిక ప్రకటన జారీ చేసింది. దీంతో ఇండియా, పాకిస్థాన్ మ్యాచ్ తోపాటు ఇండియా ఆడే అన్ని మ్యాచ్ లు తటస్థ వేదికలోనే జరుగుతాయి.అంతేకాదు వచ్చే మూడేళ్ల పాటు పాకిస్థాన్ ఆతిథ్యమివ్వబోయే ఐసీసీ టోర్నీల్లో ఇండియా మ్యాచ్ లు, ఇండియా ఆథిత్యమివ్వబోయే ఐసీసీ టోర్నీల్లో పాకిస్థాన్ మ్యాచ్ లు తటస్థ వేదికల్లోనే జరగనున్నాయి.హైబ్రిడ్ పద్ధతిలోనే ఛాంపియన్స్ ట్రోఫీవచ్చే ఏడాది ఫిబ్రవరిలో జరగనున్న ఛాంపియన్స్ ట్రోఫీ పాకిస్థాన్ తోపాటు తటస్థ వేదికలోనూ జరగనుంది. ఈ హైబ్రిడ్ విధానాన్ని గురువారం (డిసెంబర్ 19) ఐసీసీ ఆమోదించింది. ప్రతిగా ఇండియా నిర్వహించబోయే అన్ని ఐసీసీ టోర్నీల్లో పాకిస్థాన్ మ్యాచ్ లు కూడా తటస్థ వేదికలోనే జరుగుతాయి. 2024-27 మధ్య ఇండియా, పాకిస్థాన్ లలో జరగబోయే అన్ని ఐసీసీ టోర్నీలకు ఇది వర్తిస్తుంది. 2025 ఐసీసీ మెన్స్ ఛాంపియన్స్ ట్రోఫీతోనే ఈ కొత్త ఒప్పందం అమల్లోకి వస్తుంది.
ఆ తర్వాత ఇండియాలో జరగనున్న 2025 వుమెన్స్ వన్డే వరల్డ్ కప్, 2026 మెన్స్ టీ20 వరల్డ్ కప్ లకు కూడా ఇదే వర్తిస్తుంది. 2026 టీ20 వరల్డ్ కప్ కు ఇండియాతోపాటు శ్రీలంక కూడా ఆతిథ్య దేశంగా ఉండటంతో ఇండియా, పాకిస్థాన్ మ్యాచ్ ఆ దేశంలో జరుగుతుంది. దీనికి అంగీకరించినందుకుగాను పాకిస్థాన్ కు 2028లో జరగబోయే వుమెన్స్ టీ20 వరల్డ్ కప్ ఆతిథ్య హక్కులను కట్టబెట్టారు. తటస్థ వేదిక ఏది అనేది ఆతిథ్య దేశం నిర్ణయిస్తుంది. దీనిని ఐసీసీ ఆమోదించాల్సి ఉంటుంది. ఇప్పుడు 24 గంటల్లోనే



పాకిస్థాన్ ఛాంపియన్స్ ట్రోఫీ కోసం తటస్థ వేదిక ఏదో నిర్ణయించాలి. యూఏఈకే ఎక్కువ అవకాశాలు ఉండగా.. శ్రీలంకకు కూడా అవకాశం ఉంది.
ట్రయాంగులర్ లేదా క్వాడ్రాంగులర్ సిరీస్‌తాజాగా ఐసీసీ సమావేశంలో ఇండియా, పాకిస్థాన్ లతో కూడిన ట్రయాంగిల్ లేదా క్వాడ్రాంగులర్ సిరీస్ నిర్వహణపైనా చర్చించారు. చర్చల్లో భాగంగా పాకిస్థాన్ క్రికెట్ బోర్డు ఈ ప్రతిపాదనను తీసుకొచ్చింది. ఈ టోర్నమెంట్ కు తాము అభ్యంతరం చెప్పబోమని, అయితే తటస్థ వేదిక నిబంధన ఐసీసీ టోర్నీల్లాగే దీనికీ వర్తిస్తుందని మాత్రం ఐసీసీ స్పష్టం చేసింది. ఇలాంటి టోర్నీ నిర్వహణ మొత్తం బీసీసీఐ, పీసీబీ మధ్యే ఉంటుందని తెలిపింది.ఛాంపియన్స్ ట్రోఫీకి మరో రెండు నెలలు మాత్రమే ఉన్న నేపథ్యంలో ఈ ఒప్పందంతో అన్ని క్రికెట్ బోర్డులు ఊపిరి పీల్చుకున్నాయి. ఛాంపియన్స్ ట్రోఫీ నిర్వహణ విషయంలో కొన్నాళ్లుగా పీసీబీ, బీసీసీఐ మధ్య మాటల యుద్ధం నడిచిన విషయం తెలిసిందే. ఒకవేళ పాకిస్థాన్ కు ఇండియా రాకపోతే.. తాము కూడా 2026లో జరిగే టీ20 వరల్డ్ కప్ ను బాయ్‌కాట్ చేస్తామని కూడా పీసీబీ హెచ్చరించింది.

# ఆస్ట్రేలియా జర్నలిస్టుతో గొడవకు దిగిన విరాట్ కోహ్లి.. తప్పుగా అర్థం చేసుకున్నాడంటూ

టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లి ఆస్ట్రేలియా మీడియాతో గొడవకు దిగాడు. గురువారం (డిసెంబర్ 19) బ్రిస్బేన్ నుంచి మెల్‌బోర్న్ చేరుకున్న టీమిండియాతోపాటు ఉన్న కోహ్లి.. ఓ జర్నలిస్టు, కెమెరామ్యాన్ తో వాదించాడు. తన భార్యాపిల్లలతో కలిసి వెళ్తున్న సమయంలో ఫొటోలు, వీడియోలు తీస్తున్నారని అతడు పొరపడినట్లు ఛానెల్ 7 రిపోర్టు తెలిపింది.కోహ్లి గొడవ.. ఏం జరిగిందంటే?ఆస్ట్రేలియాతో మెల్‌బోర్న్ లో డిసెంబర్ 26 నుంచి జరగబోయే బాక్సింగ్ డే టెస్టు కోసం టీమిండియా గురువారం (డిసెంబర్ 19) అక్కడికి చేరుకుంది. ఎయిర్‌పోర్టులో తన ఫ్యామిలీతో కలిసి వెళ్తున్న సమయంలో తన అనుమతి లేకుండా అక్కడి మీడియా తన ఫొటోలు, వీడియోలు తీస్తుందని అతడు భావించాడు. తన పిల్లల వైపు కెమెరాలు ఉంచిన ఓ ఆస్ట్రేలియా టీవీ జర్నలిస్టుతో కోహ్లి వాగ్వాదానికి దిగినట్లు ఛానెల్ 7 రిపోర్టు తెలిపింది.“అక్కడ కెమెరాలతో వేచి చూస్తున్న వారిని చూడగానే కోహ్లి సహనం కోల్పోయాడు. తన పిల్లలతో కలిసి తనను వీడియో తీస్తున్నారని అతడు అపార్థం



చేసుకున్నాడు” అని ఛానెల్ 7 రిపోర్టర్ థియో డోరోపోలస్ తెలిపారు. అది చూసిన కోహ్లి.. “నా పిల్లలతో ఉన్నప్పుడు నాకు కొంచెం ప్రైవసీ కావాలి. నన్ను అడగకుండా వీడియో తీయకూడదు” అని ఆ జర్నలిస్టుతో అన్నట్లు వినిపించింది. అయితే తాము వీడియో తీయడం లేదని సదరు జర్నలిస్టు, కెమెరాపర్సన్.. విరాట్ కోహ్లికి వివరించే ప్రయత్నం చేశారు.
దీంతో అతడు శాంతిచాడు. ఛానెల్ 7 కెమెరాపర్సన్ తో చేయి కలుపుతూ కోహ్లి అక్కడి నుంచి వెళ్లిపోయాడు.బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ ఇలా..బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో ఇప్పటికే మూడు టెస్టులు ముగిశాయి. తొలి టెస్టులో ఇండియా, రెండో టెస్టులో ఆస్ట్రేలియా గెలవగా.. మూడో టెస్టు డ్రా అయింది. దీంతో ఐదు టెస్టుల సిరీస్ 1-1తో సమంగా ఉంది. ఇప్పుడు డిసెంబర్ 26 నుంచి మెల్‌బోర్న్ లో బాక్సింగ్ డే టెస్టు జరగనుంది. అయితే ఈ సిరీస్ లో కోహ్లి దారుణమైన ఫామ్ లో ఉన్నాడు పెర్త్ టెస్టు రెండో ఇన్నింగ్స్ లో సెంచరీ చేసినా.. తర్వాత వరుసగా 5, 7, 11, 11 స్కోర్లు మాత్రమే చేశాడు.ఆఫ్ సైడ్ లో దూరంగా వెళు న్న బంతిని వేటాడి పదే పదే ఔటవుతుండటం ఆందోళన కలిగిస్తోంది. ఈ నేపథ్యంలో మిగిలిన రెండు టెస్టుల్లో అతడు ఎలా రాణిస్తాడన్నది ఆసక్తికరంగా మారింది. డబ్ల్యూటీసీ ఫైనల్ చేరాలంటే కచ్చితంగా మిగిలిన రెండు టెస్టులు గెలిచిన సిరీస్ గెలవాల్సిన పరిస్థితుల్లో టీమిండియా ఉంది. వీటిలో ఒక్క టెస్టు ఓడినా ఫైనల్ ఆశలు గల్లంతయ్యే ప్రమాదం ఉంటుంది.

# జెర్సీలతోనే కోట్లు సంపాదిస్తోన్న ఐపీఎల్ ఫ్రాంచైజ్‌లు ముంబై ఇండియన్స్ జెర్సీ డీల్ 40 కోట్లు!



ఐపీఎల్ ప్రపంచంలోనే మోస్ట్ కాస్ట్లీ లీగ్‌గా పేరు తెచ్చుకున్నది. ఐపీఎల్ ద్వారా ఆటగాళ్లతో పాటు ఫ్రాంచైజ్‌లు ప్రతి ఏటా కోట్ల ఆదాయాన్ని దక్కించుకుంటోన్నాయి. ఐపీఎల్ బ్రాండ్ వాల్యూ ఒక్కో ఏడాది పెరుగుతూ లక్ష ముప్పై ఐదు వేల కోట్ల రూపాయలకు చేరుకుంది. 2023తో పోలిస్తే 2024 ఏడాదికి 28 వేల కోట్ల రూపాయలు బ్రాండ్ వాల్యూ పెరిగింది. టైటిల్ స్పాన్సర్‌షిప్ కోసమే టాటా గ్రూప్ ఐదేళ్లకు ఐపీఎల్ పాలలక మండలితో 335 కోట్లతో ఒప్పందం కుదుర్చుకుంది.జెర్సీ స్పాన్సర్‌షిప్ ద్వారా...ఐపీఎల్ ఫ్రాంచైజ్‌లు కూడా ఆటగాళ్లను కోట్లు పెట్టి వేలంలో దక్కించుకుంటున్నాయి. వారికి ఉన్న ఇమేజ్ ద్వారా యాడ్స్ రూపంలో ఫ్రాంచైజ్‌లో భారీగా ఆదాయాన్ని దక్కించుకుంటున్నాయి. యాడ్స్ ద్వారా మాత్రమే కాదు జెర్సీ స్పాన్సర్‌షిప్‌ల ద్వారా ఐపీఎల్ ఫ్రాంచైజ్‌లకు భారీగానే ఆదాయం దక్కుతున్నట్లు ప్రచారం జరుగుతోంది.ముంబై ఇండియన్స్ నలభై కోట్లు.ఐపీఎల్ 2025లో కొత్త జెర్సీతో ముంబై ఇండియన్స్ బరిలోకి దిగబోతుంది. ఇటీవలే లారిట్జ్ నడ్సెన్ కంపెనీతో ముంబై ఇండియన్స్ జెర్సీ స్పాన్సర్‌షిప్ డీల్ కుదుర్చుకున్నట్లు సమాచారం. ఈ స్పాన్సర్‌షిప్ కోసం లారిట్జ్ కంపెనీ ముంబై ఇండియన్స్‌కు దాదాపు ఏడాదికి నలభై కోట్లు చెల్లించబోతున్నట్లు ప్రచారంజరుగుతోంది. 2025 నుంచి 2027 వరకు మూడు సీజన్లకు కలిపి 120 కోట్లకు డీల్ కుదిరినట్లు సమాచారం.
చెన్నై సూపర్ కింగ్స్ఐపీఎల్‌లో కాస్ట్లీ జెర్సీ స్పాన్సర్‌షిప్‌లో చెన్నై సెకండ్ ప్లేస్‌లో ఉంది. సీఎస్‌కే టీమ్ జెర్సీలపై టీవీఎస్ యూరోగ్రిప్ బ్రాండ్ పేరు కనిపిస్తుంది. ఈ జెర్సీ స్పాన్సర్‌షిప్ కోసం టీవీఎస్ సంస్థ ప్రతి ఏటా చెన్నైకి ముప్పైమూడున్నర కోట్లు చెల్లిస్తోన్నట్లు సమాచారం.

## అశ్విన్ బాటలోనే మరో ఐదుగురు క్రికెటర్లు ఇంగ్లండ్ టూర్‌లోపే రిటైర్‌మెంట్ ప్రకటిస్తారా?

టీమిండియా దిగ్గజ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ రిటైర్‌మెంట్ క్రికెట్ వర్గాలతో పాటు అభిమానులను షాకింగ్‌కు గురిచేసింది. గబ్బా టెస్ట్ డ్రాగా ముగిసిన వెంటనే అశ్విన్ ఇంటర్నేషనల్ క్రికెట్‌కు గుడ్‌బై చెప్పాడు. ఆస్ట్రేలియా గడ్డపై అది టెస్ట్ సిరీస్ మధ్యలోనే కెరీర్‌కు అశ్విన్ గుడ్‌బై చెప్పడం అనేక అనుమానాలకు తావిస్తోంది. అశ్విన్‌ను జట్టులో నుంచి తప్పించి రిటైర్‌మెంట్ ప్రకటించేలా టీమ్ మేనేజ్‌మెంట్ చేసిందని క్రికెట్ వర్గాలు ఆరోపిస్తున్నాయి.అశ్విన్ రిటైర్‌మెంట్ వెనుక కోచ్ గంభీర్, కెప్టెన్ రోహిత్ శర్మతో పాటు మరికొందరు ప్రమేయం ఉందని చెబుతోన్నారు. పేలవ ఫామ్ కారణంగానే అశ్విన్ క్రికెట్‌కు గుడ్‌బై చెప్పాడని, గౌరవప్రదంగానే జట్టును వీడి మంచి పని చేశాడని మరికొందరు మాజీ క్రికెటర్లు చెబుతోన్నారు.మరో ఐదుగురు క్రికెటర్లు.ఏది ఏమైనా అశ్విన్ రిటైర్‌మెంట్ ప్రభావం మరికొందరు సీనియర్లపై గట్టిగానే పడ్డట్లు సమాచారం. అశ్విన్ బాటలోనే విరాట్ కోహ్లి, రోహిత్ శర్మ, ఛతేశ్వర్ పూజారా, అజింక్య రహానేతో పాటు రవీంద్ర జడేజా కూడా తొందరలోనే రిటైర్‌మెంట్ ప్రకటించే అవకాశం ఉందని అంటున్నారు. వచ్చే ఏడాది జూన్‌లో ఇంగ్లండ్‌తో టీమిండియా టెస్ట్ సిరీస్ ఆడనుంది.ఆ లోపే ఈ ఐదుగురు సీనియర్ క్రికెటర్ల భవిష్యత్తుపై ఓ క్లారిటీ రానున్నట్లు ప్రచారం జరుగుతోంది. పేలవ ఫామ్‌ను దృష్టిలో పెట్టుకొని రోహిత్, కోహ్లి కెరీర్‌పై బీసీసీఐ ఓ కఠిన నిర్ణయాన్ని తీసుకోనున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి.సేమ్ సీన్ రిపీట్
గతంలో వన్డే వరల్డ్ కప్ తర్వాత సచిన్ టెండూల్కర్, రాహుల్ ద్రావిడ్, లక్ష్మణ్‌తో



పాటు ఒక్కొక్కరు సీనియర్ ప్లేయర్లు జట్టును వీడారు. సేమ్ సీన్ మళ్లీ రిపీట్ అయ్యే అవకాశం కనిపిస్తోన్నట్లు ప్రచారం జరుగుతోంది. అందులో భాగంగానే తొలుత అశ్విన్ జట్టును వీడినట్లు చెబుతోన్నారు. మిగిలిన సీనియర్లు కూడా ఎప్పుడైనా రిటైర్‌మెంట్ ప్రకటించే అవకాశం ఉందని అంటున్నారు.భారీగా మార్పులు.ఇంగ్లండ్ సిరీస్‌కు ఎంపికచేసే ఇండియన్ టీమ్‌లో భారీగానే మార్పులు కనిపిస్తాయని అంటున్నారు. కంప్లీట్‌గా యంగ్ టీమ్‌ను సెలెక్ట్ చేసినా ఆశ్చర్యపోనవసరం లేదని అంటున్నారు. సీనియర్లు జట్టులో కనిపించే అవకాశాలు తక్కువేనని చెబుతోన్నారు. రిటైర్‌మెంట్‌కు సంబంధించి సీనియర్లకు టీమ్ మేనేజ్‌మెంట్‌తో పాటు బీసీసీఐ వర్గాలు డైరెక్ట్, ఇన్‌డైరెక్ట్‌గా హింట్స్ ఇస్తునే ఉందని,
అశ్విన్ గుడ్‌బై నిర్ణయం అందులో భాగమేనని చెబుతోన్నారు.వాషింగ్టన్ సుందర్ పోటీ.అశ్విన్ సడెన్ రిటైర్‌మెంట్ చాలా మందికి షాకింగ్‌గా అనిపించింది. కానీ ఈ రిటైర్‌మెంట్ నిర్ణయం మాత్రం హఠాత్తుగా తీసుకున్నది కాదని తెలుస్తోంది. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో తన స్థానం దక్కకపోతే వెంటనే రిటైర్‌మెంట్ ప్రకటించాలని అశ్విన్ అనుకున్నట్లు సన్నిహిత వర్గాలు చెబుతోన్నారు. ఈ టోర్నీలో చోటు దక్కిన మూడు టెస్టుల్లో ఒక్కదాంట్లో మాత్రమే అశ్విన్‌ను తుది జట్టులోకి తీసుకున్నారు.ఇన్నాళ్లు టెస్టుల్లో అశ్విన్, జడేజా ద్వయం తిరుగులేకుండా కొనసాగుతూ వచ్చారు. ఇప్పుడు ఈ ఇద్దరికి పోటీగా వాషింగ్టన్ సుందర్, నితీష్ కుమార్ లాంటి యంగ్ ప్లేయర్లు దూసుకురావడంతోనే వీరిద్దరి ప్లేస్‌లకు గండిపడింది.

## “హ్యాష్ ట్యాగ్ లు అనవసరం, అగ్లీ గా ఉంటాయి” ఎలాన్ మస్క్ కామెంట్స్‌బీ ఎక్స్ లో బిగ్ డిబేట్

హ్యాష్ ట్యాగ్ లు అనవసరం, అసహ్యకరం అని ఎలాన్ మస్క్ చేసిన కామెంట్ సోషల్ మీడియాలో హ్యాష్ ట్యాగ్ ల ఔచిత్యంపై చర్చకు దారితీసింది. మస్క్ కామెంట్ పై నెటిజన్ల ప్రతిస్పందనలు భిన్నంగా ఉన్నాయి. కొంతమంది మస్క్ కు సపోర్ట్ చేయగా, మరికొందరు కంటెంట్ ఆర్గనైజేషన్ కు హ్యాష్ ట్యాగ్ లు అవసరమన్నారు.ఎలాన్ మస్క్ టెస్లా, స్పేస్‌ఎక్స్ సీఈఓ ఎలాన్ మస్క్ హ్యాష్ ట్యాగ్ ల ఔచిత్యంపై పెద్ద చర్చకు తెరలేపారు. హ్యాష్ ట్యాగ్ లు ‘అనవసరమైనవి’, ‘అసహ్యకరమైనవి’ అని అభివర్ణిస్తూ మస్క్ ఇటీవల ఎక్స్ లో చేసిన పోస్ట్ పై యూజర్ల నుంచి తీవ్ర ప్రతిస్పందనలు వెల్లువెత్తాయి.హ్యాష్ ట్యాగ్ ల అవసరం లేదు
ఎక్స్ ప్లాట్ఫామ్ ఏఐ సాధనం “గ్రోక్” ను ప్రస్తావిస్తూ ఎక్స్ యూజర్ షేర్ చేసిన ఫీడ్ బ్యాక్ కు ప్రతిస్పందిస్తూ మస్క్ పై వ్యాఖ్యలు చేశాడు. దాంతో వివాదం ప్రారంభమైంది. ‘దయచేసి హ్యాష్ ట్యాగ్స్ వాడటం మానేయండి’ అని మస్క్ వ్యాఖ్యానించారు. ‘వ్యవస్థకు ఇక వారి అవసరం లేదు. అవి వికృతంగా కనిపిస్తున్నాయి” అని మస్క్ అన్నారు. అయితే, ఆయన వ్యాఖ్యలపై సోషల్ మీడియా వేదికగా భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. అధునాతన అల్గారిథమ్స్ యుగంలో హ్యాష్ ట్యాగ్ లు తమ ఔచిత్యాన్ని కోల్పోయాయని కొందరు మస్క్ కు మద్దతు తెలపగా, మరికొందరు కంటెంట్ ఆర్గనైజేషన్ లో, ఆవిష్కరణలను ప్రోత్సహించడంలో హ్యాష్ ట్యాగ్ ల ప్రాముఖ్యత ఇంకా ఉందని గట్టిగా సమర్థించారు. ఒక యూజర్ సరదాగా ఇలా వ్యాఖ్యానించాడు, “దయచేసి మిస్టర్ మస్క్, నేను చ%షశీఅవతీఖవఅతీ% ఉపయోగించడం కొనసాగించవచ్చా? అది ఆయనకు నచ్చలేదని విన్నాను! ఇది నిజంగా సిగ్గుచేటుబీ కీర్ స్టార్మర్ అనే పేరు రైమింగ్ యాసతో ఇస్తూనే ఉంటుంది.మస్క్ వైఖరిపై విమర్శలుమస్క్ వైఖరిపై విమర్శలు కూడా విస్తృతంగా ఉన్నాయి. కొంతమంది వినియోగదారులు ఎక్స్ లో కంటెంట్ ఎలా క్యూరేట్ అవుతుందనే అంశాన్ని లేవనెత్తారు. “హ్యాష్ ట్యాగ్ లు ‘అవసరం’ లేదు అనే వాస్తవం అల్గోరిథం మనం చూసే కంటెంట్ ను అతిగా మానిప్యులేట్ చేస్తుందనడానికి నిదర్శనం’ అని ఒక యూజర్ స్పందించాడు. మరికొందరు వ్యంగ్యంగా ప్రతిస్పందించగా, ఒక యూజర్ “మనం ట్రెండ్ చేయాలి” అని సరదాగా ప్రతిపాదించారు.ట్విటర్ కు మూలస్తంభంసోషల్ మీడియాలో హ్యాష్ ట్యాగ్ ల పాత్రను ఈ చర్చ నొక్కి చెబుతోంది. ఒకప్పుడు ట్విటర్ వంటి ప్లాట్ ఫామ్ లకు మూల స్తంభంగా ఉన్న హ్యాష్ ట్యాగ్ లు సాంప్రదాయకంగా కంటెంట్ ను గ్రూప్ చేయడానికి, కమ్యూనిటీ ఎంగేజ్మెంట్ ను ప్రోత్సహించడానికి, ట్రెండింగ్ టాపిక్ ల చుట్టూ సంభాషణలను పెంచడానికి శక్తివంతమైన సాధనంగా ఉన్నాయి. కంటెంట్ విజిబిలిటీ, యూజర్ ఎంగేజ్మెంట్ ను సోషల్ మీడియా ప్లాట్ ఫామ్ లు ఎలా నిర్వహిస్తాయో హ్యాష్ ట్యాగ్ ల ఔచిత్యం సూచిస్తుంది.



## 10 రూపాయల వాటర్ బాటిల్ ను రూ.100కు అమ్ముతారా?.. జొమాటోపై టెక్కీ ఆగ్రహంబీ జొమాటో ఇలా స్పందించింది

ఒక ఈవెంట్ లో అధిక ఛార్జీలు వసూలు చేశారంటూ ఓ టెక్కీ చేసిన పోస్ట్ సోషల్ మీడియాలో హల్ చల్ చేస్తోంది. రూ.10 వాటర్ బాటిళ్లను రూ.100కు విక్రయిస్తున్న జొమాటోపై ఆ ఎక్స్ యూజర్ ఆగ్రహం వ్యక్తం చేశాడు. రెండు వాటర్ బాటిల్స్ కు తనకు వేసిన బిల్లును, బాటిల్ పై ఉన్న ఎంఆర్పీని కూడా ఆయన షేర్ చేశారు. ఈ పోస్ట్ కు జొమాటో నుంచి స్పందన వచ్చింది.రూ. 10 బాటిల్ రూ. 100 కా?సొంత బాటిళ్లు తీసుకురావడానికి ఎవరికీ అనుమతి లేని ఆ ఈవెంట్ లో రూ.10 ధర కలిగిన వాటర్ బాటిల్ ను రూ.100కు జొమాటో విక్రయిస్తోందని పల్లబ్ దే అనే ఎక్స్ యూజర్ తెలిపారు. అంత అత్యధిక ధరలకు ఎలా విక్రయిస్తారని ప్రశ్నించారు. ఎక్స్ యూజర్ రెండు వాటర్ బాటిల్స్ కోసం ఎంత చెల్లించారో ఒక ఫొటోను కూడా షేర్ చేశాడు. తన పోస్ట్ కు తెలంగాణ హైకోర్టు న్యాయవాదిని ట్యాగ్ చేశాడు. ఈ పోస్ట్ సోషల్ మీడియాలో తీవ్ర చర్చకు దారితీసింది.జొమాటో ఎలా స్పందించింది?ఈ పోస్ట్ కు సంబంధించిన కామెంట్స్ సెక్షన్ లో జొమాటో స్పందిం చింది. “హాయ్ పల్లాబ్, మీ అనుభవానికి క్షమించండి. మేము ఈవెంట్ ఆర్గనైజర్లం కాదు. మేం టికెటింగ్ భాగస్వామి మాత్రమే. అయినప్పటికీ, మేము మీ ఫీడ్ బ్యాక్ ను గమనించాము. మా స్వంత ఈవెంట్లను ముందుకు తీసుకెళ్లడానికి ఇది మాకు సహాయపడుతుంది” అని కంపెనీ సమాధానం ఇచ్చింది. ఆ ఈవెంట్ ను ఈవా లైవ్ అనే సంస్థ ఆర్గనైజ్ చేసింది. ఆ సంస్థను కూడా పల్లబ్ దే ట్యాగ్ చేశారు. తాను కొనుగోలు చేసిన బాటిల్ పై ఉన్న ఎంఆర్పీ ఫొటోను కూడా షేర్ చేశాడు.



న్యూస్-9
సామాజిక అవసరం....సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# పూజా కార్యక్రమాలతో ప్రారంభమైన సుమ తనయుడి కొత్త చిత్రం.. దర్శకుడు ఎవరంటే.!

బబుల్‌గమ్'అంటూ తొలి సినిమాతోనే మంచి మార్కులు సంపాదించాడు టాలీవుడ్ నటుడు రాజీవ్ కనకాల యాంకర్ సుమ తనయుడు రోషన్ కనకాల క్షణం సినిమా ఫేమ్ రవికాంత్ పేరెపు దర్శకత్వం వహించిన ఈ చిత్రం రోమాంటిక్ కామెడీగా ప్రేక్షకుల ముందుకు వచ్చి మంచి విజయాన్ని అందుకుంది. అయితే ఈ సినిమా తర్వాత చాలా రోజుల గ్యాప్ తీసుకున్న రోషన్ తన కొత్త సినిమాను ప్రకటించిన విషయం తెలిసిందే. కలర్ ఫొటోవంటి బ్లాక్ బస్టర్ అందుకున్న సందీప్ రాజ్‌తో తన నెక్స్ట్ సినిమా చేయబోతున్నాడు రోషన్.ఈ సినిమాకు మౌగ్లీ అనే సూపర్ హీరో టైటిల్ పెట్టారు మేకర్స్. అప్పుడెప్పుడో వినాయక




చవితి కానుకగా ఈ ప్రాజెక్ట్ టైటిల్‌తో పాటు ఫస్ట్ లుక్‌ను విడుదల చేసిన చిత్రబృందం తాజాగా పూజా కార్యక్రమాలతో నేడు ప్రారంభమైంది. ముహూర్తపు షాట్‌ను యానిమల్ దర్శకుడు సందీప్ రెడ్డి వంగా కొట్టగా.. దసరా దర్శకుడు శ్రీకాంత్ ఓదెల దర్శకత్వం వహించాడు. ఈ సినిమాను సమ్మర్ 2025 కానుకగా ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్లు ప్రకటించారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్న ఈ సినిమాకు కీరవాణి తనయుడు కాలా భైరవ సంగీతం అందిస్తున్నాడు.

# ఓటీటీ ప్లాట్‌ఫామ్స్‌పై నిషేధం.. అశ్లీల కంటెంట్ చూపిస్తున్నారంటూ కేంద్ర ప్రభుత్వం చర్యలు

18 ఓటీటీ ప్లాట్‌ఫామ్స్‌పై నిషేధం.. అశ్లీల కంటెంట్ చూపిస్తున్నారంటూ కేంద్ర ప్రభుత్వం చర్యలు18 ఓటీటీ ప్లాట్‌ఫామ్స్‌పై నిషేధం.. అశ్లీల కంటెంట్ చూపిస్తున్నారంటూ కేంద్ర ప్రభుత్వం చర్యలు ఓటీటీ వచ్చిన తర్వాత బూతు కంటెంట్ నట్టింట్లోకి వచ్చింది. సెన్సార్ లేకపోవడంతో కొన్ని ప్లాట్‌ఫామ్స్ విచ్చలవిడిగా అశ్లీలమైన కంటెంట్ చూపిస్తున్నాయి. సినిమాలు, వెబ్ సిరీస్ లలోనూ మితిమీరిన హింస, సెక్స్ సీన్లు సర్వసాధారణమైపోయాయి. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం ఇలా పూర్తి బూతు కంటెంట్ చూపిస్తున్న 18 ఓటీటీ ప్లాట్‌ఫామ్స్ పై నిషేధం విధించింది. దీంతోపాటు పలు వెబ్ సైట్లను కూడా బ్లాక్ చేసినట్లు కేంద్ర సమాచార శాఖ సహాయమంత్రి ఎల్ మురుగన్ వెల్లడించారు.




18 ఓటీటీ ప్లాట్‌ఫామ్స్‌పై నిషేధంప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ సమావేశాల్లో భాగంగా బుధవారం (డిసెంబర్ 18) శివసేన యూబీటీ సభ్యులు అనిల్ దేశాయ్ అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ.. ఐటీ నిబంధనలు 2021 ప్రకారం కొన్ని కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ ఏడాది మార్చి 14న 18 ఓటీటీ ప్లాట్‌ఫామ్స్ ను బ్లాక్ చేసినట్లు ఆయన చెప్పారు. ఇవి పూర్తి అశ్లీలమైన, అసభ్యకర కంటెంట్ ను చూపిస్తున్నాయంటూ మంత్రి చెప్పారు.వీటిలో న్యూఫ్లిక్స్, ఎక్స్ ప్రైమ్, బేషరమ్స్, మూడ్ ఎక్స్, ప్రైమ్ ప్లేలాంటి ఓటీటీ ప్లాట్‌ఫామ్స్ ఉన్నాయి. వీటితోపాటు మరో 19 వెబ్ సైట్లు, 10 యాప్స్ ను గూగుల్ ప్లే స్టోర్, యాపిల్ స్టోర్ ల నుంచి తొలగించారు. ఇక డిజిటల్ న్యూస్ పబ్లిషర్లు కూడా ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా జర్నలిస్టిక్ కండక్ట్ నిబంధనలకు లోబడి పని చేయాలని కూడా మంత్రి మురుగన్ స్పష్టం చేశారు.సెన్సార్ లేని ఓటీటీఓటీటీ ప్లాట్‌ఫామ్స్ విప్లవం మొదలైన తర్వాత దేశంలో క్రమంగా టీవీ ఛానెల్స్ ను వదిలి వీటిని సబ్‌స్క్రైబ్ చేసుకునేవారి సంఖ్య పెరుగుతోంది. అయితే ఓటీటీ కంటెంట్ కు సెన్సార్ లేకపోవడంతో విచ్చలవిడిగా అసభ్యకరమైన కంటెంట్ వచ్చేస్తోంది. ఈ మధ్యకాలంలో వస్తున్న చాలా వరకు ఓటీటీ ఒరిజినల్ కంటెంట్ లో సెక్స్, హింస ఎక్కువగా ఉంటోంది. చాలా కాలంగా దీనిపై అభ్యంతరాలు వ్యక్తమవుతూనే ఉన్నాయి. ఓటీటీకి కూడా సెన్సార్ ఉండాలన్న డిమాండ్లు కూడా పెరుగుతున్నాయి.

# ఓటీటీలోకి ఒక రోజు ముందే వచ్చేసిన సూపర్ హిట్ వెబ్ సిరీస్ నాలుగో సీజన్.. తెలుగులోనూ స్ట్రీమింగ్

కార్పొరేట్ ఆఫీస్ లలో పని చేసే ఉద్యోగుల జీవితాలను కళ్లకు కడుతూ ఇప్పటికే ఎన్నో వెబ్ సిరీస్ లు వచ్చాయి. తెలుగులోనూ అర్థమయ్యిందా అరుణ్ కుమార్, బెంచ్ లైఫ్, వేరే లెవెల్ ఆఫీస్ లాంటి వెబ్ సిరీస్ ఉన్నాయి. అయితే హిందీలో 2019లో ప్రారంభమైన క్యూబికల్స్ వెబ్ సిరీస్ మాత్రం ఐదేళ్లుగా మూడు సీజన్ల పాటు అలరిస్తూనే ఉంది. తాజాగా గురువారం (డిసెంబర్ 19) నుంచి నాలుగో సీజన్ కూడా స్ట్రీమింగ్ అవుతోంది. నిజానికి శుక్రవారం రావాల్సిన ఈ సిరీస్ ఒక రోజు ముందే రావడం విశేషం.
క్యూబికల్స్ నాలుగో సీజన్‌క్యూబికల్స్ వెబ్ సిరీస్ నాలుగో సీజన్ సోనీలివ్ ఓటీటీలో స్ట్రీమింగ్ అవుతోంది. హిందీతోపాటు తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, మరాఠీ, బెంగాలీ భాషల్లోనూ స్ట్రీమింగ్ కు రావడం విశేషం. ఇప్పటి వరకూ మూడు సీజన్లు చూసిన వాళ్లు ఈ నాలుగో సీజన్ కు కూడా ఈ వీకెండ్ చూసేయండి. ఒకవేళ చూసి ఉండకపోతే.. ముందు వాటిని చూసేసి నాలుగో సీజన్ ను ఫాలో అవండి.
మీరు కచ్చితంగా ఈ కామెడీ డ్రామా వెబ్ సిరీస్ ను ఎంజాయ్ చేస్తారు. ఇది ఓ సైనోటెక్ అనే కార్పొరేట్ ఆఫీస్




లోని క్యూబికల్స్ లో కాలం వెల్లదీసే నలుగురైదుగురు ఐటీ ఉద్యోగుల చుట్టూ తిరిగే స్టోరీ. కామెడీతోపాటు వివిధ ఎమోషన్లను ఇందులో చూపించిన తీరు ప్రేక్షకులను బాగా ఆకట్టుకుంది. అందుకే ఈ సిరీస్ కు ఐఎండీబీలో ఏకంగా 8.2 రేటింగ్ ఉంది.క్యూబికల్స్ వెబ్ సిరీస్ గురించి.. క్యూబికల్స్ వెబ్ సిరీస్ తొలి సీజన్ 2019లో వచ్చింది. అప్పటి నుంచి గతేడాది వరకు మూడు సీజన్లు పూర్తి చేసుకుంది. యూత్ మెచ్చే ఎన్నో సిరీస్ లను తెరకెక్కించిన టీవీఎఫ్ ( ది వైరల్ ఫీవర్) నిర్మించిన ఈ క్యూబికల్స్ (%జబఎఅఎశ్రీవం%).. కార్పొరేట్ ప్రపంచం ఎలా ఉంటుందో చూపించే ప్రయత్నం చేసింది. పియూష్ ప్రజాపతి (అభిషేక్ చౌహాన్) అనే ఓ కార్పొరేట్ ఎంప్లాయి చుట్టూ తిరిగే కథ ఇది.కథ సరైన విధానంలో చెప్పడం రావాలేగానీ.. ఓ కార్పొరేట్ ఆఫీస్ లో క్యూబికల్స్ అనే ఓ స్క్వేర్ బాక్స్ నుంచి కూడా అద్భుతమైన స్టోరీలు పుడతాయని చెప్పడానికి ఈ వెబ్ సిరీసే ఓ నిదర్శనం. తొలి రెండు సీజన్లలో ఈ పియూష్ ప్రజాపతి ఓ సాధారణ రిసోర్స్ గా జాయినై.. మెల్లగా టీమ్ లీడ్ వరకూ వెళ్లే జర్నీని చూపించింది.మూడో సీజన్ లో టీమ్ లీడ్ గా పియూష్ ప్రజాపతి ఆ క్యూబికల్స్ లో ఎదుర్కొనే సవాళ్లను చూపించారు. క్యూబికల్స్ మూడో సీజన్ మొత్తం ఓ లీడర్ గా ఎదగాలనుకుంటున్న పియూష్ ప్రజాపతి.. ఆ క్రమంలో ఎదుర్కొనే ఫెయిల్యూర్స్, వాటిని అధిగమించడానికి వేసే ఎత్తుగడలు, ఈ క్రమంలో తన ఫ్రెండ్స్ తోనే ఏర్పడే అభిప్రాయ భేదాలు, చివరికి లీడర్ గా ఎదిగినా.. ఓ ఫ్రెండ్ గా ఓడిపోయిన తీరును మనసుకు హత్తుకునేలా చూపించడంలో డైరెక్టర్ సక్సెస్ అయ్యాడనే చెప్పాలి. ఆలోచించాలనే ఓ సందేశాన్ని క్యూబికల్స్ సాగింది.

# బాలకృష్ణ 'డాకు మహారాజ్' నుంచి సెకండ్ సింగిల్

నందమూరి బాలకృష్ణ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం డాకు మహారాజ్ వాల్తేరు వీరయ్యతో గతేడాది బ్లాక్ బస్టర్ అందుకున్న బాబీ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా.. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమా బ్యానర్లపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుపుకుంటుండగా.. ఈ మూవీ సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సినిమా ప్రీ రిలీజ్ వేడుకను కూడా అమెరికాలో నిర్వహించబోతున్నట్లు చిత్రబృందం ఇప్పటికే ప్రకటించిన విషయం తెలిసిందే.ఇదిలావుంటే విడుదల తేదీ దగ్గరపడడంతో వరుస అప్‌డేట్స్ ఇస్తుంది చిత్రయూనిట్. ఇప్పటికే ఫస్ట్ సింగిల్ ది రేజ్ ఆఫ్ డాకు అనే పాటను విడుదల చేయగా.. యూట్యూబ్‌లో దూసుకుపోతుంది. అయితే తాజాగా రెండో సింగిల్ అప్‌డేట్‌ను పంచుకుంది. ఈ మూవీ నుంచి చిన్ని అనే సెకండ్ సింగిల్‌ను డిసెంబర్ 23న విడుదల




# నెట్‌ఫ్లిక్స్‌లోకి మరో థ్రిల్లర్ వెబ్ సిరీస్.. కొత్త ఏడాదిలో ఇదే మొదటిది.. టీజర్ రిలీజ్

నెట్‌ఫ్లిక్స్ లోకి మరో థ్రిల్లర్ వెబ్ సిరీస్ రాబోతోంది. వచ్చే ఏడాది తమ ప్లాట్‌ఫామ్ పైకి రాబోయే తొలి సిరీస్ ను ఆ ఓటీటీ అనౌన్స్ చేసింది. గురువారం (డిసెంబర్ 19) టీజర్ కూడా రిలీజ్ చేసింది.నెట్‌ఫ్లిక్స్‌లోకి మరో థ్రిల్లర్ వెబ్ సిరీస్.. కొత్త ఏడాదిలో ఇదే మొదటిది.. టీజర్ రిలీజ్ నెట్‌ఫ్లిక్స్ కొత్త ఏడాదికి సరికొత్త థ్రిల్లర్ వెబ్ సిరీస్ తో వెల్‌కమ్ చెప్పబోతోంది. తాజాగా బ్లాక్ వారెంట్ పేరుతో ఓ సిరీస్ ను అనౌన్స్ చేసింది. ఈ ఏడాది హీరామండి, ఐసీ 814: ది కాందహార్ హైజాక్ లాంటి వెబ్ సిరీస్ తోపాటు అమర్ సింగ్ చంకీలా, కంట్రోల్ లాంటి మూవీస్ అందించిన నెట్‌ఫ్లిక్స్.. గురువారం (డిసెంబర్ 19) తన కొత్త వెబ్ సిరీస్ టీజర్ కూడా లాంచ్ చేసింది.బ్లాక్ వారెంట్ టీజర్‌జహాన్ కపూర్ లీడ్ రోల్లో నటిస్తున్న బ్లాక్ వారెంట్ వెబ్ సిరీస్.. జనవరి 10 నుంచి నెట్‌ఫ్లిక్స్ లో స్ట్రీమింగ్ కానుంది. ఇదొక థ్రిల్లింగ్ ప్రిజన్ డ్రామా. తీహార్ జైల్లో జరిగిన నిజ జీవిత ఘటనల ఆధారంగా సిరీస్ తెరకెక్కించారు. ఢిల్లీలోని ఈ జైలుకు ఆసియాలోనే అతిపెద్ద జైలుగా పేరుంది. అక్కడి పేరుమోసిన



క్రిమినల్స్ తో తన అనుభవాన్ని జైలర్ సునీల్ కుమార్ గుప్తా కోణంలో చూపించే ప్రయత్నం ఈ సిరీస్ ద్వారా చేస్తున్నారు.ప్రముఖ దర్శకుడు విక్రమాదిత్య మోత్వానే, సత్యాంషు సింగ్ ఈ సిరీస్ డైరెక్ట్ చేస్తున్నారు. జైలు జీవితం ఎలా ఉంటుందో బయటి ప్రపంచానికి కళ్లకు కట్టడానికి ఈ బ్లాక్ వారెంట్ సిరీస్ ద్వారా మేకర్స్ ప్రయత్నిస్తున్నారు. ఇందులో జైలర్ సునీల్ కుమార్ గా.. జహాన్ కపూర్ నటించాడు. అతనితోపాటు రాహుల్ భట్, పరమ్‌వీర్ సింగ్ చీమా, అనురాగ్ ఠాకూర్, సిద్ధాంత్ గుప్తాలాంటి వాళ్లు ముఖ్యమైన పాత్రలు పోషించారు.

# కిరణ్ అబ్బవరం 'దిల్ రుబా' ఫస్ట్ లుక్ రిలీజ్




'క' సినిమాతో ఈ ఏడాది సూపర్ హిట్ అందుకున్నాడు యువ నటుడు కిరణ్ అబ్బవరం. దీపావళి కానుకగా అక్టోబర్ 31న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద సూపర్ హిట్‌గా నిలవడమే కాకుండా.. రూ.50 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టింది. అయితే ఈ సినిమా అనంతరం మరో క్రేజీ ప్రాజెక్ట్‌ను అనౌన్స్ చేశాడు కిరణ్.ఆయన ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'దిల్ రుబా' . ఈ సినిమాకి విశ్వ కరుణ్ దర్శకత్వం వహిస్తుండగా.. రవి, జోజో, జోస్, రాకేష్ రెడ్డి నిర్మిస్తున్నారు. ఈ సినిమా విడుదల తేదీతో పాటు ఫస్ట్ లుక్‌ను విడుదల చేసింది చిత్రబృందం. అతడి కోపం.. అతడి ప్రేమ.. ప్రేమ చాలా గొప్పది కానీ అది ఇచ్చే బాధే భయంకరంగా ఉంటుంది అంటూ ఉన్న ఈ పోస్టర్‌లో కిరణ్ మాస్ లుక్‌లో కనిపిస్తున్నాడు. ఈ సినిమాను ఫిబ్రవరిలో ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్లు చిత్రయూనిట్ తెలిపింది.

# 'సూపర్ మ్యాన్' ట్రైలర్ రిలీజ్

హాలీవుడ్ ప్రముఖ నిర్మాణ సంస్థ డీసీ యూనివర్స్ నుంచి మూవీ వస్తుందంటే చాలు ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఫ్యాన్స్ సంబరపడిపోతుంటారు. ఇప్పటికే ఈ సంస్థ నుంచి బ్యాట్‌మ్యాన్‌సూపర్ మ్యాన్, అక్వా మ్యాన వండర్ వుమెన ఫ్లాష్ వంటి సూపర్ హీరోల కథలపై సినిమాలు రాగా.. బాక్సాఫీస్ వద్ద సంచలన విజయాలు నమోదు చేశాయి. ఇక డీసీ కామిక్స్‌లో 'సూపర్ మ్యాన్' ఫ్రాంచైజీకి ఉన్న క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. 1948 నుంచి




అలరిస్తు వస్తున్న ఈ ఫ్రాంచైజీకి కోట్లలో అభిమానులు ఉన్నారు.అయితే ఈ ఫ్రాంచైజీ నుంచి కొత్త సినిమా వస్తున్న విషయం తెలిసిందే. డీసీ యూనివర్స్‌లోని సూపర్‌మ్యాన్ చిత్రాలకు రీబూట్ వెర్షన్‌గా వస్తున్న ఫస్ట్ హాలీవుడ్ చిత్రమిది. సూపర్ మ్యాన్ అంటూ వస్తున్న ఈ సినిమాకు జేమ్స్ గన్ దర్శకత్వం వహిస్తుండగా.. ఈ చిత్రం వచ్చే ఏడాది జులై 11న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా మేకర్స్ ట్రైలర్‌ను విడుదల చేశారు. ఈ ట్రైలర్ చూస్తుంటే సూపర్ మ్యాన్ తాను ఎవరు తన కుటుంబం ఎవరని వెతుకుతూ.. అతడు చేసే ప్రయాణం చుట్టూ ఈ సినిమా రాబోతున్నట్లు తెలుస్తుంది.ఇందులో సూపర్ మ్యాన్ పాత్రలో డేవిడ్ కొరెన్స్‌వెట్ నటిస్తుండగా.. రెచెల్ బ్రోస్‌నహన్, ఇసబెలా మెర్సిర్, నాథన్ ఫిల్లోన్, ఆంటోనీ కారిగ్ తదితరులు కీలక పాత్రల్లో నటించనున్నారు. సూపర్ మ్యాన్ ఫ్రాంచైజీలో ఇది మొదటి చిత్రం కాగా..రానున్నాయి.

# 'పుష్ప 2'ని మించేలా 'గేమ్ ఛేంజర్' ట్రైలర్ లాంచ్ ఈవెంట్.!

మెగా అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న సమయం రాబోతున్నట్లు తెలుస్తుంది. 'గేమ్ ఛేంజర్ ట్రైలర్ ఎప్పుడు వస్తుందా అని వెయిట్ చేస్తున్న మెగా ఫ్యాన్స్‌కు మేకర్స్ గుడ్ న్యూస్ చెప్పబోతున్నట్లు సమాచారం. ఈ మూవీ ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌ను ముంబైలో భారీగా ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తుంది. ఈవెంట్ కూడా డిసెంబర్ 27 లేదా 28న జరుగనున్నట్లు తెలుస్తుంది.



బిహార్ పాట్నాలోని గాంధీ మైదాన్‌లో జరిగిన పుష్ప 2 ట్రైలర్ ఈవెంట్ కంటే గ్రాండ్‌గా ఇది ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం. కాగా దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ తేజ్, దిగ్గజ దర్శకుడు శంకర్ కాంబినేషన్‌లో వస్తున్న తాజా చిత్రం గేమ్ ఛేంజర్. ఈ సినిమాను అగ్ర నిర్మాత దిల్ రాజు నిర్మిస్తుండగా.. థమన్ సంగీతం అందిస్తున్నాడు. ఈ సినిమా సంక్రాంతి కానుకగా జనవరి 10న ప్రేక్షకుల ముందుకు రానుంది.భారీ బడ్జెట్‌తో రాబోతున్న ఈ చిత్రంలో బాలీవుడ్ బ్యూటీ కియార అద్వానీ కథానాయికగా నటిస్తుండగా.. సునీల్, ఎస్ జే సూర్య కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఇప్పటికే మూవీ నుంచి టీజర్‌తో పాటు పాటలను విడుదల చేయగా.. సూపర్ రెస్పాన్స్‌తో దూసుకుపోతున్నాయి.

Edited,Printed,Published and Owend by Padakanti Venkateshwarlu,Printed at Daily Hindi Milap,#5-4-674,Kattelamandi,Hyderabad-500 001. Published at:6-3-4, Premnagar,Behind ASHOK MALL, Banjara Hills, Road#1, Hyderabad-500 034, Telangana. Editor : Padakanti Venkateshwarlu, (RNI TELTEL 2005/18007). e-mail : news9telangana@gmail.com. Office 040-2333 3349, 2333 3358, Cell 8331888861